ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-1-2026 బుధవారం సంపుటి: 31 సంచిక: 350 పేజీలు: 16 వెల: 6.50

టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల 2లో

కర్ణాటక ఎన్ఫోర్స్‌మెంట్ డిజిపి సస్పెన్షన్ 5లో




# టెక్నాలజీలో ఎపి ముందంజ



మంగళవారం దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## ఏ దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉంది..

### పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ ఎపి

### వెయ్యి కి.మీ. సముద్రతీరం, పోర్టులు, ఎయిర్‌పోర్టులే ఎపి బలం

### వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించుకుని అద్భుత ఫలితాలను తమ రాష్ట్రంలో సాధిస్తున్నామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.వచ్చిన ప్రతిసారి నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటున్నా, కొత్త ఆలోచనలు పంచుకుంటున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది.ఈ సెషన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సిఇఒ, కాగ్నిజెంట్ సిఇఒ రవికుమార్ సహా విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సదసుల్లో భారత్ కేంద్రంగా అభివృద్ధి ఎపి సానుకూలతలపై సిఎం చంద్రబాబు ప్రసంగిస్తూ ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు నెలకొన్న అవకాశాలపై,రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ తదితర రంగాల్లో పెట్టుబడుల గురించి వివరించారు.క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి సహా 25 పాలసీలు, గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడుల గురించి సీఎం వివరించారు.విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సులో సాధించిన పెట్టుబడులు, ఎపి బ్రాండ్ ఇమేజ్‌పై పారిశ్రామిక వేత్తలకు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ తదితర >>2



మంగళవారం దావోస్‌లో గూగుల్‌క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## గూగుల్ తలుపు తెరవండి

### సిఇఒ థామస్ కురియన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** దావోస్ పెట్టుబడుల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్ సమావేశమయ్యారు..విశాఖలో 'గూగుల్ ఎఐ డేటా సెంటర్' నిర్మాణంపై ఇరువురి మధ్య కీలకంగా చర్చ జరిగింది.ఎలాంటి జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని >>2



మంగళవారం బిజెపి నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్‌ను అభినందిస్తున్న ప్రధాని మోడీ

## నబీన్ నా బాస్

### నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోడీ

### పార్టీ కొత్త అధ్యక్షుని ప్రమాణం

### అభినందించిన ప్రధాని, కేంద్ర మంత్రులు

**న్యూఢిల్లీ, జనవరి 20:** మూడుసార్లు ప్రధానిగా ఉండడం తన జీవితంలో దక్కిన అతిపెద్ద గౌరవం అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. 50 యేళ్ల వయసులో ముఖ్య మంత్రి కావడం కాదని, బిజెపి కార్యకర్తగా ఉండటమే తనకు గొప్ప గర్వమని మోడీ వ్యాఖ్యానించారు. బిజెపి నూతన అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యత స్వీకరణలో ప్రధాని మోడీ పాల్గొని పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసింగించారు. మంగళవారం ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబీన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. రిటర్నింగ్ ఆఫీసర్ కె.లక్ష్మణ్ చేతుల మీదుగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సర్టిఫికెట్‌ను నితిన్ అందుకున్నారు. ప్రధాని >>2

## జోగి బ్రదర్స్‌కు బెయిలు మంజూరు

### నకిలీ మద్యం కేసు

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి కల్తీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాముకు విజయవాడ కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. 6వ ఎఎంఎఫ్‌జె కోర్టు భవానీపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో వీరిద్దరికి బెయిల్ మంజూరు చేసింది. జోగి రమేష్, జోగి రాము.. భవానీపురంలో నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరిద్దరూ విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఈ కేసులో ఏ18గా జోగి రమేష్, ఏ19గా జోగి రాము పేర్లు ఉన్నాయి. అయితే.. ములకల చెరువు కేసులో ఇంకా జోగి రమేష్‌కు బెయిల్ రాలేదు. దీంతో జైల్లోనే జోగి సోదరులు ఇంకా జైల్లోనే ఉండనున్నారు జోగి రమేష్‌ను విజయవాడ జిల్లా జైలు నుంచి చెయ్యి నొప్పి కారణంగా ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను తిరిగి విజయవాడ జైలుకు తరలించారు. నకిలీమద్యం తయారీకి సంబం >>2

## మరో పోక్సో కేసు: నిందితుడికి 20 యేళ్లు జైలు

### రూ. 3వేలు జరిమానా

### బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం

**విజయనగరం, జనవరి 20 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషనులో 2024 నవంబర్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు బొబ్బిలి మండలం గొల్లపల్లికి చెందిన సింగారపు అజయ్ (20) అనే వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ విజయనగరం పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి తీర్పు వెల్లడించారు. అలాగే నిందితుడికి రూ.3 వేలు జరిమానా విధించడంతో పాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలను మంజూరు చేయాలని జడ్జి ఆదేశాలు జారీచేశారు. వివరాల్లోకి వెళితే.. బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామంలో ఒక మైనరు బాలిక తన అమ్మమ్మ వాళ్ల ఇంటిలో ఉంటూ ఇంటర్మీడియట్ చదువుకొనుటకు రోజూ బొబ్బిలి వెళ్లి వస్తుండేది. సింగారపు అజయ్ ఆ మైనరు బాలికను ప్రేమ పేరుతో >>2

# అభివృద్ధిలో చేతులు కలపండి

**సచివాలయం,జనవరి 20,ప్రభాతవార్త :** అభివృద్ధి అనేది ఏ ఒక్కరికో పరిమితం కాకూడదని...అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి ..అందరికీ అభివృద్ధి ఫలాలు అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.ఈ ఉద్దేశ్యంతోనే ఎపి ప్రభుత్వం ఒన్ ఫ్యామ్లీ--ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు తన పర్యటనలో భాగంగా రెండో రోజైన మంగళవారం వివిధ పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు.దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఓన్ ప్యామ్లీ-ఓన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానంపై ప్రపంచ ఆర్థిక సదస్సులో చర్చ జరిగింది.ఒన్ ఫ్యామ్లీ--ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానాన్ని తెచ్చి ఏపి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి చొరవ తీసుకుందని చర్చా వేదికలో పాల్గొన్న ప్రతినిధులు కితాబు ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి సాధించేలా...ఆదర్శవంతంగా ఉండే విధానాన్ని తీర్చి దిద్దారని ఏపి సీఎంను ప్రశంసించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అభివృద్ధిలో అందర్ని భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతోనే ఒన్ ఫ్యామ్లీ--ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానం తెచ్చాం.ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజలకు మేలు జరగాలి.ఓ తరం అభివృద్ధి చెందాలి.నా ఆలోచన ఎప్పుడూ ప్రజా సంక్షేమం,రాష్ట్రాభివృద్ధి కోణంలోనే ఉంటాయి.ప్రపంచ వ్యాప్తంగా ఉండే టెక్నాలజీలను,పరిణామాలను అందిపుచ్చుకునేలా ఆలోచన చేయాలి.భారతదేశం ఇప్పుడు ఉత్పత్తి రంగం వైపు వేగంగా అడులుగు వేస్తుంది.దాన్ని అందిపుచ్చుకునే దిశగా మేం ఒన్ ఫ్యామ్లీ--ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానం తెచ్చాం అని సీఎం వెల్లడించారు.

**గైడెన్స్ ఇస్తున్నాం....ఇన్ఫ్రా ఏర్పాటు చేస్తున్నాం..**

ఒన్ ఫ్యామ్లీ--ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ అనే విధానం తేవడమే కాదు.దీనికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాం...మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేస్తున్నాం.రతన్ టాటా ఇన్నోవేషన్ ద్వారా స్టార్టప్ కంపెనీలకు,ఒన్ ఫ్యామ్లీ--ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునే వారికి గైడెన్స్ ఇస్తాం.పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇన్‌ఫ్రాను సిద్ధం చేస్తున్నాం.అలాగే వినూత్న ఆలోచనలతో ఉన్న వారిని ప్రోత్సహించేందుకు పి-4 అనే వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నాం.పీ-4 ద్వారా పేదరికాన్ని

### లోకల్ బ్రాండ్‌ల కోసం ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహం

### దావోస్‌లో 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' విధానాలపై చర్చలో సిఎం చంద్రబాబు

తగ్గించడంతోపాటు..కొత్త ఆలోచనలు ఉన్న వారికి చేయూట ఇచ్చే విధంగా కూడా వ్యవస్థను తీర్చిదిద్దాం.ఎంఎస్ఎంఇలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా పారిశ్రామికాభివృద్ధిని ప్రమోట్ చేస్తున్నాం.గతేడాది మహిళా దినోత్సవం నాడు లక్షమందిని మహిళా పారిశ్రామికవేత్తలను చేస్తామని ప్రకటించాం.పురోగతి సాధించాం.ఇదే విధంగా విడతల వారీగా మహిళలను పారిశ్రామిక వేత్తలను చేసేలా ప్రొత్సహిస్తాం.

**ఉత్పత్తి ముఖ్యం...బ్రాండింగ్ అంతకంటే ముఖ్యం**

ఎపిలో 10లక్షల మందికి ఏఐ,క్వాంటం టెక్నాలజీలో శిక్షణ ఇవ్వాలని ఐబిఎంను కోరాను.నైపుణ్యం ఉన్న మానవవనరులును కంపెనీలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.ఇలా చేయగలిగితేనే రాష్ట్రాభివృద్ధితో పాటు ..ప్రజలు కూడా అభివృద్ధి సాధించగలుగుతారు.ఎన్నో రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది.చాలా పరిణామాలు చోటు చేసుకుంటాయి.అదనపు విలువ జోడించినప్పుడే అభివృద్ధి ఫలాలు అందుకోగలం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు వాల్యూ ఎడిషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. పారిశ్రామికవేత్తలుగా ఎదిగాక.ఉత్పత్తులను తయారు చేయడమే కాదు..వాటికి బ్రాండింగ్ కూడా ముఖ్యం.ఏపి ఉత్పత్తులకు బ్రాండింగ్ వచ్చేలా మేం కృషి చేస్తున్నాం.డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా తీసుకుంటున్నాం.రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చేవారిని మేం అతిధుల్లా చూస్తాం.. గౌరవిస్తాం.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో అనుమతులు ఇస్తాం...అని ముఖ్యమంత్రి చెప్పారు.

## 28 నుంచి బడ్జెట్ పార్లమెంటు

### 27న అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 28 నుంచి జరుగనున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ సమావేశాల నిర్వహణపై లోక్‌సభ స్పీకర్ ఓ వైపు ప్రిసైడింగ్ అధికారులతో సమావేశం నిర్వహించగా, కేంద్రం ప్రభుత్వం ఈ నెల 27న అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. ఈమేరకు పార్లమెంటులో ప్రాతినిధ్యంఉన్న అన్ని పార్టీలకు లేఖలు రాసింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు పేరుతో అన్ని పార్టీలకు లేఖలు అందాయి. బడ్జెట్‌సమావేశాలు సజావుగాసాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో విపక్ష పార్టీలను కేంద్రం కోరనుంది. ఈ సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న బిల్లుల వివరాలను అన్ని పార్టీల ప్రతినిధులకు తెలియ జేయనుంది. రాబోయే బడ్జెట్ సమావేశాల నుండి లోక్‌సభ సభ్యుల కోసం కొత్త హాజరు విధానాన్ని ప్రవేశపెడతున్నట్లు స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా తెలిపారు. సభ్యులు సభలోపల తమసీట్లలో కూర్చున్నప్పుడుమాత్రమే హాజరు నమోదు చేయబడుతుందని తెలిపారు.



మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న డి.సిఎం పవన్

## 50% గ్రీన్ కవర్ ఉగాది నుంచి అమలు

### దీనిలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలి

### కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలి: డిసిఎం పవన్

**విజయవాడ.జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి >>2

## ఉగాదికి 700 అన్నా క్యాంటీన్లు 2లో

# ఆ గవర్నర్లకు కోపమొచ్చింది!



తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవి



కేరళ గవర్నర్ విశ్వనాథ్ అర్లేకర్

### తమిళనాడు అసెంబ్లీ నుంచి ఆర్‌ఎన్ రవి వాకౌట్

### కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం వివాదాస్పదం

### గవర్నర్ల తీరుపై స్టాలిన్, విజయన్ మండిపాటు

### స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన కేరళ సిఎం

### రాజ్యాంగ సవరణ చేయాలన్న తమిళ ముఖ్యమంత్రి

**చెన్నై/ తిరువనంతపురం, జనవరి 20:** దేశంలో పలు రాష్ట్రాలలో ప్రధానంగా దక్షిణాదిలో గవర్నర్లు, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొంతకాలంగా వివాదాలు నడుస్తున్నాయి. చట్టసభల్లో ఆమోదం పొందిన బిల్లులను రాజ్‌భవన్‌లకు పంపగా, వారాలు, నెలల తరబడి పెండింగ్ పెట్టడం. ఆ వివాదం చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానానికి చేరిన విషయం తెలిసిందే.

తాజాగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గవర్నర్ల వ్యవహరించిన తీరుపై ఆ రాష్ట్రాలలోని పాలక పక్ష పార్టీలు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నాయి.

**దక్షిణాదిన ముదురుతున్న సెంట్రల్ వర్సెస్ స్టేట్ వార్..**

ఒకే రోజు రెండు దక్షిణాది రాష్ట్రాల్లో గవర్నర్ల తీరు వివాదాస్పదం కావడం విశేషం.

ఇక అసలు విషయానికొస్తే, ఏడాది తొలి శాసనసభ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం చేయాల్సి ఉండగా.. ఆయన తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసి సభ నుంచి వాకౌట్ చేయడం దేశవ్యాప్తంగా >>2

21-1pg2exHMNWJQE.qxd:21-1pg2exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో రిటర్నింగ్ ఆఫీసర్ కె.లక్ష్మణ్ చేతుల మీదుగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సర్టిఫికెట్ అందుకుంటున్న నితిన్ నబీన్

# నబీన్ నా బాస్

>> నరేంద్ర మోడీ, బిజెపి మాజీ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొత్త అధ్యక్షుడిగా నితిన్ బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడిని ప్రధాని సహా పలువురు నేతలు సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. "మోడీ దేశానికి ప్రధానమంత్రి అని, మూడోసారి ప్రధాని అయ్యారని, 50ఏళ్ల చిన్న వయసులో ముఖ్యమంత్రి అయ్యారని, 25 ఏళ్ల నుంచి నిరంతరంగా పాలిస్తున్నారని ప్రజలు అనుకోవచ్చు. అదంతా నిజమే కానీ, నా జీవితంలో వీటన్నింటికంటే గొప్పది మరొకటి ఉంది. మొదట తాను బిజెపి కార్యకర్తను. అదే నాకు గొప్ప గర్వం. పార్టీ విషయానికొస్తే నేను ఒక కార్యకర్తను. ఇప్పుడు నితిన్ నబీన్ నా బాస్" అని పేర్కొన్నారు. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటి కంటే ముందు నేను బిజెపి కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోడీ పునరుద్ఘాటించారు. "ప్రజలకు సేవ చేయడం బిజెపికి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనదన్నారు. తాము అధికారాన్ని ఆనంద సాధనంగా కాకుండా సేవ మాధ్యమంగా మార్చాం. అందువల్ల బిజెపిపై ప్రజల విశ్వాసం నిరంతరం బలపడింది. గత 11 సంవత్సరాల గురంచి మాట్లాడుకుంటే, బిజెపి ప్రయాణం ప్రజల విశ్వాసాన్ని సంపాదించే అద్భుతమైన ప్రయాణం" అని ప్రధాని మోడీ వివరించారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబీన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్‌కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు.అటల్ జీ, అద్వానీజీ నుంచి జెపి నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోడీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జెపి నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు.

## ఉగాదికి రాష్ట్ర వ్యాప్తంగా
# 700 అన్నా క్యాంటీన్లు

**విజయవాడ.జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉగాది రోజున రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 700 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు దిశగా ముహూర్తం ఫిక్స్ చేసారు. ఉగాది నాటికి రెండు నిర్ణయాలు అందుబాటులోకి తీసు కొచ్చే విధంగా నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ప్రయోజనం దక్కనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన వేళ ఈ మేరకు కొత్త నిర్ణయాలు ప్రకటించారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు మరో హామీ అమలు దిశగా స్పష్టత ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల విస్తరణ.. పేదలకు ఇళ్ల పథకం అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు పలు ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. ఇక.. గ్రామీణ ప్రాంతంలోనూ ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసారు. ఉగాది నాడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 700 అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలని నిర్ణయించారు.
అదే విధంగా పేదలకు ఇళ్ల పథకం పైనా ప్రకటన చేసారు. ఉగాది నాడు రాష్ట్ర వ్యాప్తంగా అయిదు లక్షల కొత్త ఇళ్లను లబ్ధిదారులకు అందించి.. ఒకే ముహుర్తాన గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఉగాదినుంచి మండల కేంద్రాల్లో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు అవుతాయన్నారు. మండల కేంద్రాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేల నుంచి వినతులు వచ్చాయని.. దీనికి అనుగుణంగా సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.
తొలుత ప్రభుత్వం ఈ సంక్రాంతికే కొత్త అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని భావించింది. అయితే, ఉగాది నుంచి ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. ఇక, వచ్చే మూడేళ్లల్లో 17 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. ఇప్పటి నుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమా న్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం గుర్తించిన లబ్ధిదారులే కాకుండా ఇంకా అర్హులైన వారిని గుర్తించి చేర్చేందుకు చేస్తున్న సర్వేను త్వరగా పూర్తి చేసి జాబితా సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు.
ఆ జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలని చెప్పారు. ప్రజలు తృప్తి చెందితేనే తనకు సంతృప్తి అని వెల్లడించారు. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వాలని, తమకు స్థలాలు ఉన్నాయని లబ్ధిదారులు చెబితే వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి పురోగతి ఆన్‌లైన్‌లో ఉండేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

# టెక్నాలజీలో ఎపి ముందంజ

>> అంశాలపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుపెట్టుబడుల్లో 25 శాతం ఎపి ఆకర్షించినట్టు ముఖ్యమంత్రి తెలిపారు.సెషన్‌కి హాజరైన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను స్వయంగా దగ్గరకు వెళ్లి ఆత్మీయంగా పలకరించిన సిఎం చంద్రబాబు భారత్ కేంద్రంగా అభివృద్ధి ఎపి సానుకూలతలపై వారికి వివరించారు.దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటాన్నా, కొత్త ఆలోచనలు పంచుకుంటాన్నా అని చంద్రబాబు అన్నారు.
టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తానని వెల్లడించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుందని సంపద సృష్టి జరుగుతుందని వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని స్పష్టం చేసారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉందన్నారు. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుంది. సంపద సృష్టి జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ గమ్య స్థానాలు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుంది. ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారు. గతంలో పారిశ్రామిక వేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేది. ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఎపి బ్రాండ్ సానుకూల అంశంగా మారాయి. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది అన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం.వచ్చే 3, 4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోంది. ఎపికి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను,స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎపికి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఎపి పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు. ఇక ప్రపంచ ఆర్థిక సదస్సులో పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్, ఝార్ఖండ్ సిఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉపముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి.రాజీవ్, యుపి మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి.శ్రీధర్ బాబులు హాజరయ్యారు. అంతర్జాతీయ జాతీయ వేదిక ప్రపంచ ఆర్థిక సదస్సులో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా ఇండియా లాంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. టీమ్ ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఐక్యతను చాటి చెప్పారు.

# గూగుల్ తలుపు తెరవండి

>> సిఎం చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్ కోరారు,.గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని, అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని థామస్ కురియన్‌కు సిఎం చంద్రబాబు వివరించారు. 'భారత్‌లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఎపిని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.
2047 నాటికి భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని, ఈ పరివర్తనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని వెల్లడించారు. భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. ప్రపంచంలో మరే దేశానికీ లేని యువశక్తి భారత్‌కు ఉంది. దేశానికి ప్రస్తుతం అసమానమైన, సమర్థవంతమైన నాయకత్వం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికవేత్తలను తీసుకురావడం చాలా కష్టంగా ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. తెలుగు ప్రజల విజయాలు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఒక సానుకూల అంశంగా మారాయి" అని చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు.

**వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రోపర్టీ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, డైరెక్టర్ అనిల్ మూర్తితో సీఎం చంద్రబాబు భేటీ**
దావోస్‌లోనే వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రోపర్టీ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, డైరెక్టర్ అనిల్ మూర్తితో సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎపిలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం, మేధోసంపత్తి హక్కుల రక్షణ, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి, పరిశోధన-అభివృద్ధి, పేటెంట్ వ్యవస్థ బలోపేతం అంశాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది.ఆర్థిక వృద్ధికి ఆవిష్కరణలు కీలకమని, ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ ఎకానమీ, ఇన్నోవేషన్ ఆధారిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో స్టార్టప్ వ్యవస్థకు డబ్ల్యుఐపీఓ సహకారం అందించాలని సిఎం చంద్రబాబు ప్రతిపాదించారు. వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రోపర్టీ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, డైరెక్టర్ అనిల్ మూర్తి సిఎం ప్రతిపాదనలపై సానుకూల రీతిలో స్పందించారు.అభివృద్ధిని నూతన ఆవిష్కరణలతో ముందుకు తీసుకుని వెళ్లాలన్న సిఎం చంద్రబాబు ఆలోచనలను ఆయన అభినందించారు.

## వారం - వర్జ్యం

21-01-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
తదియ రా.2.46, ధనిష్ఠ మ.1.55
వర్జ్యం : రా.9.16-10.54
దు. ఉ.11.56-12.41
శుభసమయం : ఉ.6.30-7.30,
సా.6.30-7.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:**కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలు చేస్తారు. మానవసేవే మాధవసేవని సమ్మతారు.

**వృషభం:** నూతన కాంట్రాక్టులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటారు. పెట్టుబడులకు అనుకూల కాలం.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతుల సూచన. అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. వాహనాలు కొనుగోలు.

**కర్కాటకం:**చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం:**సంగీత, సాహిత్యలపై ఆసక్తి చూపుతారు. దూరప్రాంత నుండి శుభ వార్తలు అందుకుంటారు. వస్తు కొనుగోలు.

**కన్య :**మనస్సు మారుమూలలోని ఆశ నెరవేరేటట్లు తోస్తుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**తుల :**పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. శ్రమ అధికం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఉద్యోగావకాశాలు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక.

**ధనుస్సు:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేసుకుంటారు. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి.

**మకరం:** ఏకాగ్రత లోపించడం వల్ల కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆరోగ్య సూత్రాలు పాటించండి.

**కుంభం:** రావలసిన బాకీలు కొంత ఆలస్యంగా అందుతాయి. జీవిత భాగస్వామితో స్వల విభేదాలు ఏర్పడతాయి.

**మీనం:** మనోధైర్యంతో మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో శ్లాఘించ బడతాయి. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్




మంగళవారం జ్యూరిచ్‌లో ఎవో సినర్జిటిక్ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం

# పోర్టుల్లో హైడ్రోజన్ కోపైలట్ వాహనాలను అభివృద్ధి చేయండి

## ఎవో సినర్జిటిక్ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేష్

**జ్యూరిచ్ (స్విట్జర్లాండ్):** స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జెటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ (ఇవిఒ) సంస్థ ఎండి జోస్ మెల్లాడోతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరోఎమిషన్ వెహికల్స్ (జడ్ఇఒ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని లైవ్ పోర్ట్ వాతావరణం, ఇండస్ట్రియల్ పార్కులు, ఇంజనీరింగ్ సాండ్‌బాక్స్‌లను అందిస్తూ ఎపి గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఎవో సంస్థ ఆధ్వర్యాన వైజాగ్/ కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్ వాహనాలను అభివృద్ధి చేయండి.
ఎపి పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/ హైడ్రోజన్ ఆఫ్‌రోడ్ వాహనాల కోసం కో పైలట్‌ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఎపి ప్రభుత్వం అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రారంభదశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ఎవో పైలట్లకు మద్దతుగా ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజనీర్ల శిక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అకడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజనీరింగ్ శాండ్ బాక్స్‌ను అందిస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

## మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ 2026 విడుదలయ్యింది. మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. దీనిని బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ నవంబర్ 21, 2025న విడుదల చేసింది. ఈ పరీక్షలు మార్చి 16 ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయి. విద్యార్థులు పూర్తి షెడ్యూల్‌ను అధికారిక వెబ్ సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఫిజిక్స్, కెమిస్ట్రీలను వేర్వేరు పేపర్లుగా నిర్వహిస్తారు.

**పరీక్షల తేదీలు**
మార్చి 16న పస్ట్ ల్యాంగ్వేజ్
మార్చి 18న పస్ట్ ల్యాంగ్వేజ్ మార్చి 20న ఇంగ్లీష్
మార్చి 23న గణితం
మార్చి 25న భౌతికశాస్త్రం (ఫిజిక్స్)
మార్చి 28న జీవశాస్త్రం (బయాలజీ)
మార్చి 30న సాంఘికశాస్త్రం (సోషల్ స్టడీస్)
మార్చి 31న మొదటి భాష (పేపర్2)
ఏప్రిల్ 1న ఓఎస్ఎస్‌సీ రెండవ భాష (పేపర్2) జరుగుతాయి

# బెయిలు మంజూరు

>> ధించి జోగి రమేష్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో జోగి సోదరులను నిందితులుగా పోలీసులు చేర్చారు. ప్రాథమిక విచారణలో భాగంగా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు జోగి సోదరులను విచారించారు. ఈ విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విచారణ ఆధారంగా పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు.

# వివేకా హత్య కేసులో తదుపరి విచారణ అవసరమని భావిస్తున్నారా?

## సిబిఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

### తదుపరి విచారణ ఫిబ్రవరి5కు వాయిదా

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎవరిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని అనుకుంటున్నారో చెబితే ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని సిబిఐకి సుప్రీం కోర్టు తెలిపింది. ఇదే అంశంపై విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది న్యాయస్థానం. వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు తీర్పును వివేకా కుమార్తె సునీతా రెడ్డి సుప్రీంలో సవాల్ చేశారు. సునీత పిటీషన్‌పై జస్టిస్ ఎంఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించింది.సునీత తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ట్రయల్ కోర్టుకు వెళ్లామని.. అక్కడ తదుపరి దర్యాప్తు అవసరమని పిటిషన్‌లో తాము పేర్కొన్న అంశాల్లో ఏ ఒక్కటీ ట్రయల్ కోర్టు పరిగణలోకి తీసుకోలేదన్నారు. అంతేకాకుండా పిటిషన్‌లో పేర్కొనని అంశాలను పరిగణలోకి తీసుకుని పరిమితమైన మేరకే పాక్షికంగా దర్యాప్తునకు అనుమతి ఇచ్చారని.. అది న్యాయబద్ధం కాదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వివేకా కేసును పాక్షికంగా దర్యాప్తునకు అనుమతించడమేంటి.. అని లూథ్రా ధర్మాసనం ముందుకు తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా.. జస్టిస్ ఎంఎం.సుందరేశ్ జోక్యం చేసుకుని.. వివేకా హత్య కేసులో తదుపరి విచారణ అవసరమని భావిస్తున్నారా? అని సిబిఐని ప్రశ్నించింది. ఏయే అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని సీబీఐని కోరింది. ఎవరిని కస్టడీలోకి తీసుకొని విచారించాలని అనుకుంటున్నారో కూడా చెబితే దాన్ని పరిగణలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో ఇంకా ఎవరినైనా విచారించాల్సిన అవసరముందా అనేది ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను అడిగి చెప్పగలమని.. దీనికి రెండు వారాల సమయం కావాలని సీబీఐ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం.

# నిందితుడికి 20 యేళ్లు జైలు

>> వెంటపడి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. మోసపోయానని గ్రహించిన బాలిక బొబ్బిలి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, గత ఏడాది నవంబర్ 24న ఎస్ఐ రమేష్ పోక్సో కేసు నమోదు చేశారు. బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించి, నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసేటట్లు పోలీసు, జ్యుడిషియల్ అధికారులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. నిందితుడు సింగారపు అజయ్‌పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగారం, రూ. 3వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎస్.రామమూర్తి నాయుడు వాదనలు వినిపించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్ధవంతంగా పని చేసిన అప్పటి బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఎస్ఐ ఆర్.రమేష్, సి.ఎం.ఎస్. హెచ్సి సిహెచ్.రామకృష్ణ, కోర్టు హెడ్ కానిస్టేబులు ఎం.మన్మథరావు, స్పెషల్ పిపి ఎస్.రామమూర్తి నాయుడులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# 50% గ్రీన్ కవర్ ఉగాది నుంచి అమలు

>> వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలి. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది అన్నారు.
వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 50 శాతం గ్రీనరీ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు సిఎంతో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు.

# ఆ గవర్నర్లకు కోపమొచ్చింది!

>> సంచలనం సృష్టించింది.

**జాతీయగీతం వివాదం.. మైక్ కట్ ఆరోపణలు**
సమావేశం ప్రారంభంలో తమిళతల్లి ప్రార్థనా గీతం ముగిసిన వెంటనే.. జాతీయ గీతం ఆలపించాలని గవర్నర్ సభాపతిని కోరారు. అయితే సభా నిబంధనల ప్రకారం ప్రసంగం ముగిసిన తర్వాతే జాతీయ గీతం ఆలాపాన ఉంటుందని ప్రభుత్వం నిరాకరించడంతో వివాదం మొదలైంది. ముఖ్యంగా జాతీయ గీతాన్ని పాడడం లేదన్న కోపంతో.. గవర్నర్ ఆర్.ఎన్ రవి వెంటనే అక్కడి నుంచి వాకౌట్ చేశారు. అయితే దీనిపై స్పందించిన రాజ్‌భవన్.. "తమిళనాడు ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే జాతీయ గీతాన్ని అవమానిస్తూ, ప్రాథమిక రాజ్యాంగ విధిని విస్మరించింది. అంతేకాకుండా గవర్నర్ మాట్లాడుతున్న సమయంలో ఆయన మైక్‌ను పదేపదే స్విచ్ ఆఫ్ చేశారు" అని ఒక ప్రకటనలో ఆరోపించింది.
గవర్నర్ తీరుపై ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రంగా మండిపడ్డారు. గవర్నర్ సభ నుంచి వాకౌట్ చేయడం సంప్రదాయాలకు, నైతికతకు విరుద్ధమని అన్నారు. "ప్రభుత్వం రూపొందించిన ప్రసంగ కాపీలో గవర్నర్ తన సొంత అభిప్రాయాలను చేర్చాలని చూడటం రాజ్యాంగ విరుద్ధం. కావాలనే సభను అవమానించడానికి ఆర్.ఎన్. రవి ఇలాంటి పనులు చేస్తున్నారు. ఆయనకు రాష్ట్ర సంక్షేమం కంటే రాజకీయాలే ముఖ్యం అయ్యాయి" అని స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేరళ అసెంబ్లీలోనూ వివాదం..**
బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తన సాంప్రదాయక ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం కాపీలోని పలు అంశాలను చదవకపోవడంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. మంత్రిమండలి ఆమోదించిన ప్రసంగం కాపీలోని రెండు భాగాలను గవర్నర్ చదవకుండా వదిలేశారని సిఎం పినరయి విజయన్ పేర్కొన్నారు. అర్లేకర్ సభ నుంచి వెళ్లిన తర్వాత సిఎం ప్రసంగిస్తూ.. ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రసంగం కాపీలో 12వ పేరా ప్రారంభ అంశాలను, 15వ పేరా ముగింపు అంశాలను గవర్నర్ చదవలేదని స్పీకర్ దృష్టికి సిఎం తీసుకెళ్లారు. నిబంధనల ప్రకారం.. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధాన ప్రసంగాన్నే అధికారికంగా భావిస్తామని పేర్కొన్నారు. కొన్ని అంశాలను వదిలేస్తూ.. గవర్నర్ చేసిన ప్రసంగాన్ని అధికారికంగా గుర్తించబోమని స్పీకర్ స్పష్టం చేశారు. దీంతో గవర్నర్ దాటవేసిన అంశాలు కూడా అసెంబ్లీ రికార్డుల్లో భాగం కానున్నాయి.
తమిళనాడులో ఆర్.ఎన్. రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయగా.. కేరళలో అర్లేకర్ ప్రసంగ పాఠాన్ని సవరించడం ద్వారా చర్చకు తెరలేపారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వారు ప్రభుత్వ విధానాలకు అద్దం పట్టాల్సి ఉండగా.. ఇలాంటి ఘర్షణలు ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

21-01Pg3exHMNWJQECRL.qxd:21-01Pg3exHMNWJQECRL.qxd 1/1/02 6:43 AM Page 1



## రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్‌కు
# యుఎఇ అంగీకారం

**- యుఎఇ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో సిఎం చంద్రబాబు భేటీ - మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుపైనా చర్చ**



యూఎఇ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో సిఎం చంద్రబాబుతో సహా మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ తదితరులు

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థికపర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ - యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యూఏఈ దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు అల్ మార్రీ అంగీకారం తెలిపారు.

అలాగే యూఈఏకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామన్నారు. మరోవైపు ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి ముఖ్యమంత్రి వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతి పాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమ రావతిలో ఆధునిక నిర్మా ణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి,. ఏడీఎన్ఓసీ సంస్థ ద్వారా ఫ్లోటింగ్ స్టోరేజ్, రీగ్యాసిఫికేషన్ యూనిట్ ఏర్పాటు,విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణంపైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భవిష్యత్‌లో యూఏఈ ప్రభుత్వంతో పాటు ప్రముఖ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## కల్యాణవేదికలో వివాహాలకు మరింత స్పందన



**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని కల్యాణవేదికకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన లభిస్తోంది. 2016 ఏప్రిల్ 25 నుండి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద టిటిడి ఉచితంగా వివాహాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తిరుమలలోని కల్యాణ వేదికలో 2016 ఏప్రిల్ 25 నుండి 2025 డిసెంబర్ 31వ తేదీ వరకు దాదాపు 26,777 వివాహాలు అయ్యాయి. పురోహితుడు, మంగళవాయిద్యంతో పాటు పెళ్లి సమయంలో పసుపు, కుంకుమ, కంకణంను టీటీడీ ఉచితంగా అందిస్తుంది. వివాహానికి కావాల్సిన ఇతర సామాగ్రిని మాత్రం వధూవరులే తీసుకురావాల్సి ఉంటుంది. వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. పెళ్లికి రాలేని పక్షంలో అందుకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలి. వివాహం అనంతరం 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశం ద్వారా పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెతోపాటు ఇరువురి తల్లిదండ్రులను కలుపుకుని మొత్తం ఆరు మందికి ఏటీసీ వద్ద గల క్యూలైన్ ద్వారా ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. దర్శనానంతరం వివాహ రశీదులో ఎంతమంది ఉంటే అంతమందికి ఉచితంగా లడ్డూలను లడ్డూ కౌంటర్ వద్ద పొందవచ్చు. తిరుమలలోని కళ్యాణ వేదికలో ఉచిత వివాహాలు చేసుకునేందుకు ఆన్లైన్లో కల్యాణవేదిక స్లాటును బుక్ చేసుకునే సదుపాయాన్ని 2016 మే 9వ తేదీ నుండి టీటీడీ కల్పించింది. ఇందుకోసం టిటిడి వెబ్ సైట్ ను సంప్రదించాలి. కల్యాణవేదిక కాలమ్ లో అబ్బాయి, అమ్మాయి వివరాలను నమోదు చేయాలి. వధూవరులు తప్పనిసరిగా తల్లిదండ్రుల వివరాలను నమోదు చేయడమే కాక ఆధార్ కార్డు వివరాలను నమోదు చేయాలి. వివాహ తేది, సమయాన్ని వారే నిర్ణయించుకుని అప్లోడ్ చేస్తే అక్నాలెడ్జ్మెంట్ పత్రం జారీ అవుతుంది. ఆరుగంటల ముందు తిరుమల చేరుకుని కల్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో జిరాక్స్ పత్రాలు అక్కడి సిబ్బందికి ఇచ్చి వారి వివరాలను మరోసారి అక్కడి సిబ్బంది ద్వారా పరిశీలించుకోవాలి.



**తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**తిరుపతి,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆదివారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. ఆనంతరం ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం తో పాటు పలు సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసులు రెడ్డి నాలుగు, స్వర్ణకుమార్ రెడ్డి ఏడు, చెన్నైకి చెందిన శ్రీ శ్రీనివాస్ ఒకటి ఆలయానికి మొత్తం 12 పరదాలను విరాళంగా అందించారు.

## బాధ్యతలు స్వీకరించిన ఆర్టీఐ నూతన కమిషనర్లు

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి :**ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీఐ నూతన కమిషనర్లు మంగళవారం బాధ్యతలను స్వీకరంచారు.ఇటీవల వారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వారిచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాస రావు ప్రమాణం చేశారు.పరవాడ సింహాచలం నాయుడు, వంటేరు రవిబాబు, గాజుల ఆదెన్న, శరత్ చంద్ర కళ్యాణ చక్రవర్తి వట్టికూటిలు పదవీ బాధ్యతలు స్వీకరించారు.నియామకాలను ఖరారు చేస్తూ.. ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ కమిషన్‌లో ఇప్పటికే ముగ్గురు సభ్యులు ఉండగా.. తాజా నియామకంతో కమిషన్‌లో సభ్యుల సంఖ్య పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని.. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మెరుగవుతుందని సర్వత్రా ఆశాభావం వ్యక్తమవుతోంది. రాష్ట్ర సమాచార హక్కు(ఆర్టీఐ) కమిషన్‌కు ఏపీ ప్రభుత్వం కొత్త సారథులను నియమిస్తూ.. ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. అలాగే మరో నలుగురు వి.శరత్ చంద్ర కల్యాణ్ చక్రవర్తి, గాజుల ఆదెన్న(అనంతపురం), ఒంటేరు రవిబాబు(కడప), పరవాడ సింహాచలం నాయుడు(విశాఖపట్నం) సమాచార కమిషనర్లుగా నియమిస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతనంగా నియమితులైన వారంతా న్యాయవాదులే. వీరంతా మూడేళ్ల లేదా వారికి 65 ఏళ్ల వచ్చే వరకు(ఏది ముందైతే అది) ఈ పదవిలో కొనసాగనున్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలిపింది. నియమితులంతా ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్టీఐ ఉన్నతాధికారులు, నూతన కమిషనర్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి : ప్రముఖులు



**తిరుమల,జనవరి 20 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు,సభ్యులు, అనగనగా ఒకరాజు చిత్ర బృందం నటుడు నవీన్‌పొలిశెట్టి, నటి మీనాక్షిచౌదరి, దర్శకుడు మారి, రచయిత చిన్మయి, నటుడు శివబాలాజీ తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సంతృప్తికర 'అన్నం' వడ్డింపేదీ?

**వెంగమాంబ అన్నప్రసాదానికి భిన్నంగా పిఎసిలలో వితరణ - భక్తుల పెదవివిరుపు**




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా టిటిడి అన్నప్రసాద విభాగం వితరణ చేస్తున్న ప్రసాదాలపై పలువురు భక్తులు పెదవి విరుస్తున్నారు. తిరుమలకు వస్తున్న భక్తుల కోసం పలుచోట్ల అన్నప్రసాదాలను వితరణ చేసే కౌంటర్లు నిర్వహిస్తున్నారు. ఈ కౌంటర్లలో శ్రీవారి సేవ కులు, టిటిడి కాంట్రాక్టు సిబ్బంది భక్తిభావంతో సేవలందిస్తున్నారు. ప్రతిరోజూ తిరుమలలో 1.30 లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. దేశవిదేశాల నుండి తరలివస్తున్న భక్తులకు నిత్యం ఎంతో రుచిగా శుచిగా తరిగొండ వెంగమాంబ అన్నదానం భవనంలో ఉదయం అల్పాహారం ఉప్మా, పొంగల్, సేమియా ఉప్మా, చట్నీ,సాంబారు వడ్డిస్తున్నారు.ఆ తరువాత ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అన్నప్రసాదాలు(తెల్లఅన్నం, సాంబారు, రసం, మజ్జిగ, వడ, బెల్లపుపొంగలి, చట్నీ, కర్రీ), సాయంత్రం 5గంటల నుండి రాత్రి 11గంటల వరకు నిరంతరాయంగా అందిస్తున్నారు. ఇక్కడ ఒక్కసారిగా నాలుగువేలమంది భక్తులు అన్నప్రసా దాలను స్వీకరిస్తున్నారు. ఈ భవనంలో రోజుకు 80వేలమంది వరకు తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరణ జరుగు తుంది. భక్తుల రద్దీగా అను గుణంగా టిటిడి అధికారులు అనేక ప్రాంతాల్లో మినీ అన్నప్రసాద భవనాలను ఉదయం 10.30 గంటల నుండి సాయం త్రం 3గంటల వరకు, తిరిగి సాయం త్రం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఆయా చోట్ల మాత్రం భక్తులకు యాత్రికుల వసతి సముదాయాల్లో పిఎసి 2,4,5లో వెంగమాంబ అన్నప్రసాద భవనంలోభోజనంకంటే భిన్నంగా కేవలం సాంబారు అన్నం, పెరుగన్నం మాత్రమే వడ్డిస్తుండటంతో పలువురు భక్తులు అసంతృప్తి వెలిబుస్తున్నారు. యాత్రికుల వసతి సముదాయాల్లో అన్ని చోట్లా భక్తులకు వెంగమాంబ అన్నదానం భవనం తరహాలో అన్నప్రసాదాలు వడ్డించాలని కోరుతున్నారు. సాంబారు అన్నం ,పెరుగుఅన్నంతో సంతృప్తి చెందడంలేదనేది భక్తుల నుండి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ఇక తిరుమలలోనే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో, పిఎసి 1 వద్ద, రాంభగీచా అతిథిగృహాలు,అంజనాద్రి నిలయం కాటేజీల వద్ద భక్తులకు ఇదే తరహాలు సాంబారు అన్నం, పెరుగు అన్నంమాత్రమే విత రణ చేస్తున్నారు. అన్నప్రసాదాలను యాత్రి కుల వసతి సముదాయాల్లోనూ వెంగమాంబ భవనం తరహాలోనే వితరణ చేస్తే బావుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు ప్రధాన తరిగొండ వెంగమాంబ అన్నదానం భవనంతోబాటు అక్షయవంటశాల, వకుళమాత వంటశాల ఉన్నాయి. తిరుమలలో భక్తులు ఎవరూ ఆకలితో ఉండకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో దాతల సహకారంతో 2,300 కోట్లరూపాయలు మేరకు ఉన్న డిపాజిట్లతో వచ్చే వడ్డీద్వారానే అన్నప్రసాదాలు తయారీ, వితరణ జరుగుతోంది. అయితే తిరుపతిలోనూ కొన్నిచోట్ల ఇదే తరహాలో సాంబారు అన్నం, పెరుగుఅన్నం వడ్డించేసి చేతులు దులుపేసుకుంటున్నారనేది భక్తుల వాదన. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న భోజనశాల, తిరూచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న భోజనశాలల్లో మాత్రమే అన్నం, సాంబారు, రసం,మజ్జిగ వడ్డిస్తున్నారు. మిగిలిన అన్ని చోట్లా టిటిడి అన్నప్రసాదం విభాగం సాంబారు అన్నం, పెరుగన్నంకే పరిమితమైంది. చాలావరకు అన్నప్రసాదం వితరణ చేస్తున్న కౌంటర్ల వద్ద సాంబారు అన్నం యాత్రికులు తినలేక వృధాగా పడేస్తుండటం బాధాకరం. ఈ మెనూలో మార్పు తీసుకువచ్చి వెంగమాంబ అన్నప్రసాదం భవనం తరహాలో మెనూను అమలుచేయాలని యాత్రికులు కోరుతున్నారు.

## టిటిడి స్థానిక అనుబంధ ఆలయాలలో ప్రత్యేకంగా కార్పస్ ఫండ్



**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధ, స్థానిక ఆలయాల వార్షిక హుండీ ఆదాయం, ఖర్చులు ఎంత వస్తోంది, ఏఏ ఆలయాలకు బడ్జెట్‌కు లోబడి ఖర్చులు అవుతున్నా యి, ఏఏ ఆలయాలలో ఆదాయానికి మించి ఖర్చులు అవుతున్నాయనే అంశాలపై అధికారులతో టిటిడి ఇఒ అనిల్ కుమార్‌సింఘాల్ చర్చించారు. ఇకపై ప్రతి ఆలయ నిర్వహణ కోసం ఒక కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. టిటిడి స్థానిక, అనుబంధ ఆలయాల నిర్వహణ, బడ్జెట్, ఎస్వోపీ, అభివృద్ధి పనులపై టిటిడి పరిపాలనా భవనంలోని ఇఒ ఛాంబర్ లో అధికారులతో టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ, ఆలయాల రోజువారి నిర్వహణ, మరమ్మతులు తదితర సాధారణ ఖర్చులను కార్పస్ ఫండ్ కు వచ్చే వడ్డీ సొమ్ముతో ఖర్చు చేయాలని సూచించారు. పెద్ద స్థాయిలో మరమ్మతులు, వార్షిక ఉత్సవాల కోసం కేపిటల్ ఖర్చుగా భావించి టిటిడి నిధులతో ఖర్చు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి ఆలయానికి జనరల్ అకౌంట్, అన్నదానం కోసం మరో అకౌంట్ తెరిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, సిసిటీవీలు, సెక్యూరిటీ, రవాణా, ట్రాఫిక్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. వచ్చే వేసవి నేపథ్యంలో టిటిడి ఆలయాలలో భక్తులకు వైద్యసేవలు, తాగునీరు, వ్యర్థాల నిర్వాహణ, మరుగుదొడ్లు తదితర అంశాలపై ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. టిటిడిలోని ఆలయాలలో ఉద్యోగులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు, కార్యక్రమాల నిర్వహణపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని(ఎస్ఓపీ) రూపొందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆలయానికి విరాళాలు ఇచ్చేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వి. వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సీఇ టి.వి. సత్యనారాయణ ,సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

**ఎపిఆర్‌సెట్2024 అభ్యర్థులకు ఫిబ్రవరి రెండు నుంచి ఇంటర్వ్యూలు**

**విజయవాడ. జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఆర్సెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. షెడ్యూల్‌ను మండలి కార్యదర్శి బి. తిరు మపతిరావు సోమవారం విడుదల చేశారు. అర్హత సాధించిన వారికి ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఫిబ్రవరి 6 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్ర విశ్వవిద్యా లయం, వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్టీయూ అనంతపురం, జేఎన్టీయూ కాకినాడ ప్రాంగణాల్లో ఇంటర్వ్యూలు చేపట్టనున్నట్లు ఉన్నత విద్యా మండలి కార్యదర్శి తిరుపతి లో వెల్లడించారు.

## ఆర్టీసికి కలిసొచ్చిన సంక్రాంతి

**- ఒక్క జనవరి19న రూ.27.8కోట్లు ఆదాయం**




**విజయవాడ,జనవరి 20,ప్రభాత వార్తప్రతినిధి:** సంక్రాంతి ప్రయాణాలు ఆర్టీసీకి భారీ ఆదాయం తెచ్చి పెట్టాయి. ఒక్క జనవరి19న ఆర్టీసీకి రూ. 27.8 కోట్లు ఆదాయం లభించింది.ఆర్టీసీ చరిత్రలో ఇదే అత్యధిక ఆదాయం. ఉమ్మడి కృష్ణా జిల్లాలో జనవరి 8 నుంచి 19 వరకు నడిపిన బస్సు సర్వీసులకు రూ.18.19 కోట్ల మేర ఆదాయం వచ్చింది. స్త్రీశక్తి నేపథ్యంలో గతేడాదితో పోలిస్తే రాబడి భారీగా పెరిగింది. సెలవులకు ముందు, తర్వాత వారాంతాలు రావడం కూడా ఆర్టీసీకి కలిసి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పండగ ప్రయాణాలకు సగటున రోజుకు 735 ప్రత్యేక బస్సులు నడిపారు. ఇవికాక 1,012 వరకు సాధారణ సర్వీసులు తిప్పారు. బస్సులు సుమారు 40 లక్షల కిలోమీటర్లు ప్రయాణించాయి. జనవరి 10 నుంచి 13 వరకు ఎక్కువ బస్సులు కేటాయించారు. ఈ రోజుల్లో ఉమ్మడి జిల్లాలో రోజుకు వెయ్యి బస్సులు తిరిగాయి. రోజుకు రూ.1.52 కోట్ల ఆదాయం వచ్చింది. సెలవులకు అనుబంధంగా వారాంతాలు రావడంతో ఎక్కువ రోజులు ప్రత్యేక బస్సులు నడిపే అవకాశం వచ్చింది. దీంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖ, రాయలసీమ తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడిపారు. గత ఏడాది ఇదే స్థాయిలో బస్సులు నడపగా 12 రోజులకు రూ.15.15 కోట్లు ఆదాయం రాగా ఈసారి రూ.3.04 కోట్లు పెరిగి రూ.18.19 కోట్లకు చేరింది. ఎన్టీఆర్ జిల్లా నుంచి రూ.15.53 కోట్లు, కృష్ణా జిల్లా నుంచి రూ.2.66 కోట్లు రాబడి వచ్చింది. ఆదాయం పెరగడానికి వారాంతాలు, ఆదివారం అమావాస్య కావడంతో కొందరు సోమవారమూ ప్రయాణాలు చేశారు. అనేక గ్రామాలకు బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. బస్సుల్లేని కారణంగా పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణిస్తూ జరిగిన ప్రమాదాలకు లెక్కేలేదు. సురక్షి త ప్రయాణాన్ని అందించడం సహా ఆర్టీసీకి ఊపిరిపోయడమే లక్ష్యంగా ప్రభుత్వం తెచ్చిన స్త్రీశక్తి పథకానికి విశేష స్పందన లభించింది.స్త్రీశక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో వెలవెలబోయిన గ్రామీణం,

నగరాల్లోని ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు కళకళలాడుతున్నాయి. రాయితీ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.2 వేల కోట్లకు పైగా ఆర్టీసీకి తిరిగి చెల్లించనుండటంతో రాబడి గణనీయంగా పెరగనుంది. ఆర్టీసీకి పూర్వపు కళను తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసింది.ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన ఆర్టీసీ గ్రామీణ ప్రాంత బస్సులు వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో డిపోలకే పరిమితమయ్యాయి. కొత్త బస్సులను ప్రవేశపెట్టి సంస్థకు తోడ్పాటు ఇవ్వాల్సింది పోయి ప్రైవేటు వాహనాలకు విచ్చలవిడిగా అనుమతులివ్వడంతో ఐదేళ్లలో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించే మహిళలంతా ఇప్పుడు కుటుంబాలతో సహా ఆర్టీసీ బస్సెక్కుతున్నారు. స్త్రీ శక్తి పథకం నేపథ్యంలో మహిళా ప్రయాణికులు ఈసారి బస్సుల్లో ప్రయాణానికి మొగ్గు చూపారు. పండగ ప్రయాణాల్లో స్త్రీశక్తి అనుమతి ఉన్న బస్సుల్లో 70 శాతంపైగా మహిళా ప్రయాణికులున్నారు. పైసా ఖర్చు లేకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుతున్నారు. ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభం కాగా పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు కిటకిటలాడుతున్నాయి. గతంలో 50 శాతం ఆక్యుపెన్సీ గగనమయ్యే సర్వీసుల్లో ఇప్పుడు 75 శాతం సరాసరి నమోదవుతోందని అధికారులు చెబుతున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను రక్షించడంలో గోల్డెన్ అవర్ కీలకం - ఆర్టీవో అధికారులు

- ప్రమాద బాధితులను గమనించగానే రక్షించడం పౌరుల బాధ్యత
- ప్రతి ఒక్కరు గుడ్ సమరిటన్ (రాహ్-వీర్)గా నిలవాలి

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాద బాధితులను రక్షించడంలో గోల్డెన్ అవర్ కీలకమని ఆర్టీవో అధికారులు ఉద్ఘాటించారు.ప్రతి ఒక్కరు గుడ్ సమారిటన్ (రాహ్-వీర్)గా నిలవాలన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా, ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఆర్టీవో కార్యాలయ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ,పూజిత హాస్పిటల్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న రాహ్-వీర్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఓ ఎం. పద్మావతి మాట్లాడుతూ ,రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే వచ్చే మొదటి గంటఅత్యంత కీలకమైందన్నారు ఈ సమయంలో సరైన సహాయం అందిస్తే ప్రమాద తీవ్రతను మరియు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.దీనినే గోల్డెన్ అవర్‌గా పేర్కొంటారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ఎవరైనా బాధితులను రక్షి ంచి ఆసుపత్రికి చేర్చినట్లయితే, వారిని గుడ్ సమారిటన్ (రాహ్-వీర్) గా గుర్తించి, సహాయం చేసిన వ్యక్తికి రూ. 25,000/ నగదు పారితోషికాన్ని జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అందజేయబడుతుందని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం. పూర్ణిమ మాట్లాడుతూ,మోటార్ వాహన చట్టం - సెక్షన్ 134తి ప్రకారం, రోడ్డు ప్రమాద సమాచారాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు లేదా అత్యవసర సేవలకు తెలియజేసిన సందర్భంలో గానీ, క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చిన సమయంలో గానీ, గుడ్ సమారిటన్ వ్యక్తి పేరు లేదా వ్యక్తిగత వివరాలు ఇవ్వమని పోలీసులు లేదా ఆసుపత్రి సిబ్బంది బలవంతం చేయరాదని, అలాగే అతను అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవడంపై ఎలాంటి అభ్యంతరం పెట్టరాదని స్పష్టం చేశారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్‌టీఓ శ్రీమతి ఎం. పద్మావతి గారు, మోటార్ వాహన తనిఖీ అధికారి శ్రీమతి ఎం. పూర్ణిమ గారు, డాక్టర్ ఎం. శ్రీనివాస రావు, డాక్టర్ దివ్య వాణి, ఛైర్మన్, వి. నాగేశ్వర రావు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్,సత్యనారాయణ ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సిట్ ముందు 23, 26 తేదీల్లో హాజరును మినహాయించండి**

## కోర్టును ఆశ్రయించిన మిథున్‌రెడ్డి

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసు రోజు రోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ క్రమంలో ఆనాటి నేతలు అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల పలువురు వైఎస్సార్సీపీ నేతలకు ఈడీ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 23న విచారణకు రావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అయితే మినహాయింపు కోరుతూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. తనకు ఈ నెల 23, 26 తేదీల్లో సిట్ దర్యాప్తు అధికారి ముందు హాజరు నుంచి మినహాయింపు కోరుతూ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని సిట్ ను ఆదేశించిన న్యాయస్థానం తదుపరి విచారణను రేపటి (బుధవారం)కి వాయిదా వేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న రోనక్ కుమార్, అనిల్ చోక్రాల బెయిల్ పిటిషన్లపై విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది. నిందితుడు రోనక్ గుంటూరు, అనిల్ చోక్రా విజయవాడ జిల్లా జైళ్లలో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ చట్టం కింద అభియోగాలతో గతేడాది మేలో ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్)ను నమోదు చేసింది. 33 మందిని అందులో నిందితులుగా చేర్చింది. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో గత సంవత్సరం సెప్టెంబరులో సోదాలు చేసి, కీలక ఆధారాలు సేకరించినట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు.వైఎస్సార్సీపీ తరపున కీలకంగా పని చేసిన రాజ్ కెసిరెడ్డితో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తదితరులు ఈడీ పెట్టిన కేసులో ఉన్నారు. సిట్ నమోదు చేసిన మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్‌రెడ్డి ఏ4గా ఉన్నారు. ఆయన గతేడాది జులైలో అరెస్టయ్యారు. ఈయనే ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి. మిథున్‌రెడ్డి ప్రస్తుతం బెయిలుపై ఉన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్‌లో విదేశీ నిపుణుల బృందం రెండో రోజు పర్యటన



పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలిస్తున్న విదేశీబృందం

**విజయవాడ,జనవరి 20,ప్రభాత వార్తప్రతినిధి:.** :పోలవరం ప్రాజెక్ట్ లో విదేశీ నిపుణుల బృందం పర్యటన రెండో రోజు మంగళవారం కొనసాగుతోంది. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గెర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకోలతో పాటు కేంద్ర జల వనరుల శాఖలోని వివిధ విభాగాల సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. రెండో రోజు మధ్యాహ్నం వీరు మెయిన్ డాం గ్యాప్ 2 ఇసుక రీచ్, మెటీరియల్ లభ్యత మొదలైన వాటిని పరిశీలిస్తారు .అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమావేశమై తోలి రోజు ఫీల్డ్ లో తమ దృష్టికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి, తదితరులు అంతర్జాతీయ నిపుణుల బృందంతో పాటు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు వివరాలు అందించారు. వారి వివరాలతోపాటు తాము ఫీల్డ్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకొని సందేహాలు తీర్చుకున్నారు. ఈ బృందంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, సిఎస్ అధికారులు మనీష్ గుప్తా , రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధి వి ఎస్ రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, ఎన్ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 14 మరియు 15/2025-26, తేది: 12.01.2026
అనకాపల్లి జిల్లా గ్రా.నీ.స కార్యనిర్వాహక ఇంజనీరు వారిచే 2 పనులకు అంచనా విలువ: రూ.6.84 లక్షలతో SBM గ్రాంట్ నందు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ లభ్యత: 21.01.2026, ఉ.11.00గం.ల నుండి 27.01.2026, సా.4.00గం.ల వరకు. తదుపరి వివరాలను https://www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 9100120814.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుధ్యం, అనకాపల్లి.
DIPR.NO. 18822/CL/ADVT/1/1/2022-23 తేదీ: 20.01.2026

21-Pg7exHMNWJQE.qxd:21-Pg7exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1






దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

## దుర్గమ్మవారి ఆలయంలో 23న వసంత పంచమి వేడుకలు

ఇంద్రకీలాద్రి, జనవరి 20 ప్రభాతవార్త : దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 23న వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం 7 గంటల వరకు యూనిఫారం, గుర్తింపుకార్డుతో వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దర్శనం ఏర్పాటు చేశామన్నారు. అలాగే వారికి 6వ అంతస్థులో శ్రీ అమ్మవారి ప్రసాదంగా పెన్ను, లడ్డూ ప్రసాదం, శక్తికంకణం, శ్రీ అమ్మవారి ఫోటో అందిస్తామన్నారు. 6వ అంతస్థులో ఉచితంగా 500 మందికి అక్షరాభ్యాసం చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మవారు జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతి మాతగా దర్శనమిస్తారన్నారు. అలాగే సరస్వతి హోమం నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,11,116ల విరాళాన్ని కడప జిల్లా నరసింహారెడ్డి, జ్యోతి దంపతులు మంగళ వారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు.



## ఆత్మకూరులో స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధికి రూ.1.80 కోట్లు మంజూరు

నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త- వైద్యం: స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి పనులపై నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి క్రీడా ప్రాదికార సంస్థ అధికారులు, ఇంజనీర్లు, ఆత్మకూరు మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న భవనాలను పూర్తి చేయుటకు, క్రీడా ప్రాంగణం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, గ్రౌండ్ లెవెలింగ్ మొదలైన అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. స్టేడియం లోపల క్రీడా భవనాలు, క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు తయారు చేయాలని సూచించారు. అత్యాధునిక వసతి సౌకర్యాలు, క్రీడలకు అనువైన ఆహ్లాదకర వాతావరణం ఉండేటట్లు ఆత్మకూరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేలా అధికారులు ప్రణాళికా బద్దంగా పని చేయాలన్నారు. తొలి విడతగా మంజూరైన నిధులతో ప్రాధాన్యతక్రమంలో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తామని మంత్రి ఆనం పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సైబర్ క్రైమ్ సిఐ ఎన్.శ్రీనివాస్

## డిజిటల్ అరెస్ట్ లేనేలేదు

### సైబర్ క్రైమ్ సిఐ ఎన్.శ్రీనివాస్

విజయవాడ (గన్నవరం), జనవరి 20 ప్రభాతవార్త: మనదేశంలోని చట్టాల్లో డిజిటల్ అనే ప్రక్రియలేనేలేదని, ఇటువంటి కాల్స్ వస్తే కంగారు పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని లేదా 1930కి ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేయాలని విజయవాడ సైబర్ క్రైమ్ సిఐ ఎన్.శ్రీనివాస్ సూచించారు. సైబర్‌నేరాలపై విజయవాడలోని ఏపిస్టేట్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలోని సమాచార, పౌరసంబందాలశాఖ కార్యాలయ సమావేశమందిరంలో మంగళవారం వివిధప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రోజురోజుకీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వి నియోగం చేస్తూ సైబర్‌నేరగాళ్ళు రోజుకో అవతారంలో రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. ప్రజలు సురక్షింతంగా ఆన్‌లైన్ సేవలు పొందాలంటే అనుమానాస్పద లింక్‌ల జోలికి పోవద్దని హితవు పలికారు. డిజిటల్ అరెస్ట్ అంటూ పోలీస్‌ల పేరుతో ఫోన్ వస్తే కంగారుపడవద్దని హితవు పలికారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ బిడబ్ల్యూ దాసన్, డిఐపిఆర్ఓ కెవి.రమణారావు, అదనపు పిఆర్ఓ కె.రవి, ఏవిసూపర్‌వైజర్ వివి.ప్రసాద్, డిసిఓ ఏ.మురళీకృష్ణ, భూసేకరణకోర్టు రిజిస్ట్రార్ ఎన్.సూర్యనారాయణ వివిద ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజోలు ఘటనపై మహిళా కమీషన్ సీరియస్


విజయవాడ (గన్నవరం), జనవరి 20, ప్రభాతవార్త :రాజోలు నియోజకవర్గం గోగన్నమఠం గ్రామంలో ఇటీవల డ్యాన్సర్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనపై రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సుమోటోగా స్వీకరించి వివరాలు సమర్పించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గోగన్నమఠం గ్రామంలో ఇటీవల మహిళా డాన్సర్‌లపై భూపతిరాజు వెంకటసత్యన్నారాయణ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సోషల్ మీడియాలో ప్రసారం అవుతున్న సంగతి మహిళా కమీషన్ దృష్టికి రాగా వెంటనే స్పందించి కమీషన్ సదరు ఘటనపై వివరాలు సేకరించారు. ఈఘటనపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుసుకుని తక్షణమే సంబందిత ఘటనపై పూర్తి వివరాలు, సాక్ష్యాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించారు. మహిళల భద్రత, గౌరవానికి భంగం కలిగిస్తూ వారిపట్ల అసభ్యకరంగా ప్రవరి ్తంచటం సిగ్గుచేటని సదరు వ్యాఖ్యలు చేసిన వ్యక్తి సంజాయిషీ కోరుతూ సమన్లు జారీ చేసారు. మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే సహించేదిలేదని మహిళా కమీషన్ చైర్మన్ హెచ్చరించారు.

# ఆవిష్కరణ- పరిశ్రమ నడుమ అంతరాలు లేకుండా నిర్మాణాత్మక చర్యలు

- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపిలో ఇన్నోవేషన్స్‌కు ప్రోత్సాహకాలు
- ఇన్నోవేషన్స్‌లో పెట్టుబడులపై అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం
- మౌలిక సదుపాయాలు, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో భారీగా తగ్గుతున్న పెట్టుబడులు
- ఇన్నోవేషన్స్ పై ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి నారా లోకేష్



విజయవాడ, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కరణల కోసం స్థానికంగా క్యాపిటల్‌ను సమీకరించి, దీర్ఘకాలిక రాబడులను ఇచ్చే ఆవిష్కరణల ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేస్తూ విశ్వసనీయ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ కాంగ్రెస్ విలేజ్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) ఆధ్వర్యాన ధృడమైన ఆవిష్కరణల కోసం పెట్టుబడులను బలోపేతం చేయడంలో మనం ఎక్కడ?అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రపంచ వ్యాప్త ఆవిష్కరణలకు క్యాపిటల్ పెట్టుబడులలో లోపాలు ఎందుకు ఉన్నాయి? పెట్టుబడి లేకపోవడం వల్ల ఆవిష్కరణలు ఎలా ఆగిపోతున్నాయి? ఆవిష్కరణాత్మక ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి క్యాపిటల్ పెట్టుబడులపై అంతర్జాతీయంగా ఏ విధంగా దృష్టిసారించాలి అనే అంశాలపై చర్చించారు. సదస్సులో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పెట్టుబడులను ఆకర్షించడం అంటే కేవలం సంస్థలను తీసుకు రావడం కాదు, ఆవిష్కరణకు అవసరమైన స్థిరమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడమని అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు గమ్య స్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మేము స్వల్పకాలిక ప్రోత్సహకాలపై కాకుండా.. నమ్మకం, సామర్థం, దీర్ఘకాలిక నిబద్ధత, విజిబిలిటీ కలిగి ఉంటేనే ఆవిష్కరణలు వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో మేము ఆవిష్కరణ, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించేందుకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం. విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్, సిస్కో, ఎల్ అండ్ టెక్నాలజీ సర్వీసెస్‌తో భాగస్వామ్యంతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లతోపాటు ఆర్ అండ్ డిపై ప్రత్యక్షంగా పెట్టుబడి పెడుతున్నాం. తద్వారా ఆలోచనలు వేగంగా స్టార్టప్‌లుగా మారతాయి. ఇదే సమయంలో మేము ప్రతిభపై కూడా పెట్టుబడి పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక ప్రతిభ ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపుతుందని మేం భావిస్తున్నాం. ఈ దిశగా ముందుకు సాగుతూ మేము పారిశ్రామిక క్లస్టర్‌లలో ఆర్ అండ్ డిని ఏకీకృతం చేస్తూ టాలెంట్ పై పెట్టుబడి పెట్టి, ప్రపంచ భాగస్వామ్యాలకు విశ్వసనీయ యాంకర్ గా పనిచేస్తున్నాం. అనిశ్చితి లేని పాలసీలు, డిజిటల్ గవర్నెన్స్, భారతదేశంలో మొట్టమొదటి సారిగా పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ఎస్క్రో మెకానిజంను ప్రవేశపెట్టాం. ఇవన్నీ పెట్టుబడిదారులకు భరోసా కల్పించడమేగాక స్థిరమైన ఆవిష్కరణలకు ఊతమిస్తున్నాయి. 2047 నాటికి క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను సాధించేందుకు ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తెచ్చాం. ఈ రంగంలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి, 167 గిగావాట్ల క్లీన్ ఎనర్జీ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఫ్రంటియర్ టెక్నాలజీలలో క్వాంటమ్ కంప్యూటింగ్ కోసం క్వాంటమ్ వ్యాలీ, భారతదేశంలో మొట్టమొదటి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. త్రిముఖ వ్యూహాలతో మేం ముందుకు సాగుతున్నాం. 1).వివిధ రంగాలకు సంబంధించిన క్లస్టర్లవారీ అభివృద్ధి. 2).విశ్వవిద్యాలయాలు, నైపుణ్య సంస్థలతో పరిశ్రమలను అనుసంధానించడం 3).దీర్ఘకాలిక విలువను సృష్టించే విధానాన్ని రూపొందించడం. ట్రిపుల్ హెలిక్స్ మోడల్‌ను ఉపయోగించి ఆంధ్రప్రదేశ్ అప్లయిడ్ రీసెర్చ్, కొలాబరేటివ్ ఆర్ అండ్ డి, పరిశ్రమ నేతృత్వంలోని ఆవిష్కరణ వేదికలలో స్థిరమైన పెట్టుబడిపై దృష్టి సారిస్తోంది. ఇది ఆధునిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి దోహదపడుతోంది. ఇందుకోసం ప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయడంతో ఆంధ్రప్రదేశ్ లో అద్భుతమైన ఫలితాలు సాధించాం. కేవలం 18 నెలల వ్యవధిలో మా రాష్ట్ర పెట్టుబడి ప్రమోషన్ బోర్డు (ఎస్ఐబి) ద్వారా రూ. 8.75 లక్షల కోట్ల (యుఎస్‌డి 97 బిలియన్) విలువైన 211 ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ పెట్టుబడుల ద్వారా 8.36 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిరతలు ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌పై ప్రభావం చూపుతున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక విభజన, సాంకేతిక అస్థిరతలు, పర్యావరణ సంక్షోభాలు, పెరుగుతున్న అసమానతలు ఇందుకు ప్రధాన అడ్డంకులుగా మారాయి. మరోవైపు డీగ్లోబలైజేషన్ జాతీయనియంత్రిత వ్యవస్థలను పెంపొందిస్తోంది. ఇది ఆర్థిక మార్కెట్లపై కూడా ప్రభావం చూపుతోంది. పెరిగిన పాలసీ అనిశ్చితి, వాణిజ్య అడ్డంకుల నేపథ్యంలో ప్రపంచ ఇన్నోవేషన్ క్యాపిటల్ తక్కువ గ్రాఫికల్ ప్రాంతాల్లో కేంద్రీకరిస్తోంది. ఇది సిస్టమిక్ రిస్క్‌ను, అసమానతలను సృష్టిస్తుంది. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యుఎన్‌సిటిఎడి) నివేదిక ప్రకారం 2024లో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు భారీగా తగ్గిపోయాయి. పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల్లో పెట్టుబడులు 31, నీరు, స్వచ్ఛత రంగాల్లో 30, వ్యవసాయఆహార రంగాల్లో 19 తగ్గాయి. అంతర్జాతీయ సమాజ సంక్షేమంలో కీలకమైన ఈ రంగాలు దీర్ఘకాలికంగా తక్కువ నిధులతో ఉండటం ఆందోళనకరం. ఈ పరిస్థితుల్లో రెన్యువబుల్ ఎనర్జీ, రీజనరేటివ్ ప్రొడక్షన్, సమ్మిళత సమాజాలు, ఆహార వ్యవస్థలు వంటి రంగాల్లో ప్రభుత్వాలు స్థిరమైన పెట్టుబడులు పెట్టడం అత్యవసరం. లాభాలపై దృష్టి పెట్టే ప్రైవేట్ సంస్థలు ప్రాథమిక పరిశోధన, ప్రారంభదశ టెక్నాలజీలు, ఎకోసిస్టమ్ అభివృద్ధిపై తక్కువ పెట్టుబడులు పెడతాయి. ఈ అంతరాన్ని భర్తీచేయడానికి పబ్లిక్ ఫైనాన్స్ ద్వారా గ్రాంట్లు, ఆర్ అండ్ డి సబ్సిడీలు, మిశ్రమ ఆర్థిక సహాయం, వ్యూహాత్మక రంగాలలో నేరుగా పెట్టుబడులు పెట్టాలి. ఆవిష్కరణలకు అవసరమైన ఎకోసిస్టమ్ నిర్మాణానికి నియంత్రిత చట్రాలు, డిజిటల్, ఫిజికల్, ఎడ్యుకేషనల్ మౌలిక సదుపాయాలను ప్రభుత్వాలు కల్పించడం తప్పనిసరి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు స్థిరమైన ఆవిష్కరణల పెరుగుదలకు అవసరమైన నైపుణ్యాలతో వర్క్ ఫోర్స్ ను సన్నద్ధం చేసే విద్య, శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించడంపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.




## ఎపిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటరు ఏర్పాటు చేయండి

- ఐబిఎం చైర్మన్, సిఇఓ అర్వింద్ కృష్ణతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భేటీ

విజయవాడ, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: దావోస్ పర్యటనల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి పలువురు పెట్టుబడుదారులతో సమావేశాల్లో బీజీబీజీగా ఉంటున్నారు.ఈ క్రమంలో వారు ఐబీఎం చైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు.దేశంలో అత్యుత్తమ స్థాయిలో అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి నారా లోకేష్ ఐబీఎం సీఈవోకు వివరించారు. అక్కడ క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని సీఎం చంద్రబాబు కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎంను ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కోరారు. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు ఐబీఎం సీఈవో అర్వింద్ కృష్ణ వారికి తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. ఏపీ పెట్టుబడులకు అత్యంత ప్రాధాన్యతతో పాటు, భద్రత కల్పిస్తుందని ఐబిఎంకు సీఎం చంద్రబాబు వివరించారు. ఐబిఎంతో పలు సాంకేతికంశాలపైన సీఎం చంద్రబాబు, నారా లోకేష్ చర్చించారు. ఏపీలో ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోందో నేర్చుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రస్తుతం అంతా గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉందని వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 2047 నాటికి అగ్రస్థానానికి చేరుతుందని సీఎం పేర్కొన్నారు.

## యువత కొత్త ఆలోచనలతో వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చాలి

### ఎన్.జి. రంగా వర్శిటీ ఉపకులపతి శారదా జయలక్ష్మి

తిరుపతి విద్య,జనవరి 20 ప్రభాత వార్త: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్శిటీ లో పోషణ ఇంక్యుబేటర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, తిరుపతిలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు మద్దతుగా వ్యవసాయ అంకుర సంస్థలకు గ్రాంట్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా 7వ బ్యాచ్కు (ప్రీ సీడ్ కేటగిరీ) ఒకే విడతలో మొత్తం గ్రాంట్, 5వ బ్యాచ్‌కు (సీడ్ కేటగిరీ) రెండవ విడత గ్రాంట్ అందజేశారు. మొత్తం 11 స్టార్టప్‌లకు రూ.55 లక్షలు గ్రాంటును అందజేసారు. 7వ బ్యాచ్ ప్రీసీడ్ స్టార్టప్‌లతో పోషణ ఇంక్యుబేటర్ పరస్పర అవగాహన ఒప్పందాలకి సంతకాలు, 5వ కోహార్ట్ సీడ్ స్టేజ్ ఇంక్యుబేటీలతో అనుబంధ అవగాహన ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ వర్శిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి. శివనారాయణ, పి.జి. డీన్, డా. ఏ.వి. రమణ, సహా వ్యవసాయ పరిశోధన సంచాలకులు డా.ఎం.జాన్సన్, ఆర్ఏఆర్ఎస్ సహాయ సంచాలకులు డాక్టర్ వి. సుమతి, పోషణ ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ కదిరి మోహన్, ఆర్ఏఆర్ఎస్ వివిధ విభాగాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. డాక్టర్ శారదా జయలక్ష్మి దేవి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పోషణ ఇంక్యుబేటర్ రాష్ట్రంలో అగ్రగామిగా నిలుస్తోంది. యువత కొత్త ఆలోచనలతో వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చేలా ప్రయత్నించాలి. ఈ గ్రాంట్‌లను అందజేయడం విశ్వవిద్యాలయానికి గర్వకారణం అని అన్నారు.డాక్టర్ వి. సుమతి మాట్లాడుతూ, ఈ గ్రాంట్లు వ్యవసాయ అంకుర సంస్థలు ముందుకు సాగేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంచడం ద్వారా రైతులకు మేలు కలిగించే ఆవిష్కరణలను ప్రోత్సహించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంక్యుబేటర్‌కు చెందిన వివిధ బ్యాచ్ల 11 స్టార్టప్ స్థాపకులు పాల్గొని, తమ ఆవిష్కరణలు, అభివృద్ధికి గ్రాంట్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ నిధులతో వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకురావడమే తమ లక్ష్యమని స్టార్టప్‌లు స్పష్టం చేశారు.

## మళ్లీ ఎర్రచందనం స్మగ్లింగ్



ఉదయగిరి (నెల్లూరు), జనవరి 20, ప్రభాతవార్త: ఎర్ర చందనం స్మగ్లర్ల నిలయమైన ఉదయగిరి అడవి ప్రాంతం కొంత కాలంగా స్తబ్దుగా ఉండిపోయింది. అధికారుల చొరువ స్థానికులు సహకరించకపోవడం లాంటి కారణాలతో పూర్తి స్థాయిలో స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట పడి ఉంది. కానీ ఆదివారం జరిగిన సంఘటనతో ప్రశాంతమైన ఉదయగిరి అడవుల్లో మళ్లీ ఎర్ర చందనం స్మగ్లింగ్‌కు స్మగ్లర్లు శ్రీకారం చుట్టినట్లు స్పష్టంగా తెలుస్తోంది. వెలిగొండ నల్లమల అడవుల్లో అంతర్భాగంగా ఉన్న ఉదయగిరి అటవీ రేంజ్ లో విరివిగా ఎర్ర చందనం చెట్లు ఉన్నాయి. అయితే ఆ సంపదను ఎలాగైనా తరలించుకు వెళ్దామని పక్కాగా ప్రణాళిక సిద్ధం చేసిన స్మగ్లర్లు గ్రామస్తుల చేతికి అడ్డంగా దొరికారు. కాశీ నాయన ఆరాధన ఉత్సవాలు జరుగుతున్న క్రమంలో ఆ హడావుడిలో సంపదను తరలించుకు వెళ్దాం అన్న వారి ప్రణాళిక బెడిసి కొట్టింది. గొర్రెల దొంగలుగా భావించిన గ్రామస్తులు లారీని అడ్డగించి తనిఖీ చేయడంతో ఎర్ర చందనం దుందులు బయటపడ్డాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే లోపు ఎర్ర చందనం దొంగలు అడవుల్లోకి పారిపోవడం విశేషం. ఆర్లపడియ బీటులో ఉన్న అటవీ శాఖ అధికారుల నిద్రావస్థకు ఈ సంఘటన అద్దం పడుతుందని, పరిసర గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ సంఘటనపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి ఉదయగిరి రేంజ్ పరిధిలో ఉన్న అటవీ శాఖ సిబ్బందిపై నిఘా ఏర్పాటు చేయాలని సరిగ్గా డ్యూటీలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సమూల మార్పులతో రీ సర్వే 2.0



- ఇప్పటికి 2,097 గ్రామాల్లో పూర్తి
- రీ సర్వే సమయం 143రోజులకు పెంపు
- రీసర్వే 1.0 అంతా తప్పల తడకే

సచివాలయం, జనవరి 20 ప్రభాతవార్త: రైతుల భూమి హక్కులను డిజిటలీకరణ చేస్తూ భవిష్యత్తులో ఎలాంటి భూ ఆక్రమాలకు తావు లేకుండా పటిష్టమైన టెక్నాలజీతో కూటమి ప్రభుత్వం రీ సర్వే 2.0ను నిర్వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వేను నిర్వహిస్తుంది. రీ సర్వే 2.0లో కూటమి ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తుందంటా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకొంది.రీ సర్వే 2.0లో బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా రికార్డులను ట్యాంపరింగ్ చేయడానికి ఏమాత్రం అవకాశం లేకుండా చేస్తుంది. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే 1.0లో జరిగిన తప్పులకు అస్కారం లేకుండా కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు దశల్లో 2,097గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసింది. 4వ దశలో మరో 1,613గ్రామాల్లో రీ సర్వే 2.0 నిర్వహిస్తుంది.

### గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు

గత ప్రభుత్వం డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలు (ఓఆర్ఐ) ఆధారంగా రీ సర్వే చేసింది. అయితే సరైన సంఖ్యలో రోవర్లను ఉపయోగించక పోవడంతో చాలా చోట్ల ప్రైవేట్ భూముల విస్తీర్ణంలో తేడాలు వచ్చాయి. దీనికి తోడు రీసర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూటింగ్(భూమిపై సర్వే) నిర్వహించే ముందు, నిర్వహించిన తర్వాత భూ యజమానులకు సరైన సమాచారం ఇవ్వలేదు. రీ సర్వే కాలం మొత్తాన్ని కేవలం 90రోజుల్లోనే పూర్తి చేశారు. రీ సర్వే చేసే సమయంలో భూప యజమానులు లేకపోవడం, వారి భూమి హద్దులు స్పష్టంగా చెప్పేవారు లేకపోవడంతో అధిక సంఖ్యలో జాయింట్ ఎల్పీనెంబర్లు, జాయింట్ ఎల్పీఎం (ల్యాండ్ ఫార్సిల్ మ్యాప్)లు ఏర్పాడ్డాయి. దీంతో రీ సర్వే 1.0 పట్ల రైతలు ఆందోళన చెందారు. దీంతో కూటమి ప్రభుత్వానికి రీ సర్వే 1.0పై దాదాపు 7.5లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయి.

### స్టాటిక్‌గా క్యూఆర్ కోడ్

గత ప్రభుత్వం రీ సర్వేను తప్పుల తడకగా నిర్వహించడమే కాక రీ సర్వే అనంతరం రైతులకు పంపిణీ చేయాల్సిన భూమి హక్కు పత్రాలపైన జగన్ బొమ్మ ముద్రించింది. ఇది రైతుల్లో మరింత ఆందోళన పెంచింది.దీనితోపాటు భూమి హక్కు పత్రాల్లోనూ అనేక తప్పులను కూడా ప్రచురించారు. భూమిహక్కు పత్రాలపై తాము కూడా క్యూఆర్ కోడ్ ప్రచురించామని జగన్‌రెడ్డి గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ గత ప్రభుత్వం క్యూఆర్‌కోడ్ స్టాటిక్‌గా ఉంటుంది. అంటే క్యూఆర్ కోడ్ ముద్రించే నాటికి ఉన్న సమాచారం మాత్రమే ఆ క్యూఆర్ కోడ్‌లో ఉంటుంది. ఆ తర్వాత జరిగే మ్యూటేషన్ వివరాలు గానీ, సబ్ డివిజన్ వివరాలు కానీ ఆ క్యూర్‌కోడ్‌లో ఉండవు, అంతేకాక ఆ క్యూఆర్‌కోడ్ లో నావిగేషన్ సిస్టమ్ కూడా లేదు.

### జగన్‌రెడ్డి గొప్పల తిప్పలు : మంత్రి అనగాని

5ఏళ్ళ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశనం చేసిన జగన్‌రెడ్డికి ప్రస్తుతం ఉనికి సమస్య వెంటాడుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనిని తన గొప్పగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. రీసర్వే విషయంలో తనదే మొత్తం క్రెడిట్ అంటూ కలరింగ్ ఇస్తూ అభాసుపాలవుతున్నారు. అతని హాయాంలో జరిగిన రీ సర్వేలో ఎన్ని తప్పులు జరిగాయో ప్రజలందరికీ తెలుసు, గత ప్రభుత్వ విధానానికి, మా ప్రభుత్వ రీ సర్వేకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. రైతుల, భూ యజమానల సంక్షేమం కోరి మేం రీ సర్వే 2.0 నిర్వహిస్తున్నాం. కానీ జగన్‌రెడ్డి ప్రజల ఆస్తులను కబళించేందుకు రీ సర్వేను ఆయుధంగా చేసుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం రీ సర్వే 1.0లో తప్పులన్నీ సరిదిద్ది రైతులకు, భూ యజమానులకు అండగా నిలబడిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.




## హెచ్‌ఐవి ఉన్నవారిపై వివక్ష నేరం

- గోప్యత హక్కు తప్పనిసరి
- ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్‌పర్సన్ తోట త్రిమూర్తులు

తిరుపతి కలెక్టరేట్, జనవరి, 20 ప్రభాతవార్త: ప్రజారోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్‌పర్సన్ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన జీవోలు 85, 127, 311 అమలుపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, అసిస్టెంట్ సెక్రటరీ, కమిటీ ఇంచార్జ్ విశ్వనాథం, అప్సక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠ రెడ్డి సంబంధిత అధికారులతో కలసి ప్రభుత్వ ఉత్తర్వుల ఉద్దేశ్యాలు, అమలు విధానం, ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. హెచ్‌ఐవితో జీవిస్తున్న వ్యక్తుల పట్ల ఆరోగ్య సంరక్షణ, నివాసం (గృహం), ఉపాధి, విద్య మరియు బీమా రంగాల్లో వివక్ష చూపించడం చట్టరీత్యా నేరమని సంబంధిత అధికారులు తెలిపారు. ఇటువంటి వివక్షకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ శాసనసభ్యులు పీలేరు, సింగనమల, నగిరి, సత్తెనపల్లి, కావలి కిషోర్‌కుమార్ రెడ్డి, శ్రావణి గాలి భానుప్రకాష్, కన్నా లక్ష్మీనారాయణ, వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డిఎంఈ రఘునందన్, డిపిహెచ్ అండ్ ఎఫ్ డబ్ల్యు డా పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, డిఎం అండ్ హెచ్‌వో బాలకృష్ణ నాయక్ స్విమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, డాక్టర్ శైలజ, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉష కళావత్, రిజిస్టర్ అపర్ణ, డిప్యూటీ రిజిస్టర్ రెడ్డి, డిసిహెచ్‌ఎస్ ఆనందమూర్తి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఆర్ కాల్స్ వల్ల ఉద్యోగుల మనోభావాలకు భంగం

విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్త: ఐవిఆర్ఎస్ కాల్స్ పేరుతో వీఆర్వోలపై, ఇతర అధికారులపై చేస్తున్న ఐవిఆర్ కాల్స్ వల్ల ఉద్యోగుల మనోభావలకు భంగం కలుగు తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌లో వస్తున్న రిపోర్టులు వాస్తవాలు కాదని, కావాలని తప్పుడు రిపోర్టులు చూపించి రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని కొంతమంది అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారని భూపతి రాజు రవీంద్ర రాజు స్పష్టం చేశారు. కావాలని కొంతమంది అధికారులు ఐవిఆర్ఎస్ కాల్స్ పేరుతో మెమోలు, షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఎవరైనా తప్పు చేస్తే అది రుజువుతే చర్యలు తీసుకుంటే మేం కూడా హర్షిస్తాం. ఈ ఐవిఆర్ఎస్ కాల్స్ పై ఎక్కడైనా, ఎప్పుడైనా అధికారులు వద్ద బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.
ఈ నెల 2 నుండి రీసర్వే జరిగిన గ్రామలలో నిజాయితీగా పనిచేసిన కూడా తప్పుడు ప్రచారంతో ఐవీఆర్ఎస్ కాల్స్ పేరుతో వీఆర్వోల మనోభావాలను దెబ్బతీసే విధంగా అధికారులు వీఆర్వోలపై దుష్ప్రచారం చేస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా వర్క్ టు రూల్ పాటించాలని ఈనెల 12వ తేదీన రాష్ట్ర సీసీఎల్ఏ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న రెవిన్యూ ఉద్యోగులందరూ కలిసి త్వరలోనే రెవిన్యూ జేఏసీ ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు తెలియజేశారు.

21-1Pg5.qxd:21-1Pg5.qxd 1/1/02 6:36 AM Page 1



# రాజకీయం అంటే అధికారం కాదు.. బాధ్యత



- సాధారణ కార్యకర్తల మద్దతుతో అధ్యక్షుడినయ్యా
- బిజెపి కొత్త జాతీయ సారథి నితిన్ నబీన్ వెల్లడి
- సంప్రదాయాలను గౌరవించని పార్టీలకు రాజకీయాల్లో చోటులేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జనవరి 20:** బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ అధికారికంగా మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. ఈ రోజు తనకు ఒక సంకల్ప దినమని, తాను కేవలం ఒక పదవిని కాదు, బాధ్యతను కూడా స్వీకరిస్తున్నానని అన్నారు. "రాజకీయం అంటే అధికారం కాదు, అది ఒక ఆధ్యాత్మిక సాధన. అది భోగభాగ్యాలు కాదు, త్యాగం. అది విలాసం, సౌకర్యం కాదు, అది నిరాడంబరత. రాజకీయం అంటే అధికార స్థానం కాదు, అది బాధ్యత," అని నబిన్ అన్నారు. పార్టీ కార్యకర్తలకు, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సాధారణ కార్యకర్తల మద్దతు వల్లే తాను పార్టీలో అత్యున్నత సంస్థాగత స్థానానికి చేరుకోగలిగానని నబిన్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. జాతీయ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత నుండి బిజెపి కార్యకర్తలు నిరంతరం స్ఫూర్తి పొందుతున్నారని అన్నారు. గుజరాత్‌లోని ఆనంద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రితో తన తొలి పరిచయాలను గుర్తుచేసుకుంటూ, ప్రజలతో భావోద్వేగంగా మమేకమైనప్పుడే నిజమైన నాయకత్వం వస్తుందని తాను నేర్చుకున్నానని నబిన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం అనే కలను ఈ రోజు 140 కోట్ల మంది పౌరులు పంచుకుంటున్నారని, ఆ దార్శనికతను అందించినందుకు ప్రధానమంత్రికి ఘనత దక్కుతుందని ఆయన అన్నారు. జెపి నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు బిజెపి జాతీయ అధ్యక్షులుగా సంవత్సరాలుగా పార్టీ సంస్థను బలోపేతం చేయడంలో వారి పాత్రను ఆయన గుర్తించారు. పార్టీ సైద్ధాంతిక విధానాన్ని ప్రస్తావిస్తూ, "దేశమే ప్రథమం, పార్టీ తదుపరి, స్వప్రయోజనం చివరిది" అనే సూత్రంతో పనిచేస్తుందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు వంటి ప్రధాన జాతీయ నిర్ణయాలను కూడా ఆయన ప్రస్తావిస్తూ, అది జమ్మూ కాశ్మీర్‌లోని పరిస్థితిని మార్చివేసిందని అన్నారు. తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరిలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తుందని నబిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల కఠోర శ్రమ, అంకితభావం ఈ ఐదు రాష్ట్రాల్లో విజయాన్ని అందిస్తాయని ఆయన అన్నారు. సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాలలో జోక్యం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి సంప్రదాయాలను వ్యతిరేకించే శక్తులకు భారత రాజకీయాలలో చోటు ఉండకూడదని నొక్కి చెప్పారు.

**బిజెపి కొత్త చీఫ్‌కు జెడ్‌కేటగిరీ భద్రత**

బిజెపి నూతన జాతీయాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్‌కు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రతను కల్పించింది. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. దీం ఇకపై సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) కమాండోలు నితిన్ నబిన్‌కు రక్షణ కవచంగా వ్యవహరించనున్నారు. ఈ ఆదేశాల ప్రకారం... నితిన్ నబిన్ దేశవ్యాప్తంగా పర్యటించేటప్పుడు, బహిరంగ సభల్లో పాల్గొనే సమయంలో, అలాగే ఆయన నివాసం వద్ద సీఆర్పీఎఫ్ దళాలు 24 గంటలూ పహారా కాస్తాయి. సాధారణంగా కీలక రాజకీయ నేతలు, కేంద్ర మంత్రులకు ఇలాంటి ఉన్నతస్థాయి భద్రత కల్పిస్తారు. గతంలో బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన జెపి నడ్డాకు కూడా ఇదే తరహా భద్రతను కొనసాగించారు.



## అట్టహాసంగా కేరళ మహాకుంభ్ ప్రారంభం

**తిరువనంతపురం, జనవరి 20:** కేరళలోని తిరునావాయలో నీల నది తీరంలో కేరళ కుంభ మేళాగా పిలిచే మహా మాఘ మహోత్సవం ప్రారంభమైంది. ఈ మహోత్సవాన్ని రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ధర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ సనాతన సంప్రదాయాన్ని, హిందూ ఆచారాలను ప్రశంసించారు. సనాతన సంప్రదాయాన్ని పాటించడం అంటే మరెవరికో వ్యతిరేకం కాదని ఆయన అన్నారు. భారతదేశం అందరినీ తనలో కలుపుకుని ముందుకు సాగుతుందని అన్నారు. నీల నదిని భరతపూజ నది అని కూడా అంటారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల సమ్మేళనంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ మహా మాఘ మహోత్సవాన్ని సుమారు 270 సంవత్సరాల తర్వాత పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నట్లు సమాచారం. చివరి పూర్తిస్థాయి మహా మాఘ మహోత్సవం 1755లో జరిగిందని రికార్డులు వెల్లడిస్తున్నాయి. మంగళవారం ప్రారంభమైన ఈ మాఘ మహోత్సవం ఫిబ్రవరి 3 వరకు 15 రోజుల పాటు కొనసాగుతుంది. కేరళ, తమిళనాడుతో పాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానమాచరిస్తారు. ఈసారి సుమారు 50 వేల మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. మాఘ మహోత్సవం సందర్భంగా కేరళ ఆర్టీసీ సుమారు 100 బస్సులను ఏర్పాటు చేసింది. ఈ పదిహేను రోజుల పాటు పాండిత్య చర్చలు, కలరిపయట్టు, యోగా, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు.

# భారతీయ ఉద్యోగుల్లో వింత అసంతృప్తి

## 64% మాత్రమే ఉద్యోగంలో సంతృప్తి

**న్యూఢిల్లీ,జనవరి 20:** భారత్‌లోని ఉద్యోగుల్లో ఓ ఆసక్తికరమైన వైరుధ్యం కనిపిస్తోంది. దాదాపు 95 శాతం మంది తమ నైపుణ్యాలపై పూర్తి విశ్వాసంతో ఉన్నప్పటికీ, కేవలం 64 శాతం మంది మాత్రమే తమ ఉద్యోగంతో సంతృప్తిగా ఉన్నట్లు మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా వెల్లడించింది. దేశవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించి మంగళవారం విడుదలచేసింది. నివేదిక ప్రకారం తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించగలమనే నమ్మకం 95 శాతం మందిలో ఉంది. కెరీర్ డెవలప్‌మెంట్ అవకాశాలు ఉన్నాయని 90 శాతం, ప్రమోషన్లు వస్తాయని 84 శాతం, ఏఐ టెక్నాలజీని వాడటంలో నమ్మకంగా ఉన్నామని 90 శాతం మంది తెలిపారు. ఈ ఆత్మవిశ్వాసం వారిలో ఉద్యోగ సంతృప్తిని పెంచడం లేదని నివేదిక స్పష్టం చేసింది. సుమారు 53 శాతం మంది రోజూ తీవ్రమైన లేదా ఒక మోస్తరు ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తేలింది. మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా, మిడిల్ ఈస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గులాటి మాట్లాడుతూ అధిక పనిభారం, ఎక్కువ పని గంటల కారణంగా 75 శాతం మంది బర్న్‌అవుట్‌కు గురవుతున్నారు. చాలామంది కొత్త అవకాశాల కోసం చూస్తున్నప్పటికీ, దాదాపు సగం మంది భద్రత కోసం ఉన్న ఉద్యోగాన్నే అంటిపెట్టుకుని ఉంటున్నారు" అని వివరించారు. బ్లూకాలర్ వర్కర్లలో (68 శాతం) శ్రేయస్సు తక్కువగా ఉండగా, జెన్‌జెడ్ మహిళలు (64 శాతం) అత్యధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వైట్‌కాలర్, సీనియర్ మేనేజర్లు తమ పనిలో సంతృప్తి పొందుతున్నప్పటికీ, వారే అత్యంత ఒత్తిడికి గురవుతున్న గ్రూపులుగా ఉన్నారని తేలింది. రంగాల వారీగా చూస్తే, ఎనర్జీ, యుటిలిటీస్ రంగంలో ఉద్యోగుల శ్రేయస్సు 72 శాతం అత్యల్పంగా ఉంది. హెల్త్‌కేర్ 52 శాతం, ఫైనాన్షియల్స్ 50 శాతం రంగాల వారు ఉద్యోగ భద్రతపై తక్కువ నమ్మకంతో ఉన్నారు. కేవలం నైపుణ్యాలపై విశ్వాసం ఉంటే సరిపోదని, ఉద్యోగులను నిలుపుకోవాలంటే కంపెనీలు స్పష్టమైన కెరీర్ మార్గాలు, మేనేజర్లపై నమ్మకం, ఉద్యోగుల సంక్షేమంపై పెట్టుబడి పెట్టాలని సందీప్ గులాటి సూచించారు.

# కర్ణాటక ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజిపి సస్పెన్షన్



## రాసలీలల అధికారిపై సిఎం సీరియస్

**బెంగళూరు, జనవరి 20:** ఆఫీసు ఛాంబర్‌లోనే పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి, డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీపీ డాక్టర్ కె. రామచంద్రరావును కర్ణాటక ప్రభుత్వం సస్పెండ్ చేసింది. సిబ్బంది, పరిపాలన సంస్కరణల శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రవర్తన ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని, ప్రభుత్వ ఉద్యోగికి తగనిదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా మెలుగుతున్న వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో, పలు న్యూస్ ఛానళ్లలో విస్తృతంగా ప్రసారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన ప్రవర్తన అఖిల భారత సర్వీసుల (ప్రవర్తనా) నిబంధనలు 1968లోని రూల్ 3ను ఉల్లంఘించడమేనని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చాం. అందుకే విచారణ పూర్తయ్యే వరకు ఆయన్ను తక్షణమే సస్పెన్షన్‌లో ఉంచుతున్నామని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. సస్పెన్షన్ కాలంలో ఆయనకు నిబంధనల ప్రకారం జీవనభృతి చెల్లిస్తామని, ప్రభుత్వ అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది. వైరల్ అయిన వీడియో క్లిప్పులలో రామచంద్రరావు తన అధికారిక ఛాంబర్‌లో యూనిఫాంలో ఉండగా మహిళను ముద్దుపెట్టుకోవడం కనిపించింది. మరో వీడియోలో సూట్‌లో ఉండగా, జాతీయ జెండా, పోలీస్ శాఖ చిహ్నం ముందు అదే తరహా ప్రవర్తన కనబరిచారు. ఈ వివాదంపై రామచంద్రరావు స్పందిస్తూ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. అవన్నీ మార్ఫింగ్ చేసిన వీడియోలని, అలాంటి సంఘటన ఏదీ జరగలేదని తెలిపారు. ఈ విషయంపై తన న్యాయవాదితో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటానని చెప్పారు. వివరణ ఇచ్చేందుకు ఆయన హోంమంత్రి జి. పరమేశ్వర కార్యాలయానికి వెళ్లగా, ఆయన్ను కలిసేందుకు మంత్రి నిరాకరించినట్లు సమాచారం. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హోం శాఖ నుంచి నివేదిక కోరారు.

## 3 కిలోల వెండి శుభలేఖ



### కూతురి పెళ్లి చిరస్మరణీయం చేసిన తండ్రి

**జైపూర్, జనవరి 20:** కూతురి పెళ్లిని చిరస్మరణీయం చేయాలని ఓ తండ్రి చూపిన ప్రేమ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. జైపూర్‌కు చెందిన శివ్ జోహ్రి, తన కుమార్తె శ్రుతి జోహ్రి వివాహానికి ఏకంగా 3 కిలోల స్వచ్ఛమైన వెండితో ఓ అద్భుతమైన శుభలేఖను తయారు చేశారు. దీని విలువ సుమారు రూ. 25 లక్షలు. ఒక్క మేకు లేదా స్క్రూ కూడా వాడకుండా 128 వెండి ముక్కలతో ఈ పత్రికను రూపొందించారు.ఈ వెండి పత్రికపై 65 మంది దేవతామూర్తులను అత్యంత సుందరంగా చెక్కారు. పైన వినాయకుడి విగ్రహంతో పాటు "శ్రీ గణేశాయ నమః" అని రాసి ఉంది. గణేశుడికి కుడివైపు పార్వతీదేవి, ఎడమవైపు పరమశివుడు కొలువై ఉండగా, వారి కింద లక్ష్మీదేవి, విష్ణుమూర్తి విగ్రహాలు ఉన్నాయి. శ్రీకృష్ణుడి జీవిత ఘట్టాలు, విష్ణువు దశావతారాలు, అష్టలక్ష్మి స్వరూపాలు, సూర్యభగవానుడు, వేంకటేశ్వరస్వామి వంటి అనేక దైవ స్వరూపాలు ఈ పత్రికపై దర్శనమిస్తాయి. ఈ పత్రికను తానే స్వయంగా ఏడాది పాటు శ్రమించి తయారు చేశానని తండ్రి శివ్ జోహ్రి తెలిపారు. నా కుమార్తె పెళ్లికి బంధువులనే కాదు, దేవతలందరినీ కూడా ఆహ్వానించాలనుకున్నాను. నా బిడ్డకు తరతరాలు గుర్తుంచుకునేలా ఓ కానుక ఇవ్వాలన్నది నా కోరిక. ఆరు నెలల ఆలోచన తర్వాత ఈ ప్రత్యేకమైన శుభలేఖను తయారు చేయాలని నిర్ణయించుకుని, ఏడాది పాటు పనిచేశానని ఆయన వివరించారు. పత్రిక మధ్యలో వధూవరులు శ్రుతి జోహ్రి, హార్ష్ సోనీ పేర్లను చెక్కారు. వారి పేర్ల చుట్టూ ఏనుగులు పూల వర్షం కురిపిస్తున్నట్టుగా డిజైన్ చేశారు. లోపలి భాగంలో సంప్రదాయ పత్రికల మాదిరిగానే ఇరు కుటుంబాల సభ్యుల పేర్లను కూడా వెండిఅక్షరాల్లోనే ముద్రించారు.

## 'వాలెంటినో' బ్రాండ్ ఫౌండర్ వాలెంటినో గురవాని కన్నుమూత



**రోమ్, జనవరి 20:** ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్, వాలెంటినో బ్రాండ్ వ్యవస్థాపకుడు వాలెంటినో గరవాని (93) కన్నుమూశారు. రోమ్‌లోని తన నివాసంలో ఆయన ప్రశాంతంగా తుదిశ్వాస విడిచినట్లు ఆయన ఫౌండేషన్ అధికారికంగా ప్రకటించింది. వయోభారంతోనే ఆయన మరణించినట్లు తెలుస్తోంది. వాలెంటినో తన కుటుంబ సభ్యుల సమక్షంలో కన్నుమూసినట్లు ఫౌండాజియోన్ వాలెంటినో గరవాని జియాన్కార్లో గియామెట్టి ఒక ప్రకటనలో తెలిపింది. ఆయన మృతి పట్ల ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. "వాలెంటినో స్టైల్, సౌందర్యానికి తిరుగులేని మాస్టర్. ఇటాలియన్ హై ఫ్యాషన్‌కు శాశ్వత చిహ్నం. ఇటలీ ఒక లెజెండ్‌ను కోల్పోయింది" అని ఆమె నివాళులర్పించారు. 1932లో జన్మించిన వాలెంటినో, 1960లో తన భాగస్వామి జియాన్‌కార్లో గియామెట్టితో కలిసి రోమ్‌లో ఫ్యాషన్ హౌస్‌ను ప్రారంభించారు. దాదాపు 50 ఏళ్ల పాటు ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలిన ఆయన 2008లో రిటైర్ అయ్యారు. ఆయన సృష్టించిన ప్రత్యేకమైన ఎరుపు రంగు వాలెంటినో రెడ్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. జాక్వెలిన్ కెన్నెడీ, ప్రిన్సెస్ డయానా వంటి ఎందరో ప్రముఖులకు ఆయన దుస్తులు డిజైన్ చేశారు. వాలెంటినో అంత్యక్రియలు ఈనెల 23న రోమ్‌లో జరగనున్నాయి. జనవరి 21, 22 తేదీల్లో ప్రజల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని ఫౌండేషన్ కార్యాలయంలో ఉంచుతారు.

# బిజినెస్, టూరిస్టు వీసాలకోసం ఇక 'వీసాబాండ్'

## అమెరికా వెళ్లే వారికి కొత్త నిబంధనలు

**వాషింగ్టన్, జనవరి 20:** అమెరికా వెళ్లాలనుకునే వారికి, ముఖ్యంగా బిజినెస్, లేదా టూరిస్ట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఆ దేశ విదేశాంగ శాఖ వీసాబాండ్ తెచ్చింది. కొన్ని ఎంపిక చేసిన దేశాల పౌరులకు కొత్తగా 'వీసా బాండ్' విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిబంధన కింద, వీసా మంజూరు చేయడానికి ముందు దరఖాస్తుదారులు 5,000 డాలర్ల నుంచి 15,000 డాలర్ల (సుమారు రూ.4.5 లక్షల నుంచి రూ.13.6 లక్షలు) వరకు బాండ్‌ను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా మొత్తం 38 దేశాలను గుర్తించారు. ఈ జాబితాలో అల్జీరియా, అంగోలా, ఆంటిగ్వా అండ్ బార్బుడా, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, నైజీరియా, అల్జీరియా, అంగోలా, క్యూబా, ఉగాండా, వెనిజులా, జాంబియా, జింబాబ్వే, తజికిస్థాన్, టాంజానియా, ఫిజీ వంటి దేశాలు ఉన్నాయి. అయితే, ఈ జాబితాలో భారత్ పేరు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈ నిబంధన కేవలం ఎంపిక చేసిన దేశాల పౌరులకు మాత్రమే వర్తిస్తుంది. వీసా ఇంటర్వ్యూ సమయంలో కాన్సులేట్ అధికారి, దరఖాస్తు దారుడి ప్రొఫైల్‌ను పరిశీలించి బాండ్ అవసరమా లేదా అని నిర్ణయిస్తారు. బాండ్ అవసరమని భావిస్తే 5,000, 10,000, లేదా 15,000 డాలర్లలో ఎంత మొత్తం చెల్లించాలో కూడా వారే నిర్దేశిస్తారు. అలా నిర్దేశించిన తర్వాత, దరఖాస్తు దారులు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీకి చెందిన ఫారం 352 పూర్తి చేసి, యూఎస్ ట్రెజరీ అధికారిక ప్లాట్‌ఫామ్ ద్వారా మాత్రమే బాండ్ మొత్తాన్ని చెల్లించాలి. ఇతర థర్డ్‌పార్టీ వెబ్‌సైట్ల ద్వారా చెల్లింపులు చేయవద్దని, అలాంటి వాటికి తాము బాధ్యత వహించబోమని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కాన్సులర్ అధికారి సూచన లేకుండా బాండ్ చెల్లించినా, మొత్తం తిరిగి రాదు. బాండ్ చెల్లించినా వీసా వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదు.



## గాజా బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరికకు

# మాక్రాన్ తిరస్కృతి

### షాంపేన్‌పై 200% సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరిక

**దావోస్, జనవరి 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. గాజా పునర్నిర్మాణం కోసం తాను ప్రతిపాదించిన శాంతి మండలి బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరేందుకు విముఖత చూపించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వైన్, షాంపేన్ లపై ఏకంగా 200 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. అయితే, టారిఫ్ లు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపులకు తాము లొంగబోమని మాక్రాన్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ తో జరిగిన యుద్ధంలో గాజా పూర్తిగా చితికిపోయిన విషయం తెలిసిందే. యుద్ధం జరుగుతున్న సమయంలోనే గాజా పునర్నిర్మాణ బాధ్యత తమదేనని ట్రంప్ ప్రకటించారు. శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించి ఇజ్రాయెల్ తో యుద్ధం విరమింపజేశారు. గతంలో చెప్పినట్లుగానే గాజా పునర్నిర్మాణం దిశగా ట్రంప్ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే శాంతి మండలి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్ అందులో చేరాలంటూ వివిధ దేశాలకు ఆహ్వానం పలికారు. ఫ్రాన్స్ కు కూడా ఆహ్వానం పలకగా మాక్రాన్ సున్నితంగా తిరస్కరించారు. శాంతి మండలి నిబంధనలు గాజా ప్రాంతానికే పరిమితం కాదని, మండలి పరిధి విస్తృతంగా ఉందని మాక్రాన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి సూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. అందుకే ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు మాక్రాన్ వెల్లడించారు. రష్యా, అర్జెంటీనా, భారత్, పాకిస్థాన్ సహా పలు దేశాలను శాంతి మండలిలో చేర్పించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. దావోస్‌లో జరగనున్న సదస్సులో దీనిపై సంతకాలు చేయించాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈ మండలిలో శాశ్వత సభ్యత్వం ఆశించే దేశాలు కనీసం 1 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చాలని ట్రంప్ నిబంధన పెట్టారు. ఈ నిబంధనను అమెరికా బలవంతపు వసూళ్లుగా ప్రపంచదేశాలు అనుమానిస్తున్నాయి.

## మేనకగాంధీపై సుప్రీంకోర్టు అసహనం!

**న్యూఢిల్లీ, జనవరి 20:** వీధి శునకాల అంశానికి సంబంధించి తాము ఇచ్చిన తీర్పుపై కేంద్ర మాజీ మంత్రి మేనకాగాంధీ చేసిన విమర్శలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ మండిపడింది. అయినప్పటికీ న్యాయస్థానం ఔన్నత్యం దృష్ట్యా ఆమెపై చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంది. వీధి శునకాల అంశంపై న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, సందీప్ మెహతా, ఎన్‌వీ అంజారియాలో కూడిన సుప్రీం ధర్మాసనం మరోసారి మంగళవారం విచారణ జరిపింది. కోర్టు ఆచితూచీ వ్యవహరించాలని మీరు చెబుతారు. అయితే మీ క్లయింట్ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆమెను అడిగారా ఆమె ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతి ఒక్కరిపై వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆ సమయంలో ఆమె తీరు గమనించారా అని మేనకాగాంధీ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ రాజు రామచంద్రన్‌ను సుప్రీం బెంచ్ ప్రశ్నించింది. మేనకాగాంధీ మాజీ మంత్రిగా ఉన్నప్పుడు వీధి కుక్కల సమస్యను నివారించేందుకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరిపారని జస్టిస్ మెహతా ప్రశ్నించారు. శునకాలకు ఆహారం పెట్టేవారని జవాబుదారీ చేయాలని కోర్టు అంత తేలిగ్గా వ్యాఖ్యానించలేదని, సమస్య తీవ్రతను బట్టే వ్యాఖ్యానించిందని అన్నారు. కుక్కకాటు ఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వాలు భారీ పరిహారం చెల్లించాలని, అలాంటి కేసుల్లో శునకాలకు ఆహారం పెట్టేవారిని జవాబుదారీ చేయాలని జనవరి 13న ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొంది.

## సంక్షిప్తంగా..

### తిలకం పెట్టుకు వచ్చాడని హిందూబాలుడిపై వివక్ష



లండన్, జనవరి 20: తిలకం పెట్టుకుని స్కూలుకు వెళ్లిన ఎనిమిదేళ్ల బాలుడికి వింత పరిస్థితి ఎదురైంది. నుదుట తిలకం చూసి ఇదేం ఆచారమంటూ తోటి పిల్లలతో పాటు టీచర్లు కూడా పదేపదే ఆరాతీస్తూ ప్రత్యేకంగా చూడడంతో తీవ్ర భయాందోళనలకు గురయ్యాడు. బాలుడి పరిస్థితి గమనించిన తల్లిదండ్రులు ఆ స్కూలు మానిపించేసి మరో స్కూలులో చేర్పించారు. లండన్ లోని ఓ స్కూలులో ఈ ఘటన చోటుచేసుకుంది. లండన్ లోని హిందూ కుటుంబానికి చెందిన బాలుడు ఇటీవల నుదుట తిలకం పెట్టుకుని స్కూలుకు వెళ్లాడు. తిలకంతో వచ్చిన ఆ బాలుడిని తోటి విద్యార్థులు వింతగా చూశారు. టీచర్లు సైతం ఆశ్చర్యంగా బాలుడి మతవిశ్వాసాల గురించి ఆరాతీశారు.

### అక్షయ్‌కుమార్ భద్రతాసిబ్బంది కారుకు ప్రమాదం!

ముంబయి,జనవరి 20: బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న కారు ముంబైలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. అయితే, ప్రమాద సమయంలో కారులో అక్షయ్ కుమార్ గానీ, ఆయన కుటుంబ సభ్యులు గానీ లేరని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో ఆయన అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ముంబై పోలీసుల కథనం ప్రకారం నగరంలోని జుహూ ప్రాంతంలో ఉదయం 9 గంటల సమయంలో ఈ యాక్సిడెంట్ జరిగింది. అక్షయ్ కుమార్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది కోసం వినియోగించే కారును ఎదురుగా వస్తున్న ఓ ట్రక్కు వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడగా, వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

### మీడియాకు పాకిస్థాన్ ఫోబియా: ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, జనవరి 20:** మీడియాకు పాకిస్థాన్ ఫోబియా ఉందని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాతీవ్ర వ్యాఖ్యలుచేసారు. పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరపాలా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. పొరుగు దేశాలను మార్చలేమని గతంలో మాజీ ప్రధాని వాజపేయి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భారతదేశం కోసం తాము గతంలో బుల్లెట్లను ఎదుర్కొన్నామని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. అవసరమైతే దేశం కోసం మళ్ళీ బుల్లెట్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీలు జమ్ము కశ్మీర్‌లో రాళ్ల దాడులు, ఉగ్రవాదాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని బీజేపీ చేసిన ఆరోపణలను ఫరూక్ అబ్దుల్లా ఖండించారు.

### మ్యూజిక్ ఫెస్టివల్‌లో భారత యువకుడు మృతి

**పుకెట్,జనవరి 20:** థాయ్‌లాండ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పుకెట్‌లో ఓ భారతీయ యువకుడు అనుమానాస్పద రీతిలో మరణించాడు. మృతుడిని 28 ఏళ్ల జైన్ సాక్షమ్‌గా గుర్తించారు. ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌కు హాజరైన తర్వాత ఈ నెల 18న తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అతని శరీరంపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో మృతికి గల కారణాలు అంతుచిక్కడం లేదు. పుకెట్‌లోని చెరంగ్ తలే ప్రాంతంలో జరిగిన ఎలక్ట్రిక్ డైసీ కార్నివాల్ అనే మూడు రోజుల మ్యూజిక్ ఫెస్టివల్‌కు జైన్ సాక్షమ్ హాజరయ్యాడు. కార్యక్రమం ముగిశాక,

సమీపంలోని పార్కింగ్ ప్రదేశానికి వెళ్లి అక్కడ వింతగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఆసుపత్రికి చేరేసరికి అతను షాక్‌లో ఉన్నాడని, కాసేపటికే స్పృహ కోల్పోయాడని వైద్యులు తెలిపారు. చికిత్స అందించే ప్రయత్నం చేసినప్పటికీ, అతను మరణించాడు.

### శబరిమల ఆలయం మూసివేత

**పతనంతిట్ట, జనవరి 20:** కేరళలోని ప్రఖ్యాత శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో రెండు నెలలకు పైగా సాగిన మండల-మకరవిళక్కు వార్షిక తీర్థయాత్ర మంగళవారం ఉదయంతో ముగిసింది. సంప్రదాయబద్ధమైన పూజల అనంతరం ఉదయం 6:45 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు ప్రకటించింది. ఆనవాయితీ ప్రకారం పందలం రాజ కుటుంబ ప్రతినిధి పునర్తం నాళ్ నారాయణ వర్మ చివరి దర్శనం చేసుకున్న తర్వాత ఆలయాన్ని మూసివేశారు. అంతకుముందు ఉదయం 5 గంటలకు గణపతి హోమంతో నిత్య పూజలు ప్రారంభమయ్యాయి. ప్రధాన పూజారి ఈడీ ప్రసాద్ నంబూద్రి, అయ్యప్ప స్వామి విగ్రహానికి విభూతి అభిషేకం నిర్వహించి, రుద్రాక్ష మాలతో అలంకరించారు. అనంతరం పవిత్రమైన హరివరాసనం గానం తర్వాత గర్భగుడి తలుపులను మూసివేశారు.

21-Pg6exHMNWJQE.qxd:21-Pg6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1



# ప్రజావేదిక అర్జీలన్నీ పరిష్కరిస్తాం

● ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి అచ్చెన్నాయుడు

● ప్రజల నుంచి సమస్యల అర్జీల స్వీకరణ



విజయవాడ, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలతో నేరుగా అనుసంధానం అవ్వాలంటే అందుకు ప్రజా వేదిక ద్వారానే సాధ్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వ్యక్తిగత, సామాజిక, పరిపాలనా సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ప్రజా వేదికకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చారు. భూవివాదాలు, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, ఉపాధి, పింఛన్లు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు వంటి అనేక అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీని మంత్రి శ్రద్ధగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా వినడమే ప్రజాస్వామ్య ప్రభుత్వాల ముఖ్య లక్ష్యం. ప్రజల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకొని పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ విధానం అని అన్నారు. ప్రజలు భయపడకుండా, ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. సమర్పించిన అర్జీలన్నింటినీ సంబంధిత శాఖలకు పంపించి దశలవారీగా పరిష్కారం చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతి అర్జీకి న్యాయం జరిగేలా చర్యలు ఉంటాయని మంత్రిగారు భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా జలాలు

● 2029 ఎన్నికలకు ముందే నీళ్లు తరలిస్తాం ● ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, శ్రీనివాసులు



కళ్యాణదుర్గం, జనవరి 20 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి సమీపంలో గత ఏడాది జులై 5న బీటీపీ కాలువ పునఃప్రారంభించి, ఇప్పటి వరకు జరుగుతున్న పనుల పురోగతిని కళ్యాణదుర్గం, రాయదుర్గం ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులు పరిశీలించారు. ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించి, మరింత వేగంగా పనులు జరిగేందుకు ప్రభుత్వం చెల్లించాల్సిన పరిహారాన్ని వీలైనంత త్వరగా ఇచ్చేలా ప్రతిపాదనలు పంపాలని సంబంధిత ఇంజనీయర్లు, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గత ఐదేళ్లు జగన్ రెండు సార్లు రాయదుర్గం, కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవాలకు వచ్చి రెండు నెలల్లో రైతులకు పరిహారం అందిస్తామని, మరోసారి వెళ్లిన వెంటనే భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇస్తానని మాట ఇచ్చి మడమ తిప్పాడన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన ఉషాశ్రీ చరణ్ భూదందాలు, కబ్జాలు, అక్రమ సంపాదనపైనే దృష్టి పెట్టి బీటీపీ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేసిందన్నారు. తాము చేస్తున్న పనులను చూసి రైతులు స్వచ్ఛందంగా భూముల్లో కాలువ తవ్వేందుకు అంగీకరిస్తున్నారంటే, ఈ ప్రాంతానికి నీటి ప్రాధాన్యత ఎంతుందో అర్థం చేసుకుని, ముఖ్యమంత్రి దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లి పనులు ప్రారంభించామన్నారు. కృష్ణా జలాలు వస్తే రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాలు పూర్తి స్థాయిలో హార్టికల్చర్ హబ్‌గా తయారై దేశంలోనే అత్యంత నాణ్యమైన పంట ఉత్పత్తులు పండిస్తారని అన్నారు. కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రెండు మండలాల్లో ఉన్న 22 వేల ఎకరాలకు సాగునీరు అందుతాయని, అంతే కాకుండా బోరు బావులు రీచార్జ్ అయి రైతులు పంటలు పండించుకుని వలసల నుండి రైతులు విముక్తి పొందుతారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా 2029లోగా కృష్ణా జలాలతో బిటిపితో పాటు కళ్యాణదుర్గం 114 చెరువులను సాగునీటితో నింపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 23నుంచి శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా



కడప, జనవరి 20 ప్రభాతవార్త: జనవరి 23, 24, 25 తేదీలలో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా" కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం వైయస్ ఆర్ కడప జిల్లా సికె దిన్నె మండలం కొప్పర్తి పారిశ్రామికవాడలో నిర్వ హించే ఇస్తేమా కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్ల పై మంత్రులు ఎస్.సవిత, ఎన్.ఎం.డి ఫరూక్, రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణచైతన్య రెడ్డితో కలిసి అధికారులు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత మాట్లాడుతూ మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమంను మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగగా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్రా, తెలంగాణ నుండి కూడా ముస్లిం సోదరులు రావడం జరుగుతుందనన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలనన్నారు. ఈ సమీక్షలో డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడు, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపిఐఐసి జెడ్ఎం శ్రీనివాసమూర్తి, డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీ డిసిఎల్ ఎస్ఈ రమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఆర్అండ్‌బి ఎస్ఈ చంద్ర శేఖర్, నాయకులు బిటెక్ రవి, అమీర్‌బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ

విజయవాడ, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: కార్మిక వర్గాలకు చంద్రబాబు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ప్రజావ్యతిరేక పాలన ఇక ఎంతో కాలం అధికారంలో కొనసాగదన్నారు. అధికారంలోకి రావడానికి చంద్రబాబు చేసిన కుట్రలను ఒక్కొక్కటి ప్రజలకు అర్థమవుతున్నా యన్నారు. త్వరలో చంద్రబాబు ప్రభుత్వ అక్రమాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు జి.మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డిపి.వెంకటరమణ, ఏపీఎస్పీడీసీఎల్ అధ్యక్షుడు ఎన్‌వి. సుధాకర్ రెడ్డి, ఏపీసీపీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, సోమశేఖర్ రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఏవి.సత్యనారాయణ, లక్ష్మీ మరావు, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహారాన్ని అందించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



విజయవాడ, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఆర్‌టిజిఎస్‌పై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో గతం కంటే పరిస్థితులు మెరుగయ్యాయని, అయితే మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందించడంతోపాటు పారిశుద్ధ్యం, తాగునీటి వసతులు మరింత మెరుగుపడాలన్నారు. ప్రజల సంతృప్తస్థాయి ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు అమలును పర్యవేక్షి ంచాలని సూచించారు. అన్న క్యాంటీన్లపై సంతృప్తి స్థాయి మెరుగ్గా ఉందని చెప్పారు. మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాల్లో దీనికోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ అధికారులను ఆదేశించారు. ఆర్‌టిజిఎస్ కార్యకలాపాల ప్రగతిపైన ఆయన సమీక్ష నిర్వహించారు. సర్వైలెన్స్ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ కార్యదర్శి వినరుచంద్, బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారా యణ, సమాచారశాఖ డైరెక్టర్ విశ్వనాథన్, ఆర్‌టిజిఎస్ సిఇఒ ప్రఖర్‌జైన్, సంయుక్త కార్యదర్శి మలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ నృత్య ప్రదర్శనలపై చర్యలు తీసుకోవాలి

విజయవాడ, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: సంక్రాంతి పండగ సంస్కృతిని అసభ్య నృత్య ప్రదర్శనలు, కోట్ల రూపాయల కోడి పందేలతో దిగజార్చారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆరోపించింది. కొత్త పంటలు, బంధువులతో గ్రామాలు కళకళలాడాల్సింది పోయి మహిళలను ఘోరంగా అవమానించే నృత్య ప్రదర్శనలు ఈ ఏడాది విస్తృతమవడంపై ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, సావిత్రి సంయుక్త ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. అసభ్య నృత్య ప్రదర్శనల కోసం ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసుకుని వేల సంఖ్యలో యువకులు అక్కడ పోగవుతుంటే పోలీసులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం ఇంత నిస్తేజంగా మారడంపై ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులను ఆయా పార్టీల నుంచి వెంటనే బహిష్కరించాలని కోరారు. నిత్యం సనాతన ధర్మం గురించి మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ సంఘటన పట్ల ఎందుకు స్పందించలేదన్నారు. పండగల సందర్భంగా నీచమైన ప్రదర్శనలు జరగడం ఏ ధర్మమో ఆయన చెప్పాలన్నారు. భారతీయ సంస్కృతి గురించి మాట్లాడే బిజెపి నాయకులు, మంత్రులు ఇప్పుడు ఏమయ్యారన్నారు. మహిళలపై నీచంగా ప్రవర్తించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంపై కలిసొచ్చే మహిళా, యువజన, విద్యార్థి సంఘాలను కలుపుకుని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# యూరియా విచక్షణారహితంగా వాడితే దుష్పరిణామాలు



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి శారద జయలక్ష్మీదేవి

సచివాలయం, జనవరి 20 ప్రభాతవార్త: వ్యవసాయంలో యూరియాను అధిక మోతాదులో విచక్షణారహితంగా వాడడం వల్ల అనేక దుష్పరిణామాలు ఏర్పడతాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి తెలిపారు. యూరియాను శాస్త్రీయ నిష్పత్తి (4:2:1)కి బదులుగా రైతులు విపరీతంగా (7:2:9:1) వాడుతున్నారన్నారు. దీనివల్ల నేల నిస్సారం కావడం, తెగుళ్ళు పెరగడం, పెట్టుబడి ఖర్చు పెరగడం, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడతాయన్నారు. ప్రభుత్వం శాస్త్రవేత్తలు సూచించిన కొన్ని ఆధునిక పద్ధతుల ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చున్నారు. దీనిలో భాగంగా 500ఎమ్ఎల్ బాటిల్ నానో యూరియా 45కిలోల బస్తా యూరియాతో సమానమన్నారు. భూసార పరీక్షల ద్వారా 20శాతం వరకు యూరియా వాడకాన్ని తగ్గించవచ్చున్నారు. వేప పూత పూసిన యూరియా (నీమ్ కోటెడ్ యూరియా) వాడకం వల్ల నత్రజనిని మొక్కలకు ఎక్కువ కాలం అందుబాటులో ఉంచుతుందన్నారు. యూరియా అనేది పంటకు మందు లాంటిదని, మోతాదు మించితే విషంగా మారుతుందన్నారు. సుస్థిర, లాభదాయక వ్యవసాయం కోసం శాస్త్రీయ పద్ధతులు పాటించాలని ఉప కులపతి డాక్టర్ శారదా జయలక్ష్మీ దేవి తెలిపారు.

# ఉండిలో జంట హత్యలు?

● రైల్వే స్టేషన్ సమీపంలో పురుషుని మృతదేహం

● ఇంట్లో మంచానికి కట్టేసి ఉన్న మహిళ మృతదేహం

● కేసు నమోదు, డిఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు





ఉండి, జనవరి 20 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉండిలోని స్థానిక నిమ్మన్నపేటలో గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్న జంట సోమవారం హత్యకు గురయ్యారు. ఉండి రైల్వే స్టేషన్ సమీపంలో పంట పొలాల్లోని పురుషుని మృతదేహం గుర్తించిన పోలీసులు మృతుడు కాపురం ఉంటున్న ఇంటిలో మహిళ మృతదేహాన్ని గుర్తించారు. ఉండిలో కలకలం రేపిన ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు, అందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాలకోడేరు మండలం గుత్తుల వారి పాలెం కు చెందిన దొంగ సుబ్బారావుకు (47) అదే ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి మ్మతో గత కొంతకాలంగా వివాహే తర సంబంధం ఉంది. గత ఏడాది జూలై నెలలో వీరిద్దరని ఒకే గదిలో గుర్తించిన సుబ్బారావు భార్య వారిని నిలదీసి పెద్దలలో పెట్టారు. దీనిపై పెద్దలు పంచాయితీ పెట్టి వీరిద్దరిని చెట్టుకు కట్టేసి పనిష్మెంట్ ఇచ్చినట్లు పోలీసు విచారణలో తేలింది. అప్పటినుంచి సుబ్బారావు తన భార్య పిల్లలను వదిలి ఉండిలో స్థానిక నిమ్మలపేటలోని ఒక ఇల్లు అద్దెకి తీసుకొని కాపురం ఉంటున్నాడు. ఇదిలా ఉండగా గత ఆదివా రం తాను చర్చికి వెళ్తున్నట్లుగా విజయలక్ష్మి మ్మ తన కుమార్తెకు చెప్పి ఉండిలో సుబ్బారావు ఇంటికి వచ్చే సింది. అయితే తన తల్లి ఎప్పటికీ రాకపోవడంతో విజయలక్ష్మి మ్మ కుమార్తె పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు పెట్టింది. కాగా సోమవారం సుబ్బారావు మృతదేహాన్ని ఉండి రైల్వే స్టేషన్ పక్కన ఉన్న పంట పొలాల్లో గుర్తించిన పోలీసులు సుబ్బారావు మృతదేహం పక్కన పడి ఉన్న మూడు సెల్ ఫోన్లు ఆధారంగానూ అలాగే సుబ్బారావు మొలతాడుకు ఉన్న తాళం చెవి ఆధా రంగా దర్యాప్తు ప్రారంభించారు. సుబ్బారావు మృత దేహం దగ్గర పడి ఉన్న సెల్ ఫోన్ లో ఒకటి విజయ లక్ష్మి మ్మకి చెందినదిగా పోలీసులు గుర్తించారు. విజయ లక్ష్మి మ్మ సెల్ ఫోన్‌ను ఫ్లైట్ మోడ్ నుంచి తీయగా కొద్ది సమయంలోనే విజయలక్ష్మి మ్మ కుమార్తె నుంచి ఫోన్ రింగ్ అయింది. ఆ ఫోను ఆన్సర్ చేసిన పోలీసులకు తాను ఈ ఫోన్ తాలూకా విజయలక్ష్మి మ్మ కుమార్తెనని, విజయలక్ష్మి మ్మ మిస్ అయినట్లు తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని పోలీసులకు సమాచారం ఇచ్చింది. దీంతో పోలీసులు కొత్త కోణంలో విచారణ ప్రారం భించి సుబ్బారావు అద్దికుంటున్న ఇంటిలో పరిశీలిం చగా అక్కడ మంచానికి తాళ్లతో కట్టిపడేసి ఉన్న విజయలక్ష్మి మ్మ మృతదేహం కనిపించింది. దీంతో ఖంగు తినటం పోలీసుల వంతు అయింది. దీనిపై రంగం లోకి దిగిన భీమవరం డిఎస్పి రఘువీర ఆకివీడు సీఐ జగదీశ్వర్ రావు దర్యాప్తు ప్రారంభించారు. హత్య కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు విలేకరులు సమావేశంలో వివరించారు.

### ఇది హత్య... ఆత్మహత్య??

సుబ్బారావు, విజయలక్ష్మి మ్మల మృతదేహాలను పరిశీలిస్తే ఇది హత్య లేక ఆత్మహత్య అని సందిగ్ధత తలెత్తుతుంది. సుబ్బారావు మృతదేహం పక్కన పడి ఉన్న మూడు సెల్ ఫోన్లు, అతని ఒంటిపై ఉన్న గాయాలను పరిశీలిస్తే ఖచ్చితంగా ఎవరైనా అతనిపై దాడి చేసి హత్య చేసి ఉంటారని తెలుస్తుంది. అలాగే ఇంటిలో ఉన్న విజయలక్ష్మి మ్మ మృతదేహానికి కాళ్లు నుంచి నడుముకు మడత పెట్టి మరల మెడకు మేలేసి గట్టిగా కట్టేసి ఉంది. దీనిని పరిశీలిస్తే విజయలక్ష్మి మ్మ సైతం ఎవరైనా హతమార్చారా అని అనుమానం వ్యక్తం అవుతుంది. విజయలక్ష్మి మ్మను హతమార్చి ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు వీలుగా గదిలో పెట్టే తాళం వేసి ఆ తాళాన్ని సుబ్బారావు మొలతాడుకు కట్టేసి ఉంటారని పలువురు అనుమానిస్తున్నారు. అయితే సుబ్బారావు విజయలక్ష్మి మ్మ మృతి కేసును హత్య కేసుగానే నమోదు చేసి దర్యాప్తు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు.

# అమరవీర జవాన్ కార్తీక్ విగ్రహ ఆవిష్కరణ

## - జవాన్ సేవలను కొనియాడిన కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్



బంగారుపాళ్యం, జనవరి 20 ప్రభాతవార్త: దేశ రక్షణలో ప్రాణాలు వదలిన అమరవీరుడు కార్తీక్ యాదవ్ విగ్రహావిష్కరణ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. గత ఏడాది జనవరి 25న నార్త్ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడుల్లో జవాన్ కార్తీక్ యాదవ్ అమరుడయ్యాడు. రాగి మానుపెంట గ్రామంకు చెందిన వరదరాజులు, సెల్వి రెండవ కుమారుడు దేశ సైన్యంలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోయాడు. అతని ప్రాణ త్యాగానికి స్ఫూర్తిగా అమర జవాన్ ట్రస్ట్ కార్తీక్ విగ్రహంను బంగారుపాళ్యంలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహంను కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు ఆవిష్కరించి నివాళి అర్పించారు. అంతకుముందు బంగారుపాళ్యంలో విద్యార్థులు, మాజీ సైనికులు, తెలుగుదేశం నాయకులు, ప్రజలు జాతీయ జెండాలు చేపట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక్ ధైర్య సాహసాలను కొనియాడారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన కార్తీక్ మన మధ్య పుట్టడం గర్వకారణమన్నారు. కార్తీక్ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా వుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కార్తీక్ కుటుంబానికి ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో కార్తీక్ గుడి కట్టుకున్నాడన్నారు. భరతమాత రక్షణ కోసం దేనికైనా సిద్ధం అంటూ పోరాడిన కార్తీక్ వీరమరణం పొందారన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి రాఘవులు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ జయచంద్రనాయుడు, మండల టిడిపి గౌరవ అధ్యక్షులు ప్రకాష్‌నాయుడు, పార్టీ మండల కార్యదర్శి జనార్ధన్‌గౌడు, నాయకులు కోదండయాదవ్, నాగరాజు, లోకనాథనాయుడు, కోకా ప్రకాష్, కమలనాథ రెడ్డి, బాలకృష్ణమనాయుడు, రాధాకృష్ణ, తహసిల్దారు షబ్బీర్ భాషా, సర్పంచ్‌లు తోట శ్రీహరి, ఉమాదేవి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. చివరిగా అమరులైన వీర జవాన్ తల్లిదండ్రులు సెల్వి, దేవరాజులును కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఇతర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఇందులో అమర జవాన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మామిడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.





ఆత్మహత్య చేసుకున్న లావిద్యార్థి భవాని మృతదేహం

# లా విద్యార్థి ఆత్మహత్య

అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం నగరంలోని విజయనగర లా కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న భవాని(22) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నట్లు సమాచారం. రాప్తాడు మండలం గొల్లపల్లికి చెందిన భవానిను అనంతపురంలోని హాస్టల్ వద్ద రెండు రోజుల క్రితమే తండ్రి మల్లికార్జున వదిలి వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అశోక్ నగర్‌లో ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ భవాని కాలేజీకి వెళ్లి వచ్చేది. మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి భోజనం చేసి అనంతరం గదిలోకి వెళ్లినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. భవాని ఎంతసేపటికి గది తలుపులు తీయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే భవాని గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అధిక వడ్డీలకు తల్లి, కొడుకు బలి

## చీరాలలో విషాద ఘటన

చీరాల, జనవరి 20 ప్రభాతవార్త: ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాలనియోజకవర్గంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అధిక వడ్డీలు కట్టలేక ఓ తల్లి, కొడుకు ఆత్మహత్య ప్రయత్నం నియోజకవర్గంలో కలకరం రేపింది. శ్రీనివాసకాలనిలో ఓ కాళీ స్థలంలో తల్లి వేముల సుజాత (55), కుమారుడు సాయి (24)తో కలిసి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు ఇరువురిని హుటాహుటిన చీరాల ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. మైరుగైన వైద్యంకోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాలలోకి వెళితే చీరాల కోట్ల బజారులో నివాసం ఉంటున్న సుజాత భర్త కొంత కాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కొడుకుతో కలిసి సుజాత చీరాల రైల్వే స్టేషన్ వద్ద టిఫిన్ బండి నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. చిరు వ్యాపారంతో జీవనం సాగిస్తున్న వీరికి అప్పటికే ఉన్న అప్పులతో అధిక వడ్డీలు పెరగడంతో అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. భాదితుడు వేముల సాయి మాట్లాడుతూ అప్పుల బాకీలు చెల్లించలేక వడ్డీ వ్యాపారుల ఒత్తిడితోనే తల్లితో కలిసి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లుగా తెలిపారు. అధిక శాతం శరీర భాగాలు కాలిపోవడంతో చికిత్స పొందుతూ తల్లి కొడుకులు మరణించడం జరిగింది. అధిక వడ్డీలు వసూలు చేస్తూ నిండుప్రాణాలను బలికొంటున్న వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

# చిత్తూరు మహిళా పోలీసులు భేష్

● మద్యం మత్తులో పిల్లలను నిర్లక్ష్యం చేసిన తండ్రి

● బాలికను హాస్టల్‌లో చేర్పించి మానవత్వం చాటుకున్న పోలీసులు



హోప్ చిల్డ్రన్ స్కూల్ హాస్టల్‌లో బాలికను అప్పగిస్తున్న చిత్తూరు మహిళా పోలీసులు

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త: మద్యంకు బానిసై కన్న పిల్లలను నిర్లక్ష్యం చేసి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న తండ్రిలో మార్పు కన్పించకపోవడంతో పాఠశాలలో చదువున్న బాలికను హాస్టల్‌లో చేర్పించి చిత్తూరు మహిళా పోలీసు స్టేషన్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. చిత్తూరు రామ్‌నగర్ కాలనీలో నివాసం వుంటున్న రఘునాథ్‌కు ఇద్దరు పిల్లలు. ఇందులో కుమారుడికి 12 సంవత్సరాలు, కుమార్తెకు 10 సంవత్సరాలు. రఘునాథ్ భార్య కువైట్‌లో పని చేస్తూ కుటుంబ ఖర్చుల కోసం ప్రతి నెల డబ్బులు పంపేది. అయితే మద్యంకు బానిసైన రఘునాథ్ ఇంటికి రాకుండా తిరుగుతూ పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వుండేవాడు. ఈ క్రమంలో ఎప్పటిలా ఇంటికి తండ్రి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుమారుడు తండ్రికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రెడ్డప్ప సిబ్బందితో కలిసి రామ్‌నగర్‌కాలనీ చేరుకుని పిల్లల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం తండ్రికి పోలీసులు ఫోన్ చేస్తే ఇప్పుడు వస్తాను! రేపు వస్తాను! అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. కుమారుడు మాత్రం తాత్కాలికంగా ఎదురింట్లో వున్న తల్లి స్నేహితురాలి ఇంట్లో వుంటుండగా పిల్లల భద్రతను దృష్టిలో వుంచుకుని బాలికను ఆమె సమ్మతితో ప్రస్తుతం ఆమె చదువుకుంటున్న యాదమరి మండలం పుల్లయ్యగారిపల్లి గ్రామ సమీపంలో వున్న హోప్ చిల్డ్రన్ స్కూల్ హాస్టల్‌లో చేర్పించి హాస్టల్ యాజమాన్యానికి అప్పగించి చిత్తూరు మహిళా పోలీసు స్టేషన్ పోలీసులు మరోమారు మానవత్వం చాటుకున్నారు.





# దళితులపై దాడి నిందితులను శిక్షించాలి

విజయవాడ. జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: తోట్లవల్లూరులో 11 మంది దళితులపై కిరాతకంగా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విజయవాడ బీసెంట్ రోడ్డులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. పనికోసం తీసుకెళ్లి, దొంగతనం చేశారని, బలవంతంగా నేరాన్ని ఒప్పించేలా దళితులపై దాడి చేసిన వారిపై, హైకోర్ట్ నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు, జూదం, గుండాట వంటి వాటిని నిర్వహించిన నిర్వాహకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

విశాఖపట్నం, జనవరి 20 ప్రభాతవార్త

వన్ టౌన్ ప్రాంతంలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. కన్యకాపమేశ్వరి దేవస్థానం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి కళ్యాణ మండపం మరియు నగరంలో గల వివిధ వైశ్య సంస్థల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ వెంకట కామరాజు మరియు కోశాధికారి డి.వి. బాలాజీ కుమార్ తెలిపారు.

**ఆత్మార్పణ దినం నేపథ్యం ఇది...**

విశ్వగురువుగా విలసిల్లిన మన భారత భూమిపై జన్మించిన ఎందరో ఆదర్శమూర్తుల్లో ఒకరైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి కాముకుడైన విష్ణువర్ధనుని కామతృష్ణను జయించటం కోసం రక్తపాతాన్ని నివారించి ధర్మాన్ని, అహింసను 8వ పేజీలో

## సాగరం నుంచి శిఖరం వరకు.. జనవరి 24 నుంచి

# వైభవంగా 'విశాఖ ఉత్సవ్'

**విశాఖతో పాటు అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోనూ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం -మూడు జిల్లాల వ్యాప్తంగా 20 వేదికల్లో 500కు పైగా ప్రదర్శనలు -రూ.500 కోట్ల ఆర్థికాభివృద్ధి, 3000 మందికి ఉపాధి లక్ష్యం - విశాఖలో ప్రారంభం - అనకాపల్లిలో ముగింపు వేడుకలు -విశాఖ ఉత్సవ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, అనిత, సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర వెల్లడి**




విశాఖపట్నం, జనవరి 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే 'విశాఖ ఉత్సవ్-2026'ను ఈ నెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం విశాఖ కలెక్టరేట్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం అనంతరం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినాలో ఉత్సవాల 'కర్టెన్ రైజర్' (గోడ పత్రికా ఆవిష్కరణ) కార్యక్రమాన్ని మంత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కందుల దుర్గేష్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్?ను విశ్వవ్యాప్తం చేసేలా నిర్వహించే ఈ ఉత్సవాలకు ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని మంత్రులు కోరారు. ఈసారి విశాఖ ఉత్సవ్‌ను కేవలం విశాఖ నగరానికే పరిమితం చేయకుండా, పొరుగున ఉన్న అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోనూ ఏకకాలంలో నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభ వేడుకలు విశాఖపట్నంలో వైభవంగా మొదలవుతాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల ముగింపు సభను అనకాపల్లి జిల్లాలో నిర్వహించనున్నామన్నారు. ఉత్తరాంధ్ర పర్యాటక రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను ప్లాన్ చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు. స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇస్తూనే, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో భద్రత, రవాణా, సౌకర్యాల విషయంలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని 8వ పేజీలో

# విశాఖలో భారీ పెట్టుబడులు!

## కాపులుప్పాడ ఫేజ్ Iలో జీసీసీ పార్కు అభివృద్ధికి ఆర్ఎంజడ్ అంగీకారం : దావోస్‌లో మంత్రి లోకేష్ సమక్షంలో ఆర్ఎంజడ్ ప్రకటన -హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రణాళిక : బ్రూక్ ఫీల్డ్ ఎసెట్ మేనేజ్ మెంట్ ప్రెసిడెంట్‌తో చర్చలు







(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ రోజు దావోస్‌లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేష్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ప్రపంచ స్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో జీసీసీ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్ఎంజడ్ 8వ పేజీలో

# రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక,జనవరి 20,ప్రభాతవార్త

పాత గాజువాక లంక మైదానంలో ఏర్పాటు చేసిన రాజశ్యామల అమ్మవారిని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు మంగళవారం దర్శించుకున్నారు. శ్యామలనందనాథ స్వామీజీ ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్యామలనందనాథ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాజువాక ప్రాంతంలో తొమ్మిది రోజుల పాటు రాజశ్యామల అమ్మవారి మహోత్సవాలు నిర్వహించడం శుభకరమని అన్నారు. ఈ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్యామలనందనాథ చారిటబుల్ ట్రస్ట్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



8లో

# సెల్లార్ ఆక్రమణలపై 'గ్రేటర్' కొరడా

# రహదారి విస్తరణలో ప్రభావితమైన బాధితులకు నష్టపరిహార చెక్కుల పంపిణీ



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీగా బృహత్తర ప్రణాళిక రహదారుల్లో ప్రధానమైన అడవివరం జంక్షన్ నుండి మామిడిలోవ జంక్షన్ (శొంఠ్యాం) వరకు చేపట్టిన రహదారి విస్తరణ ప్రాజెక్టు కారణంగా ప్రభావితమైన కట్టడ యజమాను లకు, హక్కుదారులకు సోమవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో నిర్మాణ పరిహారంను అధికారికంగా పంపిణీ చేశారు. రహదారి విస్తరణ కోసం తమ ఆస్తులలో భాగాన్ని కోల్పోయిన కట్టడముల యజమానులకు నష్ట పరిహార చెక్కులను సంస్థ జాయింట్ కమిషనర్ కె.రమేష్, ప్రధాన ప్రణాళికాధికారిణి శిల్పా చేతుల మీదుగా అందజేశారు. నేరేళ్లవలస - కొత్తవలస -భీమిలి రహదారి విస్తరణలో కట్టడముల కోల్పోయిన యజమానులకు కూడా నష్ట పరిహారం చెల్లించారు. అనంతరం ఈ రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన కట్టడ యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ యొక్క అంగీకరపత్రాలను సత్వరమే అందించాలని, ఈ రహదారి అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని మెట్రోపాలిటన్ కమిషనర్ వి తేజ్ భరత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ అధికారులు కిషోర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేశాఖ సంచలన నిర్ణయం..

## టికెట్ బుకింగ్‌కు కొత్త యాప్

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త

ఇండియన్ రైల్వే మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు ఉపయోగపడేలా రైల్వే టికెట్ల బుకింగ్స్‌లో కొత్త మార్పులు తీసుకొస్తుంది. రైల్వే టికెట్లలో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకోకుండా సామాన్య ప్రజలకు టికెట్లు దొరికేలా నియమ నిబంధనలు మార్చింది. కొంతమంది ఏజెంట్లు రైల్వే టికెట్లు ఓపెన్ అవ్వగానే వెంటనే బుక్ చేస్తున్నారు. దీని వల్ల సామాన్య ప్రజలకు టికెట్లు దొరకడం లేదు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు రైల్వే టికెట్లు బుకింగ్స్‌కు ఆధార్ ఓటీపీని రైల్వేశాఖ తప్పనిసరి చేసింది. దళారులను అరికట్టేందుకు, టికెట్ల బుకింగ్‌లో పారదర్శత తెచ్చేందుకు ఈ రూల్ కొత్తగా ప్రవేశపెట్టింది.

### 300 రైళ్లల్లో లాంచ్

ప్రస్తుతానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 300 రైళ్లల్లో టికెట్ బుకింగ్‌కు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను ప్రవేశపెట్టింది. సోమవారం నుంచి ఈ ఓటీపీ ఆధారిత టికెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. దీంతో ఇక నుంచి ఓటీపీ ధృవీకరణ లేకుండా ఈ రైళ్లల్లో టికెట్ బుక్ చేసుకోలేరు. బుకింగ్ ప్రక్రియ మరింత సురక్షితంగా, పారదర్శకంగా చేసేందుకు రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. దశలవారీగా అన్ని రైళ్లల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. రైల్వే రిజర్వేషన్ టకెట్ కౌంటర్లలో టికెట్ బుక్ చేసుకోవాలన్నా మొబైల్‌కు వచ్చే ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది. రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్లలో టికెట్ బుక్ చేసుకునే సమయంలో 8వ పేజీలో



# మాజీ సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వై.ఎస్.ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాధం



విశాఖపట్నం, ప్రభాతవార్త

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాధం కలిశారు. ఈ సందర్భంగా భోగాపురం వద్ద రూ.4592 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి శంకుస్థాపనతో ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి కృషి చేసి భోగాపురం విమానాశ్రయ కల నెరవేర్చిన సందర్భంగా జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అనంతరం పార్టీ బలోపేతానికి కృషి చేయడంపై చర్చించడం జరిగినది.

# ఘనంగా ఆడారి ఆనంద్ కుమార్ జన్మదినోత్సవం

## ప్రేమ సమాజంలో జన్మదినోత్స వేడుకలు : ఆడారి వెంకట్..






8లో

# ఘనంగా ఆడారి ఆనంద్ కుమార్ జన్మదినోత్సవం

ఎలమంచిలి, జనవరి 20, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు ఆడారి వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి వద్ద గల ప్రేమ సమాజంలోని ఈ వేడుకలను నిర్వహించారు. ప్రేమ సమాజంలోని పిల్లలు సమక్షంలో ఆడారి వెంకట్ కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. అనంతరం ప్రేమ సమాజంలో ఉన్న వృద్ధులకు పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. భోజనం ఏర్పాట్లు కూడా చేసి అనంతరం పండ్లు (బ్రెడ్లు, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో దాడి నాయుడు, దాడి రమేష్, బొడ్డేడ సురేష్, వందారి హరినాథ్, రాయి సతీష్, సింహాద్రి శీను, మల్ల శివ, దొడ్డి వెంకటేష్, బొద్దపు శివ, వేగి వెంకటేష్, కాసిం దేవుళ్ళ సతీష్, సుందరపు బాబ్జి పాల్గొన్నారు.

# రైల్వేశాఖ సంచలన నిర్ణయం..

7వ పేజీ తరువాయి ..

మొబైల్ సెంటర్‌కు వచ్చే ఓటీపీని అందించాల్సి ఉంటుంది. ఈ తర్వాతనే టికెట్లను అందిస్తారు. నకిలీ బుకింగ్‌లు, ఒక వ్యక్తి ఎక్కువ టికెట్లను బుక్ చేసుకోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**త్వరలో అన్ని రైళ్లకు విస్తరణ**

అనధికార ఏజెంట్ల ప్రమేయాన్ని సమర్థవంతంగా అరికట్టడమే కాకుండా ప్రయాణికులకు టికెట్ల జారీని మరింత సౌకర్యవంతం, సురక్షతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. మొదటి దశలో 300 రైళ్లల్లో తీసుకురాగా.. ఇందులో వచ్చే స్పందనను బట్టి అన్ని రైళ్లకు విస్తరించనున్నారు. అలాగే ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో ఆధార్ ధృవీకరణ పూర్తయితేనే టికెట్లు బుక్ చేసుకునేలా కొత్త వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చారు.

# విశాఖలో భారీ పెట్టుబడులు!

7వ పేజీ తరువాయి ..

గ్రూప్ అంగీకరించింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఆర్ఎంజెడ్ ఛైర్మన్ మనోజ్ మెండా ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు, విశాఖపట్నాన్ని నెక్స్ట్ జెన్ మిక్స్‌డ్ యూజ్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఆర్ఎంజెడ్ ఈ పెట్టుబడులు పెట్టనుంది.

**హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రణాళిక**

విశాఖలో దశలవారీగా 1 గిగావాట్ వరకు లక్ష్య సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆర్ఎంజెడ్ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీనికి విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతు ఇస్తుంది. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుంది.

**డేటా సెంటర్ పనులను వేగవంతం చేయాలి**

బ్రూక్ ఫీల్డ్ ఎసెట్ మేనేజ్ మెంట్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, ఇటీవల విశాఖ సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు గిగా వాట్ స్కేల్ క్లీన్ ఎనర్జీ పవర్డ్ డేటా సెంటర్ ప్లాట్ ఫాం పనులను వేగవంతం చేయాలని,. గ్రిడ్ స్కేల్ స్టోరేజీ అవసరాలకు అనుగుణంగా బ్యాటరీ స్టోరేజీ, సోలార్ సెల్, మాడ్యుల్ తయారీ సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

# ఏపీ సి సి స్పోర్ట్స్ చైర్మన్ జీ వి వి ఎస్ కమలాకర్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జీవివిఎస్ కమలాకర్ జన్మదినం సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ పీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ సి డబల్యూ సి సభ్యులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కమలాకర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ఒక కాంగ్రెస్ వాదిగా కాంగ్రెస్ కుటుంబసభ్యుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఈ అభిమానం నాకు మరింత స్ఫూర్తిని ఇచ్చిందని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు,డీసీసీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు,విజయనగరం, శ్రీకాకుళం డీసీసీ అధ్యక్షులు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాండవ గాయత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్, కార్యదర్శి ఆనంద్,తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి, భీమిలి ఇంచార్జ్ రామకృష్ణ,దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు గుత్తుల శ్రీనివాస్, వజపర్తి శ్రీనివాస్, సోడాదశి సుధాకర్,జర్రిపోతుల ముత్యాలనాయుడు, ఉమ్మిడి భాస్కర్,గవర వెంకటరమణ, కస్తూరి వెంకటరావు,ఫర్వీన్ ఖాన్, రజియా బేగం,పడాల రమణ, రామదాసు,భోగవరపు శ్రీనివాస్, గుర్రం కనకారావు తదితరులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**స్టీల్ ప్లాంట్ టి ఎస్ బ్రాంచ్ (09551)**
సెక్టార్-5, ఉక్కు నగరం, స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530031.
ఫోన్: 85913 09551. ఇ-మెయిల్ ఐడి: ubin0809551@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలుచేయుటకు సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది టు,**

**ఋణగ్రహీతలు : 1) శ్రీ నీయాల అరుణ్ కుమార్, తండ్రి : గణేశ్వర్ రావు,** SSR గ్రాండ్యుయర్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.209, మొదటి అంతస్తు, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం-530046. **మరొక చిరునామా : శ్రీ నీయాల అరుణ్ కుమార్, తండ్రి : గణేశ్వర్ రావు,** డి నెం.23-70-8, నెహ్రూ నగర్, B.C రోడ్, కొత్త గాజువాక, గాజువాక, విశాఖపట్నం-530026. **2) శ్రీ నీయాల గణేశ్వర్ రావు,** డి నెం.23-70-8, నెహ్రూ నగర్, బి.సి రోడ్, న్యూ గాజువాక, గాజువాక, విశాఖపట్నం-530026. **హామీదారు : శ్రీ నీలి చిన రాజా బాబు, తండ్రి : చిన్నబ్బాయి,** SSR గ్రాండ్యుయర్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.510, 5వ అంతస్తు, శ్రీనగర్, పెదగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం-530046. **మరొక చిరునామా : శ్రీ నీలి చిన రాజా బాబు, తండ్రి : చిన్నబ్బాయి,** డి నెం.12-61-35, సీతా రామ నగర్, BC రోడ్, కొత్త గాజువాక, విశాఖపట్నం-530026.

డియర్ సర్ / మేడమ్

**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.**

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 & 2 అయిన మీరు మా స్టీల్ ప్లాంట్ బ్రాంచ్ లో దిగువ తెలిపిన రుణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ రుణఖాతాను **తేది.29.10.2025** న నిరర్ధక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం.1 & 2 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు **తేది.31.10.2025 నాటికి రూ.30,39,003.71/- (అక్షరాల ముప్పై లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే)** మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది. వివరములు దిగువున తెలుపబడినవి:

| రుణం స్వభావం | రుణ సౌకర్యం (మొత్తం రూపాయలలో) | మొత్తం బకాయి (వసూలు కాని వడ్డీతో సహా) (బకాయి రూపాయలలో) |
|---|---|---|
| హోమ్‌లోన్ (095530100095926) | రూ. 30,00,000.00 | రూ. 30,39,003.71 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ **ఎన్. అరుణ్ కుమార్** ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా **తేది.12.12.2017** న పత్రాలను అమలు చేశారు మరియు దీని ద్వారా భద్రతా ఆసక్తిని కల్పించారు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**షెడ్యూల్ :** విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ యొక్క సబ్ జిల్లా, అనకాపల్లి యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వడ్లపూడి రెవెన్యూ గ్రామం, సర్వే నెం.124/2A నందు మొత్తం విస్తీర్ణం 3570.57 చ॥గ॥లు లేదా 2985.00 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 42.07 చ॥గ॥లు లేదా 35.17 చ॥మీ॥లు భూమితో "ఎస్ఎస్ఆర్ గ్రాండ్యుయర్" మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 1375 చ॥అ॥లుతో కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ నెం.209 కలదు. **స్థలం హద్దులు : తూర్పు :** ప్రైవేట్ భూమి, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 60 అ॥ల వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ నెం.209 హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఫ్లాట్ నెం.210 తరువాత ఓపెన్ టు స్కై, **పడమర :** 6'6" కామన్ కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.208 తరువాత ఓపెన్ టు స్కై.

**(డాక్యుమెంట్ నెం.3336/2017, ఎస్ఆర్ఓ-పెదగంట్యాడ ప్రకారం ఆస్తి శ్రీ ఎన్. అరుణ్ కుమార్ గారి పేరున గలదు).**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.30,39,003.71/- (అక్షరాల ముప్పై లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే)** తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది : 08.12.2025, స్థలం: విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# సాగరం నుంచి శిఖరం వరకు.. జనవరి 24 నుంచి ..

7వ పేజీ తరువాయి ..

అధికారులను ఆదేశించారు.

**'సీ టూ స్కై' (సాగరం నుంచి శిఖరం వరకు) థీమ్‌తో ఉత్సవాలు**

ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఈ ఏడాది విశాఖ ఉత్సవ్?ను ఒక జిల్లాకు పరిమితం చేయకుండా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలుపుతూ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని 20 ప్రధాన కేంద్రాలలో 500కు పైగా సాంస్కృతిక, పర్యాటక కార్యక్రమాలు జరగనున్నాయని వెల్లడించారు. ఈ ఉత్సవాల ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో దాదాపు రూ. 500 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగుతాయని, తద్వారా స్థానిక యువతకు, కళాకారులకు సుమారు 3000 మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో కుంటుపడ్డ పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించిందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ కోస్టల్ ఎకాలజీకి వేదికగా, అనకాపల్లి సంస్కృతి, రుచికరమైన వంటకాలు మరియు ఎంఎసచవతీతీచంఈలకు చిరునామాగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో గిరిజన సంస్కృతి, ప్రకృతి రమణీయతకు నిదర్శనంగా ఈ ఉత్సవాలు సాగుతాయని తెలిపారు.సీ టూ స్కై స్లోగన్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ, అనకాపల్లి, అరకు తదితర ప్రాంతాలనుద్దేశించి సాగరం నుండి కొండ శిఖరాల వరకు ఈ వేడుకలు జరుగుతాయన్నారు.అద్భుతమైన ప్రకృతి రమణీయత కలిగిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం, దానికి విశాఖ ఉత్సవ్ అని పేరు నిర్ణయించడం ఆనందంగా ఉందన్నారు.ఇటీవల విజయవాడలో దసరా ఉత్సవ్, సంస్కృతి, సాహిత్యం, సినిమా, నృత్యానికి సంబంధించి ఆవకాయ- అమరావతి ఫెస్టివల్ నిర్వహించామని గుర్తుచేశారు.మైసూరు, కలకత్తాలో జరిగే దసరా ఉత్సవాలను మించి విజయవాడ ఉత్సవ్ ను, ఆ తర్వాత గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్ ను నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం పర్యాటక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఉత్సవ వాతావరణం కనిపిస్తుందంటే అందుకు కారణం పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం వల్లనే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందన్నారు. సంతృప్త స్థాయిలో అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు ప్రతి కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొంటున్నారని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో పర్యావరణం, పర్యాటకం, కళలు, సంస్కృతి కుంటుపడ్డాయని కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని తిరిగి పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలో ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలు ప్రదానం చేసి కళలను, కళాకారులను గౌరవించామన్నారు. త్వరలోనే నంది అవార్డులు అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక పద్ధతిలో ముందుకు వెళ్తుందన్నారు.విశాఖ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,మీడియా ప్రతినిధుల భాగస్వామ్యంతో విశాఖ ఉత్సవ్ విజయవంతం అవుతుందన్నారు. విశాఖ ఉత్సవ్ ద్వారా పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళా సాంస్కృతిక వైభవాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. స్థానిక కళాకారులను, కళలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లను ఆకర్షించి ఏడాదిన్నర కాలంలో వేలాది కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోనసీమ ప్రాంతాలను వివిధ రకాల టూరిజం హబ్ లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఒక వేడుకగా, ఈవెంట్ గా చూడొద్దని అభివృద్ధికి, అనుభూతికి సూచికగా భావించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యాటక రంగం వృద్ధి చెందాలని, స్థానికులకు, కళాకారులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. మీడియా ప్రతినిధుల సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు దర్పణం పడతాయని, ప్రపంచానికి ఈ కార్యక్రమాలు చూపించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. యువత పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని , తద్వారా భవిష్యత్ లో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా విశాఖ ఉత్సవ్ కు హాజరై మంచి అనుభూతిని పొందాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,మీడియా ప్రతినిధుల భాగస్వామ్యంతో విశాఖ ఉత్సవ్ విజయవంతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీ శ్రీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ, పంచకర్ల విష్ణు కుమార్ రాజు, కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. అధికారుల విభాగం నుండి ఏపీటీడీసీ ఎండీ శ్రీమతి ఆమ్రపాలి కాట, విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బాధ్యతతో పనిచేస్తేనే నాయకత్వం



గాజువాక,జనవరి 20,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ నాయకులుగా ఎదగాలంటే ప్రతి పనిపట్ల బాధ్యత వహించి, ముఖ్యమైన లక్ష్యాలను ముందుగానే నిర్ణయించుకొని కార్యాచరణ చేపట్టాలని సెయింట్ ఆన్స్ సొసైటీ ఎడ్యుకేషనల్ జనరల్ కౌన్సిలర్ సిస్టర్ రోస్ మిన్ అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల పనితీరును పరిశీలిం చేందుకు వచ్చిన జాతీయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. నాయకులు అందరికీ లాభం కలిగేలా పనిచేయాలని, ముఖ్యమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కమిటీలో సిస్టర్ ఆశ జార్జ్, సిస్టర్ విజయ ఆన్, సిస్టర్ హేమ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లితండ్రులు, సహాయక సిబ్బందిని కలిసి కళాశాల పనితీరును అంచనా వేశారు. అనంతరం కమిటీ సభ్యులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

# ఏప్రిల్ 20న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం..

## ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి..భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు

విశాఖపట్టణం,జనవరి 20,ప్రభాతవార్త



ఏప్రిల్ 20వ తేదీన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చంద నోత్సవం జరగనుందని.. సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు. అనువంశిక ధర్మకర్త, తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు కల్పించే విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని, స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 19వ తేదీ రాత్రి 6.00 గంటల నుంచే సాధారణ దర్శనాలు నిలిపివేస్తామనే విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా భక్తులకు తెలియపరచాలని సూచించారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, చందనోత్సవ వేడుకను సజావుగా జరిపించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మణికంఠ, లతా మాధురి, ఇతర ఏడీసీపీలు, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో ఎన్. సుజాత, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, ఇతర అధికారులతో కలిసి స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చందనోత్సవం వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిక్కెట్ల విక్రయ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నగర పరిధిలోని అనుకూల ప్రాంతాల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయంలోగా టిక్కెట్ల విక్రయాల ప్రక్రియను పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రూ.1500, రూ.1,000, రూ.300 ధరల మేరకు టిక్కెట్ల జారీ ప్రక్రియను ప్రణాళికాయుతంగా చేపట్టాల న్నారు. వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించేందుకు పాసులను మంజూరు చేయాలని, ప్రయివేటు వాహనాలను కొండపైకి అనుమంతించరాదని స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా హడావుడి పనులు వద్దని, సమయం చాలా ఉంది కాబట్టి ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. ఫిబ్రవరి 28 నాటికి అన్ని సివిల్ వర్కులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 17వ తేదీ నాటికి ఏర్పాట్లన్నీ పూర్తి అయిపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూ లైన్ల ఏర్పాటు, నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. వర్షం వచ్చినా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ క్యూలైన్లు, సూచిక బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ప్రదేశాల గుర్తింపు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సూచనలు చేశారు. 13 కి.మీ. మేర సాగే క్యూలైన్ల వద్ద షేడ్స్, అత్యవసర ద్వారాల ఏర్పాటు సమయంలో పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆలయ అధికారులకు చెప్పారు.సమావేశంలో దేవాదాయ, పోలీసు, జీవీఎంసీ, విద్యుత్, వైద్య, రవాణా, ఆర్టీసీ, రెవెన్యూ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'గ్రేటర్' అభివృద్ధి కార్యక్రమాలపై పట్టణ అధ్యయన బృందంతో సమావేశమైన జీవీఎంసీ కమిషనర్

## -జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయమని పేర్కొన్న అధ్యయన బృందం

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త:



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ - ఐఐపిఎ, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 51వ అడ్వాన్స్?డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో భాగంగా ఐఐపిఎ డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి సారథ్యంలో ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ సచిన్ చౌదరితో కలసి 9 మంది అర్బన్ స్టడీ విజిట్ బృందం విశాఖనగరానికి విచ్చేసి మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ తన చాంబర్‌లో సమావేశం నిర్వహించగా, కమిషనర్‌తో పాటు జీవీఎంసీ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో నగర అభివృద్ధి, సుందరీ కరణ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పట్టణ ప్రణాళికలు, ప్రజాసేవా కార్యక్రమాలు, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తదితర వాటి అమలు తీరుపై జీవీఎంసీ చేపడుతున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధ్యయన బృందానికి జీవీఎంసీ కమిషనర్, విభాగాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ వివిధ విభాగాలు, అఖిల భారత సేవలు, రక్షణ దళాలకు చెందిన సీనియర్ అధికారులతో కూడిన ఈ అధ్యయన బృందం, పట్టణ పాలనలో సంస్థల పాత్ర, ప్రజలకు అందుతున్న సేవలు, అమలు అవుతున్న పథకాల ప్రభావం వంటి అంశాలపై అవగాహన పొందేందుకు ఈ అధ్యయన పర్యటన చేపట్టినట్లు కమిషనర్ కు వారు తెలిపారు. జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని వారు ప్రశంసించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం. సత్యవేణి, ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకరరావు, ఈ సిడి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే.కాకి అప్పన్న పరసకు ఏర్పాట్లు పూర్తి

## -జింక్ ఆంజనేయ మాజీ ట్రస్టీ కాకి పోలిరెడ్డి

గాజువాక,జనవరి 20,ప్రభాతవార్త



జీవీఎంసీ 61వ వార్డ్ పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలో ఉన్న మరిడి మాంభ ఆలయ ప్రాంగణంలో, దివంగత కీ.శే. కాకి అప్పన్న జ్ఞాపకార్థం నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ మరిడి మాంభ పరస కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని జింక్ ఆంజనేయ స్వామి ఆలయ ట్రస్టీ, టీడీపీ జిల్లా నేత కాకి పోలిరెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం 22వ తేదీన భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహిం చనున్న ఈ పరస కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరస కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా, ఆచార నియమాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రసాద వితరణ, తాగునీరు, నీడ ఏర్పాట్లు, శుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివంగత కాకి అప్పన్న చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ పరస కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పరస నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు సమ న్వయంతో కృషి చేస్తున్నారని తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా అన్ని విభాగాల సమన్వయం తో ముందస్తు చర్యలు తీసుకున్నామని కాకి పోలిరెడ్డి స్పష్టం చేశారు.

# ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

7వ పేజీ తరువాయి ..

ఆయుధాలుగా జేసుకుని ధర్మరక్షణ కోసం 1016 సంవత్సరాల క్రితం వైశ్యజాతిని జాగృతపరచి తనతో పాటు 102 ఆర్యవైశ్య దంపతులను అగ్నిగుండంలోకి నడిపించి శివైక్యం పొందిన రోజైన మాఘమాసం విధియ రోజునాడు ఆత్మార్పణ దినంగా వైశ్యులు జరపటం జరుగుతుందని దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు, కోశాధికారి దోమా వెంకట బాలాజీ కుమార్ లు తెలిపారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr. & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020

**O.A. 943 / 2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Indian Bank, Saraswathi Park Branch**
**Vs**
**Sri Bandaru Narayana Murthy and another**

To,
**D1 - Sri Bandaru Narayana Murthy,** s/o late B. Venkateswara Rao, resident of D. No. 1-79-18, Plot No. 194, Sector - 3, Near Little Angle School, MVP Colony, Visakhapatnam.

**PAPER PUBLICATION**

WHEREAS, **O.A 943/2025** is listed before Hon'ble Presiding Officer/ Registrar on **02-02-2026.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, **(OA)** filed against you for recovery of debts of **Rs.49,88,837/-** (application along with copies of documents etc. annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Presiding Officer/ Registrar on **02-02-2026** at **10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 20th day of January, 2026 at Visakhapatnam**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**
**Registrar, Debts Recover Tribunal, Visakhapatnam**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**
**ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) కు నోటీసు**
**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)**

I) **ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ రామిరెడ్డి రామ్ భూపాల్ రెడ్డి,** తండ్రి: యల్లమంద రెడ్డి, డోర్ నెం.16-926, ఫ్లాట్ నెం.202, ఫార్చ్యూన్ రెసిడెన్సీ, శ్రీకాంత్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం-530040. **వేరొక చిరునామా: శ్రీ రామిరెడ్డి రామ్ భూపాల్ రెడ్డి,** తండ్రి: యల్లమంద రెడ్డి, డోర్ నెం.16-926, ఫ్లాట్ నెం.101, క్రింది అంతస్తు, ఫార్చ్యూన్ రెసిడెన్సీ, శ్రీకాంత్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం-530040.

II) **లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: Home Loan A/c No.39151 851 643 & Home ToP Up Loan A/c No.40572325167.**

III) **చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.14-01-2026** నాటికి **రూ.30,26,537/-** (అక్షరాల ముప్పై లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.15.01.2026** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) **డిమాండ్ నోటీసు తేది : 14-01-2026. ఎన్‌పిఏ తేది: 13-01-2026**

V) **ఆస్తి వివరములు:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, విశాఖపట్నం, చిన గదిలి గ్రామం వద్ద సర్వే నెం.లు 6, 17,30పి & 31పి లోని రెవెన్యూ వార్డు నెం.01, ఆరిలోవ, శ్రీకాంత్ నగర్, జివిఎమ్‌సి లే అవుట్, ఫ్లాట్ నెం.4ఎ (ఓ బ్లాక్) లోని 373.33 చ॥గ॥లు లేదా 312.15 చ॥మీ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 37.34 చ॥గ॥లు లేదా 31.31 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో నిర్మించిన "ఫార్చ్యూన్ రెసిడెన్సీ" క్రింది అంతస్తు నందు ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.116346 A055 362264, మున్సిపల్ ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.108653 291 6, డోర్ నెం.16-926తో, 1075 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు పార్కింగ్‌తో సహా) ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.101 శ్రీ రామిరెడ్డి రామ్ భూపాల్ రెడ్డి, తండ్రి: యల్లమంద రెడ్డి గారికి చెందినది. **మొత్తం స్థలమునకు హద్దులు మరియు కొలతలు: తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.0-4, **పడమర:** ప్లాట్ నెం.0-9, **ఉత్తరం:** ప్లాట్ నెం.0-6. **కొలతలు: తూర్పు :** 56.00 అ॥లు లేదా 17.06 మీ॥లు, **దక్షిణం:** 60.00 అ॥లు లేదా 18.28 మీ॥లు, **పడమర:** 56.00 అ॥లు లేదా 17.06 మీ॥లు, **ఉత్తరం :** 60.00 అ॥లు లేదా 18.28 మీ॥లు. **క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.101కు హద్దులు: తూర్పు :** ఓపెన్ సెట్‌బ్యాక్, **దక్షిణం:** ఈ ఆస్తికి మరియు ఫ్లాట్ నెం.102కు మధ్య గల కామన్ కారిడార్ మరియు ఉమ్మడి గోడ, **పడమర :** ఓపెన్ సెట్‌బ్యాక్, **ఉత్తరం :** ఓపెన్ సెట్‌బ్యాక్. **(సేల్ డీడ్ నెం.1757/2020, తేది.05.03.2020, విశాఖపట్నం ఎస్ఆర్ఓ ప్రకారం).**

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు/ లీగల్ వారసులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఆర్ఐ బ్రాంచ్ (13517), విశాఖపట్నం జిల్లా** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు / హామీదారులు/ లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు / హామీదారులు/ లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

**తేది : 14-01-2026** అధీకృత అధికారి
**ప్రదేశం : విశాఖపట్నం** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## నితిన్ నబిన్‌కు వెన్నా శ్రీరామమూర్తి అభినందనలు

గాజువాక,జనవరి 20,ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ జీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఏపీ బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి అభినందనలు తెలిపారు. సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం జాతీయ స్థాయిలో అగ్రనాయకత్వానికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీని నితిన్ నబిన్ జీ మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి మరింత బలం చేకూరుతోందని, ఈ సమయంలో నితిన్ నబిన్ జీ నియామకం కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని వెన్నా శ్రీరామమూర్తి తెలిపారు.

## బాలికల ఆత్మరక్షణకు కరాటే శిక్షణ

### విశాఖ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి సంకల్పం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బాలికల ఆత్మరక్షణతో పాటు వారి మనోధైర్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో విశాఖ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు కరాటే శిక్షణను అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలు స్వీయ రక్షణ నైపుణ్యాలు నేర్చుకుని, ధైర్యంగా సమాజాన్ని ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కరాటే శిక్షణతో పాటు మానసిక బలాన్ని పెంచే అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ సమర్థవంతంగా ఆర్గనైజ్ చేస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ పట్ల పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 25న రథసప్తమి వేడుకలు

విశాఖపట్నం జనవరి 20 ప్రభాతవార్త



అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో గల ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి రథసప్తమి సందర్భంగా అభిషేకములు ప్రత్యేక పూజలు అర్చనలు ఆలయ అర్చకులు పి కేశవాచార్యుల సారధ్యంలో శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎల్లపు హరికృష్ణ తెలిపారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారి దర్శన భాగ్యం ప్రతి భక్తునికి కలుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఉషా ఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి రథసప్తమి వేడుకలను జయప్రదం చేయమని కోరారు.

## విద్యా విధానాలను పరిశీలించిన ఎన్‌సిఇఆర్‌టి బృందం

ఆనందపురం, జనవరి 20, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన ఎన్‌సిఇఆర్‌టి బృందం మంగళవారం పిఎమ్ శ్రీ ఆనంద పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించింది. ఎన్‌సిఇ ఆర్‌టి ప్రతినిధి డా.సుకాంత్ కుమార్ మహాపాత్రో, భీమిలి పట్టణ డైట్ లెక్చరర్ షేక్ అల్లాఉద్దీన్‌తో కలిసి పాఠశాలలో అమలవు తున్న విద్యావిధానాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలు, పిఎం శ్రీ కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విలువల విద్యపై పిల్లల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలను పరిశీలించారు. పాఠశాల హెచ్ ఎమ్ కామేశ్వరరావుతో మాట్లాడి పాఠశాల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల విద్యా ప్రణాళిక గురించి తెలుసుకుని ప్రభుత్వం విద్యపట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను ప్రశంసించారు.

## నూతన ఆర్టీఐ కమిషనర్లచే ప్రమాణ స్వీకారం చేయించిన సిఎస్ విజయానంద్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్‌కు నూతనంగా నియమితు లైన కమిషనర్లచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈమేరకు మంగళవారం ఎపి సచివాలయంలో నూతన కమిషనర్లతో ప్రమాణం చేయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ కమిషనర్ సహా ఇతర కమిషనర్లను నియమించడం జరిగింది.రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నూతన కమిషనర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావుతో ముందుగా సిఎస్ విజయానంద్ ప్రమాణం చేయించారు. తదుపరి పరవాడ సింహాచల నాయుడు, వంటేరు రవిబాబు,ఆదెన్న, గాజుల, చరణ్ చంద్ర కల్యాణ చక్రవర్తి వర్ధిశాటితో సమాచార కమిషనర్లుగా ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా నూతన కమిషనర్లకు సిఎస్ పుష్పగుచ్ఛాలు అందించి రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్,ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, ఆర్థిక అధికారులు, నూతన ఆర్టీఐ కమిషనర్ల కుటుంబ సభ్యులు, సచివాలయం సిబ్బంది, విశాఖపట్నం, వివిధ బార్ అసోసియేషన్ ల నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## శిలాఫలకం వేసి ఆరునెలలైనా మొదలు కాని పాండ్రంగి, సంగివలస రోడ్డు పనులు

పద్మనాభం, జనవరి 20, ప్రభాతవార్త



మండలంలో పాండ్రంగి, సంగి వలస మధ్య ఉన్న సుమారు పన్నెండు కిలోమీటర్ల తారు రోడ్డు పునః నిర్మాణానికి నాబార్డ్ నిధులు సుమారు కోటి పది లక్షల రూపా యలతో గత సంవత్సరం ఆగష్టు రెండువ తేదీన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శిలాఫలకం వేసారు. అప్పటి నుండి రోడ్డు నిర్మాణ పనులు అడుగైనా జరగలేదు. దీంతో ప్రజలు గోతుల పడిన రోడ్డులో ప్రయాణిం చడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. అయితే రోడ్డు పనులు మొదలపెట్టకుండా ఇటీవల మునివానిపాలెం వద్ద కల్వర్టు పనులను అధికారులు మొదలు పెట్టించారు. ఇవి కూడా నత్తనడకగా జరుగుతున్నాయి. అయితే శిలాఫలకం వేసి సుమారు ఆరు నెలలైనా రోడ్డు పనులు మొదలుపెట్టకపోవడంపై ప్రభుత్వాన్ని,పాలకులను ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. స్థానిక నాయకులు కూడా ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రస్తావించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఈ రోడ్డు పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గుర్తించకపోతే ముప్పే

### పెరుగుతున్న థైరాయిడ్ సమస్యలు : డా. శ్రావణి తాన్న

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



థైరాయిడ్ ఒక దీర్ఘ కాలిక సమస్య. భారత దేశంలో ప్రతి పది మందిలో ఒకరి కన్నా ఎక్కువ మంది థైరాయిడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య మగవారిలో కన్నా, ఆడవారిలో దాదాపు రెట్టింపు కనిపిస్తుంది. గొంతు ముందు భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి నుంచి ఉత్పత్తి అయ్యే హార్మోన్ ప్రభావం శరీరంలోని దాదాపు ప్రతి అవయవం మీదా ఉంటుంది. ఈ హార్మోన్ ఉత్పత్తి తగ్గితే హైపో థైరాయిడ్ అని, అధికంగా అయితే హైపర్ థైరాయిడ్ అని అంటారు. హైపో థైరాయిడ్ సమస్య హైపర్ థైరాయిడ్ కన్నా అయిదు రెట్లు అధికంగా ఉంది. థైరాయిడ్ క్యాన్సర్ చాలా రకాలుగా ఉంటుంది. త్వరగా గుర్తించి చికిత్స అందిస్తే, పూర్తి సాధారణ జీవితం గడిపే అవకాశం ఉండవచ్చు. అదే ఆలస్యం జరిగితే పరిస్థితి చేయి జారే ప్రమాదం ఉంది. సమస్యను సరిగ్గా గుర్తించి, సరైన మందును, సరైన మోతాదులో వాడుతూ, ప్రతి ఆరు నెలలకు ఒక సారి పరీక్ష చేసుకుంటూ, వైద్యుల పర్యవేక్షణలో ఉండడం అనేది థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక జబ్బుల విషయంలో చాలా ముఖ్యం అని డా.శ్రావణి తాన్న అన్నారు.

## శేరీఖండం గ్రామంలో వరి గడ్డి కుప్ప దగ్ధం

పద్మనాభం,జనవరి 20, ప్రభాతవార్త



మండలంలో శేరీఖండం గ్రామంలో వాడపల్లి తులసికి చెందిన వరిగడ్డి కుప్ప మంగళవారం దగ్ధమైందని గ్రామ కార్యదర్శి చెప్పారు.అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను ఆర్పివేసారు. అప్పటికే గడ్డి సగం కాలిపోయింది. దీంతో సుమారు నలభై వేలరూపాయలు నష్టం జరినట్లు బాధితరాలు తులసి చెప్పారు. తులసి భర్త గతంలో మృతి చెందడంతో అప్పులు చేసి రెండు ఆవులను కొని పిల్లలను పోషిస్తుంది. ఎటువంటి ఆస్తులు లేని బాదితరాలు తులసికి సాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

## విశాఖ జిల్లా గౌడ సంఘం నూతన కేలండరు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాసరావు ఆయన కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం కేలండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ డివైస్‌ను రూపొందించడం పై మార్గాన రామారావు గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం నాయకులు జెర్రిపోతుల ప్రసాద్ గౌడ్ గౌరవ అధ్యక్షులు మాజీ చైర్మన్ కనకమహలక్ష్మి టెంపుల్ జనసేనపార్టీ నాయకులు మార్గాన రామారావు గౌడ్ అధ్యక్షులు కామన వెంకట సుబ్బారావు గౌడ్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం దీవి నారాయణరావు గౌడ్ ప్రదాన కార్యదర్శి చలమోలు శ్రీనివాసరావు గౌడ్, ట్రెజరర్ దీవి సుందర రావు గౌడ్, మట్టా ఆనందరావు గౌడ్, బుడ్డిగ గణపతి గౌడ్, నిచ్చన కోల వెంకట రావు గౌడ్, పడమటి చలపతి రావు గౌడ్, కొయ్యాల సత్యనారాయణ గౌడ్, జనసేన పార్టీ వీరమహిళ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఆర్‌యు ఆసుపత్రిలో ఉచితంగా ఛాతి పరీక్షల సేవలు

ఆరిలోవ, జనవరి 20, ప్రభాతవార్త



ఆరిలోవ ఎఫ్ ఆర్ యు ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నుండి ఐదు రోజులు పాటు ఛాతి పరీక్షల సేవలు ఉచితంగా చేయనున్నట్లు డాక్టర్ అనిత తెలిపారు. జిల్లా మెడికల్ ఆఫీసు నుండి ఎక్రే పరికరం తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఏఐ పరిజ్ఞానం తో ఛాతి పరీక్ష రిపోర్టు వెంటనే రోగులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు 33 మంది రోగులకు పరీక్షలు చేసి సలహాలు సూచనలు తెలియజేశారు. అడిషనల్ డీఎంహెచ్వో రమేష్ చేతులు మీదగా ఛాతి పరీక్షలు ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఆసుపత్రిలో ఛాతి పరీక్ష సేవలు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. 60 సంవత్సరాలు వయసు దాటిన వారికి అదేవిధంగా డయాబెటిక్స్ పేషెంట్స్, క్రోనిక్ ఆస్మా పేషెంట్లు కు ఉచితంగా ఛాతి ఎక్రే చేస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనిత కోరారు.

## ఆరిలోవలో అక్రమ కట్టడంపై జీవీఎంసీ ఉక్కుపాదం

ఆరిలోవ, జనవరి 20, ప్రభాతవార్త



అనధికార బిల్డింగ్ నిర్మాణంపై జీవీఎంసీ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఆరిలోవ లక్ష్మీ నగర్ సచివాలయం 5 పరిధిలో నిబంధనల కు విరుద్ధంగా భారీ భవనం నిర్మాణం చేపట్టడంతో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఉత్తర్వులు మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాలతో జీవీఎంసీ అధికారులు సిబ్బందితో కలిసి మంగళవారం అదనపు అంతస్తుని కూల్చివేశారు. అక్రమంగా అదనపు అంతస్తు నిర్మాణం చేశారని, అక్రమదారులకు నోటీసులు కూడా అందజేశామని జీవీఎంసీ అధికారులు తెలిపారు. తోటగరువు, సుందర్ నగర్ ప్రాంతాల్లో కూడా అనధికార అదనపు అంతస్తు నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు.

## బాలికలకు ఆత్మ రక్షణపై శిక్షణ

ఆనందపురం, జనవరి 20, ప్రభాతవార్త:



నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత ఆదేశాలు మేరకు ఆనందపురం పోలీసులు మంగళవారం కేజీబీవి విద్యార్థులకు ఆత్మ రక్షణపై శిక్షణ అందించారు. సీఐ వాసు నాయుడు, ఎస్ఐ హరీష్ సిబ్బంది పాల్గొన్నారు. కరాటేలో నిపుణులైన వారితో మహిళలుపై దాడులు జరిగినప్పుడు స్వీయ రక్షణ ఎలా పొందాలన్న విషయమై శిక్షణ అందించారు. సీఐ వాసునాయుడు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడతా యని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాల ఎఫ్సీలు యధావిధంగా పునర్ధణ : ఆర్టీవో విజయ్ ప్రకాష్

### హర్షం వ్యక్తపరిచిన వాహన యజమానులు

అగనంపూడి ప్రభాతవార్త



ఎఫ్సీలు యధా విధంగా అగనం పూడి ఆర్టీవో ఆఫీస్‌లోనే కొనసాగుతా యని రాష్ట్ర రవాణా శాఖ ప్రకటించడంతో అగనంపూడి ఆర్టీవో వి జయప్రకాష్‌ని ఏడిసి చైర్మన్ బలి రెడ్డి సత్యనారాయణ, స్థానిక లారీ వాహనదారులు ఘనంగా సన్మానించారు. అగనంపూడి ఆర్టీవో విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ 2025 సంవత్సరం డిసెంబరు 2వ తారీకు నుండి అగనంపూడి సిటీ గంభీరంలో ఆటో దగ్గర నుండి భారీ వాహనాల వరకు వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వడం ఆఫ్ చేయడం జరిగిందని. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక వాహన యజమానులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లి విశాఖ జిల్లాలో ఆటోలు కార్లు స్కూల్ బస్సులు ట్రావెల్స్ లారీలు భారీ వాహనాలకు అగనంపూడి గంభీరం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఫిట్నెస్ సర్టిఫికెట్స్ నిలుపుదల చేయడం జరిగిందని వాహనదారులు అంతా అనకాపల్లి జిల్లా సబ్బవరంకు వెళ్లి అచ్చుట కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏటిఎస్‌లో ఎఫ్సి చేపించుకోవాలని చెప్పుచున్నారు దానివల్ల విశాఖ జిల్లా వాహనదారులు చాలా ఇబ్బంది గురవుతున్నారని అని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. విశాఖలో ఉన్న ఆర్టీవో ఉన్నతాధికారులు రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ కార్యదర్శి కృష్ణబాబుకి వాహనదారులు ఇబ్బందులను తెలియజేయడం జరిగినది. కృష్ణ బాబు కేంద్ర రవాణా శాఖ అధికారులతో సంప్రదింపులు చేసి ఎట్టకేలకు రాష్ట్రంలో ఆటోమెటిక్ టెస్టింగ్ సర్వీస్ స్టేషన్లో లేని దగ్గర పాత విధానంలోనే ఎఫ్సిలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. కావున విశాఖపట్నం జిల్లాలో ఉన్న వాహనదారులంతా ఇక్కడే స్లాట్ తీసుకొని ఎఫ్సీలు చేసుకోవాల్సిందిగా తెలిపారు. గాజువాక స్టీల్ సిటీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖ జిల్లాలో అత్యధికంగా వాహనాలు ఉన్నాయని ఎఫ్సీలు సమస్యలపై సానుకూలంగా స్పందిం చిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి విశాఖ జిల్లా కలెక్టర్‌కి రవాణాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కొర్రాయి జగదీష్ జనసేన పార్టీ నాయకులు గొన్న తాతారావు అగనంపూడి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు లక్కరాజు గోవిందరాజు, ముమ్మన అప్పారావు, బొబ్బరి ప్రేమ్‌కుమార్, ఎం.శ్రీను, ఎల్ రాంబాబు, ఎం.వెంకట అప్పారావు, గవర తాతారావు, వి.నరసింగరావు, జాజుల సూరిబాబు, ఏఎస్ రాజు పాల్గొన్నారు.

## ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ ప్రారంభం

ఆరిలోవ, జనవరి 20,ప్రభాతవార్త

మొబైల్ ఫోన్ ఆవిష్కరణలలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ అగ్రగామి ఎఐ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా తన బెస్ట్ సెల్లింగ్ స్మార్ట్‌ఫోన్‌లపై అద్భుతమైన రిపబ్లిక్ డే ఆఫర్లను ప్రకటించింది. వినియోగదారు లకు సాటిలేని ధరలకు ఫీచర్-ప్యాక్డ్ 5జి పరికరాలకు అప్ గ్రేడ్ అయ్యే ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తోంది. నేటి నుండి ఈ ఆఫర్లు ప్రారంభమయ్యే ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ సమయంలో అందుబాటులో ఉంటాయి. రిపబ్లిక్ డే సేల్‌లో భాగంగా, మోటరోలా తన పోర్ట్‌ఫోలియోలోని అత్యంత ఫీచర్-రిచ్ స్మార్ట్‌ఫోన్‌లను ఆకర్షణీ యమైన ధరలకు అందించడం ద్వారా వినియోగదారులకు సాటిలేని విలువను అందించడంలో తన నిబద్ధత ను బలోపేతం చేస్తోంది. మోటరోలా తన శ్రేణిలో తిరుగులేని ధరలతో అత్యుత్తమ విలువను అందిస్తూనే ఉంది, ప్రీమియం డిజైన్, అధునాతన కెమెరా, ఏఐ సామర్థ్యాలు, శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలిక బ్యాటరీల ను వినియోగదారులకు మరింత అందుబాటులోకి తెస్తుంది. రిపబ్లిక్ డే సేల్ మోటరోలా ప్రసిద్ధ ఎడ్జ్, మోటో జి-సిరీస్ పోర్ట్?ఫోలియోలను విస్తరించి, ప్రతి వినియోగదారు విభాగానికి శక్తివంతమైన, అత్యుత్తమ తరగతి స్మార్ట్‌ఫోన్ ఎంపికను నిర్ధారిస్తుంది. ప్రతి వినియోగదారునికి ఆకర్షణీయమైన మోటరోలా స్మార్ట్‌ఫోన్ ఉండేలా చూస్తాం అని ఎండీ టీ.ఎం. నరసింహన్ తెలిపారు.

## భూ సమస్యల్ని పరిష్కరించండి..

### రూపాకుల రవికుమార్, కన్వీనర్ భారతీయ జనతా పార్టీ, వైద్య విభాగం ఏపీ, బీజేపీ ఇంచార్జ్ పద్మనాభ మండలం

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరి ఐఏఎస్‌ని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పద్మనాభం మండలంలోని పరిష్కారము కానీ, భూ సమస్యలు,, నకిలీభూమి పత్రములు సృష్టించి, భూ కబ్జాలు, భూమాఫియాపై ఉక్కు పాదం మోపాలని, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించాలని కోరారు. సమరయోధులు, మాజీ సైనికులు, రాజకీయ బాధితులకు ఇచ్చిన భూములను భూ కబ్జాదారుల నుంచి పరిరక్షించాలని, 22 ఎ, నుంచి, మినహాయించి నిరభ్యంతర ధ్రువ పత్రము జారీ చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్‌ను కలిసిన బిజెపి నేతలు టీ నాగమణి, చొక్కాకుల రాంబాబు, దేవర చంద్రశేఖర రావు, సిహెచ్ రాజబాబు, పాలూరి కృష్ణారావు, మచ్చ సోమేశ్, మొదలగువారు పాల్గొన్నారు.

## సెల్లార్ ఆక్రమణలపై 'గ్రేటర్' కొరడా

### నగరంలో వాణిజ్య సముదాయాలు, షాపింగ్ మాల్స్, మల్టీ ప్లెక్స్ మాల్స్ సెల్లార్ ఫ్లోర్‌లలో వ్యాపారాలు తొలగించుకోవాలి -వాణిజ్యపరమైన భవనాలలో అనుమతి కలిగిన పార్కింగ్ స్థలాలను దుర్వినియోగం చేయరాదు -నియంత్రణ చర్యల దిశగా -జీవీఎంసీ, పోలీసు సంయుక్త కార్యాచరణతో ఆపరేషన్ లంగ్స్ 3.0 ప్రారంభమవుతోంది : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల వాణిజ్య సముదాయాలు, మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్‌ల సెల్లార్ ఫ్లోర్లు కేవలం ప్రజా వాహనాల పార్కింగ్ సదుపాయం కోసమే జీవీ ఎంసీ అనుమతులను మంజూరు చేసిందని, పార్కింగ్ కోసం కాకుండా చట్ట విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు స్వయంగా వెంటనే తొలగించుకొని ప్రజల సౌకర్యార్థం పార్కింగ్ ల కోసం సెల్లార్ ఫ్లోర్లు వెంటనే ఖాళీ చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా వాణిజ్య భవనాల యజమానులకు, వ్యాపారస్తులకు తెలియ జేశారు. నగరంలో గల వాణిజ్య సముదాయాలు, మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్ తదితర వాణిజ్యపరమైన భవనాలలో సెల్లార ఫ్లోర్లకు కేవలం ప్రజల వాహనాల పార్కింగ్ సదుపాయం కోసమే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అనుమతులను మంజూరు చేయడం జరిగినదని కమిషనర్ తెలిపారు. అలా కాకుండా అనుమతి పొందిన సెల్లార్ల పార్కింగ్ స్థలాల్లో అనధికార వ్యాపారాలు, కార్యకలాపాలు వ్యాపారస్తులు నిర్వహిస్తూ, ఆయా పార్కింగ్ స్థలాలను దుర్వినియోగం చేస్తూ, భవన నియమావళిని ఉల్లంఘిస్తున్నారని, ప్రజల వాహనాల పార్కింగ్‌లకు ఇబ్బందులు కలిగిస్తున్నారని జీవీఎంసీకి అధికంగా ప్రజా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నగరంలో రోజురోజుకు వాహనాల రాకపోకలతో ట్రాఫిక్‌నకు అంతరాయాలు ఏర్పడుతున్నాయని, అందుకు ప్రత్యేక కారణం వాణిజ్యపరమైన భవనాల సెల్లార్లలో పార్కింగ్ సౌకర్యాన్ని ఉల్లంఘిస్తూ చాలామంది వ్యాపారాలు నిర్వహిస్తూ ఆ ప్రదేశాలను దుర్వినియోగం చేస్తున్నారని ,తద్వారా ప్రజల వాహనాలు రోడ్లపై, ఫుట్పాతులపై, అంతర్గత రోడ్లలో పార్కింగ్ చేసుకుంటూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై జీవీఎంసీ ప్రణాళికా విభాగం, పోలీసు విభాగం సంయుక్తంగా ఆపరేషన్ లంగ్స్ 3.0 ప్రత్యేక కార్యాచరణ చేపడుతూ వాణిజ్యపరమైన భవనాలలో సెల్లార్ ఫ్లోర్లలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారాలను తొలగించే కార్యక్రమం చేపట్టి, సెల్లార్ ఫ్లోర్లలో ప్రజల పార్కింగ్ నిమిత్తమై వినియోగం కొరకు సౌకర్యాన్ని కల్పించనున్నదన్నారు. అలాకాకుండా చట్ట విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారాల పై చట్టపరమైన చర్యలు జీవీఎంసీ చేపట్టనున్నదన్నారు. అలాగే ఆయా భవనాల ఆక్యుపెన్సిల అనుమతులను, వ్యాపార లైసెన్సీలను రద్దు చేయడం జరుగునన్నారు. కావున నగరంలో గల వాణిజ్యపరమైన భవనాల సెల్లార్ ఫ్లోర్లలో వ్యాపారాలను నిర్వహిస్తున్న వ్యాపారస్తులు స్వయంగా వెంటనే వ్యాపారాలను తొలగించుకోవాలని, జీవీఎంసీ చేపట్టనున్న చట్టపరమైన చర్యలకు గురికాకుండా ప్రజల వినియోగం కోసం అనుమతులు కలిగిన సెల్లార్ ఫ్లోర్లను పార్కింగ్ స్థలాలకు ఉపయోగించుకునే సౌకర్యానికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు నిరంతరం కృషి చేయాలి

### జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య

విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త



పారిశుద్ధ్యం మెరుగుకు నిరంతరం కృషి చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య జివిఎంసి ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వి నరేష్ కుమార్, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవి కుమార్, బయాలజిస్ట్ సాంబమూర్తి లతోపాటు అన్ని జోన్ల సహాయ వైద్యాధికారులు పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ శానిటరీ కార్యదర్శులతో ప్రజా ఆరోగ్య విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు నిరంతరం ప్రజా ఆరోగ్యపు అధికారులు పారిశుద్ధ్య కార్మికులు కృషి చేయాలన్నారు. రానున్న స్వచ్ఛ సర్వేక్షణకు ఇప్పటినుండే అన్ని పారామీటర్లతో సిద్ధం కావాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పారిశుద్ధ్య కార్మికులు, క్లాప్ వాహనాల హాజరను తప్పనిసరిగా పరిశీలించడంతోపాటు వ్యర్థాల సేకరణ, తరలింపు నిత్యం పర్యవేక్షించాలన్నారు. కొన్ని వార్డులలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ కార్యదర్శుల హాజరు తక్కువగా ఉంటుందని ఇదే కొనసాగితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వార్డు శానిటరీ కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలో వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి ఇకపై వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ వాహనాలు ప్రతిరోజు మూడు ట్రిప్పులు వేయాలని ఈ వారంలో చాలా సచివాలయాల పరిధిలో క్లాప్ వాహనాలు మూడు ట్రిప్పులు వేయడం లేదని అందుకు గల కారణాలను ఆయా కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పత్రికలలో, పురమిత్ర, పిజెఆరచవతీచస్ లలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పీజేఆరచవతీచస్‌లో రెండోసారి అదే సమస్య ఉత్పన్నం అయితే ఆయా సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశు సంచారం పై దృష్టి సారించి పశువులు, కుక్కలు, పందులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ పట్ల ప్రజలలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## అంతర్జాతీయ వేదికలపై వ్యక్తిగత విమర్శలు

### ఇది ముమ్మాటికీ తండ్రీ, కొడుకులు క్రెడిట్ చోరీయే : మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త



బాధ్యతగల పదవుల్లో ఉంటూ ప్రపంచ వేదికలపై రాష్ట్రంలో పెట్టుబడులు గురించి మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేయడంపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... దావోస్‌లో పెట్టుబడులు గురించి కాకుండా చంద్రబాబు పొలిటికల్ మార్కెటింగ్ చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అధికార పార్టీ తీరు బ్రాండ్ ఇమేజ్ తో కాకుండా దావోస్ కి బ్యాండ్ మేళంతో పర్యటనకు వెళ్లినట్లుందని మండిపడ్డారు. వైయస్.జగన్ హయాంలో ఒప్పందం చేసుకున్న పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తూ.. వాటిని తమ ఖాతాలోకి వేసుకోవడం ద్వారా... ముమ్మాటికీ తండ్రీ, కొడుకులు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని అమర్ తేల్చి చెప్పారు. అన్నీ తానే అనడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, తాను కట్టకపోయినా శంషాబాద్ విమానాశ్రయం, అవుటర్ రింగ్ రోడ్డు, భోగాపురం విమానాశ్రయాలను చంద్రబాబు తన ఖాతాలోకి వేసుకోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. 18 నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్రంలో సంక్రాంతి పండగలో అధికార పార్టీ నేతలో అశ్లీల నృత్యాలు నిర్వాహకులుగా మారితే... దానిపై స్పందించకపోవడం దారుణమన్నారు. చలి కారణంగా దావోస్ పర్యటనకు వెళ్లలేదంటూ తనపై మంత్రి లోకేష్ చేసిన ఆరోపణలు మీద అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని లేని పక్షంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

vsp - 11_vsp - 11.qxd 1/21/2026 12:05 AM Page 1






# పదవ తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి జనవరి 20 :( ప్రభాతవార్త)**

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు తో కలిసి పదవతరగతి పబ్లిక్ పరీక్షల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు కొరకు నియమించిన 266 మంది అడాప్షన్ అధికారులతో పాటు గిరిజిన, సాంఘిక సంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు, అన్ని మండలాల ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు



తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులు అందరూ పదిపరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు మెదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధంకావాలని, పరీక్షలు పూర్తయిన పిదపమాత్రమే ఇంటికి పంపించాలన్నారు. బాలికల హాస్టలులోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడదన్నారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతిరోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## బాధితులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**అనకాపల్లి రూరల్ జనవరి 20:( ప్రభాతవార్త)**



కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం సహాయం నిధి అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఆసరాగా నిలుస్తుందని. మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేదలను ఆర్థికంగా ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12మందికి 7లక్షల 32వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కుల అందజేశారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు , పవన్ కళ్యాణ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ జనసేన బీజేపీ పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## మంచుతో ఇబ్బంది పడ్డ వాహనదారులు

**ఎలమంచిలి జనవరి 20, ప్రభాతవార్త**



మంగళవారం ఉదయం 9 గంటలకు వస్తున్న ఘట్టమైన మంచుతో వాహన దారులు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ శీతాకాలంలో మున్సిపాలిటీ పరిధిలోను మండలం పరిధిలోను ఇంతలా మంచు ఇంకెప్పుడూ కురవలేదు. మంచు కురిసిన సమయాల్లో రహదారులు వాహనదారులు రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెల్లవారుజామున తొమ్మిది గంటలకు మంచు కురవస్తుండడంతో సమీపంలో ఉన్న మంది కూడా కనిపించనంత మంచు కప్పేసింది.

## బిజెపి కార్యాలయంలో ఆనంద్ జన్మదిన వేడుకలు..

**ఎలమంచిలి, జనవరి 20, ప్రభాతవార్త:**



పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిల్ల రమాకుమారి కేక్ కట్ చేసి ఆడారి ఆనంద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలు నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బివిఎన్ వర్మ, పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శివ, ఆడారి శ్రీధర్, సింహాద్రి శ్రీను, సుందరపు బాబ్జి, నరగాం రాము, దొడ్డి వెంకటేష్, పిల్లా ధనలక్ష్మి, బొడ్డేడ సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నగర సంకీర్తన.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ సందర్భంగా సోమవారం అమ్మవారి చిత్రపటంతో నగర సంకీర్తన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమం హారతి అందజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు కక్కిరాల సురేష్, కొత్త సందీప్ ల ఆధ్వర్యంలో నున్న వాసు ,నున్న గుప్తా, నున్న గణేష్ ,నున్న విశ్వేశ్వరరావు, నున్న లక్ష్మణ, నున్న నరసింహ మూర్తి ,పచ్చిపులుసు నగేష్, సింగంశెట్టి కిషోర్, నున్న శ్రీనివాసరావు ఆర్యవైశ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా అడారి ఆనంద్ జన్మదిన వేడుకలు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలో చినదొడ్డిగల్లు లో విశాఖ డెయిరీ బీఎంసీ నందు మంగళవారం విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, తుని యూనిట్ మేనేజర్ ఎం శ్రీను, సూపర్వైజర్ శంకర్, వేతన కార్యదర్శులు, పలువురు సూపర్వైజర్లు , పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు లు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు.

## ఆటో ఢీకొని ఒకరు మృతి

**కసింకోట, జనవరి 20, ప్రభాతవార్త;**



ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. కసింకోట ఎస్సై కే లక్ష్మణరావు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. కసింకోడ్ గ్రామం హౌసింగ్ కాలనీకి చెందిన గొలగాని దేవుడు (54) స్థానిక సరోజినీ విల్లాలో తోటమాలిగా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తూ జాతీయ రహదారి దాటుతుండగా అనకాపల్లి నుండి తాళ్లపాలెం వైపు వెళ్ళు ఏపీ 31 టి సి 7941 నెంబర్ గల ఆటో బలంగా ఢీకొట్టడంతో దేవుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అనకాపల్లి ఎన్టీఆర్ పత్రికి తరలించుగా అక్కడనుండి వైద్యులు సూచన మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్కు తరలించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం దేవుడు మరణించాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుడు భార్య కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఆర్పీలు శిక్షణ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండల మహిళా సమాఖ్య(వెలుగు) కార్యాలయం లో సి ఆర్ పిలకి నాలుగు రోజులు పాటు నాలుగు బ్యాచ్ గా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఏపిఎం శ్రీనివాసరావు ప్రారంభించారు. మండలంలో ఉన్న 2214 స్వయం సహాయక సంఘాల కు పుస్తక నిర్వహణ మెరుగైన స్థాయిలో జీవనోపాధి లు అందించే సేవలు విషయమై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశం లో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కొల్నాటి సీసీలు రాజు,కోటేశ్వర రావు,ప్రసాద్, సన్యాసిరావు, దీవెనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సభ్యులకు అవగాహన లేకుండా ముగిసిన బడ్జెట్ సమావేశాలు..

**ఎలమంచిలి, జనవరి 20, ప్రభాతవార్త :**



మున్సిపాలిటీలో ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా 2026-27 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. మంగళవారం ఆమె అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి పరిచే దిశగా అందరు సమన్వయంతో కృషి చేస్తున్నామని అన్నారు. మున్సిపాలిటీలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరం బడ్జెట్ను ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండేలా రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలకు త్రాగునీరు వీధి దీపాల నిర్వహణ ఇంజనీరింగ్ విభాగం రెవెన్యూ తదితర అన్ని విభాగాలకు సంబంధించి ఉండేలా అంచనా బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు కనీసం బడ్జెట్ పై కౌన్సిల్ సభ్యులకు పూర్తిగా అవగాహన లేకుండా సమావేశాన్ని ముగించారు. కొందరు కౌన్సిల్ సభ్యులు ఇది బడ్జెట్ సమావేశమ సాధారణ సమావేశ అన్న తేడా లేకుండా జరిగిందని వాపోతున్నారు. బడ్జెట్ సమావేశం సందర్భంగా పాలకవర్గ సభ్యులు అధికారులు కలిసి తేనేటి విందు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఆరేపు గుప్తా, కౌన్సిల్ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుసర్లపూడిలో జిల్లా స్థాయి బాలిక కబడ్డీ పోటీలు

**మాకవరపాలెం(కుశర్లపూడి) ప్రభాతవార్త :**



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కుశర్లపూడిలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో అనకాపల్లి జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది.రెండవ స్థానంలో మాకవరపాలెం జట్టు నిలిచింది.సంక్రాతి సందర్బంగా జరిగిన తీర్థం సందర్బంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు.పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు గ్రామపెద్దలు అందజేశారు. క్రీడాకారులకు గ్రామ పెద్దలు బహుమతులు సర్పంచి గండి సింహాద్రి చేతులమీదగా దుప్పట్లు పంపిణి చేసారు.గొర్లి కన్నబాబు,గండి తాతజీనాయుడు, కొల్లిబాబు, కేతిరెడ్డి బాబు, కేతిరెడ్డి అధిమూర్తి,జోగినైయుడు,రమణ, మూలయ్య నాయుడు, తదితరలు చేతుల మీదగా క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ

**(ఎస్ రాయవరం జనవరి 20 ప్రభాతవార్త )**



పెట్టు గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి చేతుల మీదుగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమంలో జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. నియోజవర్గ రథసారథి రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత సొంత నిధులతో ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగిందని. మన నియోజకవర్గంలో అనితమ్మ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మన నియోజకవర్గ చేసుకున్న పుణ్యమని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి బుజ్జి మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు రాయవరపు రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పాఠశాల కమిటీ చైర్మన్ మో ల్లి రమణ టిడిపి సీనియర్ నాయకులు కాశీ.రామకృష్ణ. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొరుప్రోలు స్మశానవాటికలో తుప్పలు తొలగింపుకు చర్యలు

**(యస్ రాయవరం జనవరి 20 ప్రభాతవార్త )**



మండలంలోని కొరుప్రోలు స్మశానవాటికలో తుప్పలు తొలగింపు నకు చర్యలు చెప్పడతామని కార్యదర్శి సత్యన్నారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ముత్తా గోవిందరావు స్మశానంలో తుప్పల తో నిండి, దహన సంస్కరణ కార్యక్రమంలు చేసేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేయడంతో స్పందించి స్మశానం ను పరిశీలించారు. స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరిగి ఉండడం చూసి వాటిని తొలగించేందుకు ఆదివారం ప్రొక్లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్మశానం లో తుప్పలు తొలగిస్తే దహన కార్యక్రమాలకు ఖాళీ స్థలం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న సాగునీరు

**(రాంబిల్లి జనవరి 20 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం గోకివాడ వద్ద ఉన్న ఆనకట్ట నుంచి వం దూరు కాలువ ద్వారా సాగునీరు పొలాలకు చేరుతుంది, ఆ పంట పొలాలకు చేరాల్సిన సాగునీరు కాలువకు గండి పడటంతో వృధా గా పోతుంది, ఆనకట్ట సమీపంలో ఉన్న ఈ కాలువకు గండిపడటంతో నీరు వృధాగా నదిలోకి పోతుంది, ఈ కాలువ కింద సుమారు 163 ఎకరాలు ఆయకట్టు ఉంది, రైతులు వరి కోతలు పూర్తి అవడంతో అపరాలు సాగు చేపట్టారు, గండి మూలంగా కాలువలో వచ్చే నీరు వచ్చినట్టుగానే నదిలోకి వృధాగా పోతుందని రైతులు వాపోతున్నారు, జలవనరుల శాఖ అధికారులుచర్యలు తీసుకొని గండిని తాత్కాలికంగా పూడ్చి సాగునీరు అందించాలని రైతుల కోరుతున్నారు.

## కృష్ణాదేవిపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**గొలుగొండ, జనవరి 20, ప్రభాతవార్త**

ఇరవై ఒక్క సంవత్సరాల ప్రాయంలో ఒకే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులంతా ప్రతి ఏటా కలుసుకుంటూ తమ ఆత్మీయ అనురాగలను పంచుకుంటూ వస్తున్నారు. అదే ఆనంద అనుభూతి మరువలేనిదని మరోక్కసారి ఆత్మీయ సమేళ్ళనం లో ఒక్కటై జ్ఞాపకాలను పంచుకున్నారు. . మండలంలో కృష్టాదేవిపేటలో మంగళవారం నిర్వహించిన తీర్థమహోత్సవం సందర్భంగా స్థానిక అల్లూరి సీతారామరాజు పార్క్లో చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులాంతా ఆప్యాతతో పాలకరించుకుని కబుర్లు చెప్పుకున్నారు. క్షేమ సమాచారాలను, ఉద్యోగ, కుంటుంబాల ఆరోగ్య సమాచారాలను తెలుసుకుంటూ, ఒకరిని ఒకరు ఆత్మీయతను పంచుకున్నారు. దాదాపు సభ్యులంతా 6 పదుల వయసు దాటిన వారే అయినా గత 21 సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేసిన చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యుల ఏకగ్రీవ తీర్మానాలతో పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక తోడ్పడుతూ, ఇక్కడ చదివిన హై స్కూల్ విద్యారులుగా ఇటీవల స్థానిక అల్లూరి విగ్రహ ఏర్పాటు కు, స్థానిక హైస్కూల్ పిల్లల క్రీడల ప్రోత్సహకాల కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో తగిన గుర్తింపు పొందిగలిగినట్టు సీనియర్ సభ్యులు దలే సత్యనారాయణ, లింగి అర్జున్ రావు, సంఘ అధ్యక్ష ,కార్యదర్శి లు పోతల శ్రీరామ్మూర్తి, సైతన్య బాబు తదితరులు కొనియాడారు. అనంతరం గ్రూప్ సభ్యులు పలువురు మాట్లాడుతూ ఎప్పటి వలే చైల్డ్ హుడ్ గ్రూప్ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రూప్ ను ముందుకు నడిపించాలన్నారు. ఈ ఆత్మీయ సమేళ్ళన కార్యక్రమంలో చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు చిటికెల తారక వేణు గోపాల్, గ్రూప్ సభ్యుల



## వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం విజయవంతం చేయాలి

**అనకాపల్లి జనవరి 20;( ప్రభాతవార్త)**



పట్టణంలోని ప్రతిష్టాత్మకమైన వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేల్పుల వీధి సీతారామ దేవాలయ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 24 శనివారం ఉత్సవం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రముఖులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఇ ప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలతో ఆలయ పరిసరాలను అలంకరించడం, విద్యుత్ దీప సెట్టింగులు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. సుమారు 10 స్టేజ్ ప్రోగ్రాములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేల వేషాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు.రాత్రి ఒంటిగంటకు పెద్ద ఎత్తున భారీ బాణాసంచా కాల్చడం జరుగుతుందన్నారు. పలుచోట్ల ప్రసాద వితరణ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ పలువురు నేతల సహకారంతో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గుడిని ప్రత్యేకంగా అలంకరించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నానేపల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు పెద్ద రెడ్ల నాగు, కోశాధికారి పోతల వెంకటరమణ, సహాయ కార్యదర్శి వేముల పాపయ్య శెట్టి పద్మనాభుని శంకర్, నరిశెట్టి చిన్న, బొద్దపు ప్రసాద్, వాకాడ బాబు, గొర్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం

**అనకాపల్లి రూరల్ జనవరి 20: (ప్రభాతవార్త)**



పట్టణంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వెండి రథంపై పట్టణ పురవీధుల గుండా మేళ తాళాలతో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు.శ్రీ కన్యకా పరమేశ్వరమ్మ వారికి కొణతాల రామకృష్ణ పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం రామకృష్ణని ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి మూలవిరాట్టుకు క్షీరాభిషేకములు, పంచామృతాలు అభిషేకం నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వుప్పల రవిజవహర్, కార్యదర్శి శ్రీధరాల సోమరాజు, కోశాధికారి కడిమిశెట్టి అచ్యుతరామయ్య,ఉత్సవ కమిటీ గ్రంధి వివిఎస్ మాణిక్యం ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హోంమంత్రి అనిత చిత్రపటానికి ఒరిస్సాలో పాలాభిషేకం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



గత ఎన్నికల్లో వలస లో ఉన్న పెన్షన్దారులకు వారు ఉన్న ప్రదేశానికి పింఛన్ తెచ్చే అందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఒరిస్సా రాష్ట్రంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చిత్రపటానికి పెన్షన్ దారులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర హోం ,విపత్తుల నిర్వాణ శాఖ మంత్రివర్యుల వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో 18 గ్రామాల మత్స్యకార సీనియర్ నాయకులు నాయకత్వంలో రాజయ్యపేట టీడీపీ సీనియర్ నాయకులు సమక్షంలో ఒరిస్సా రాష్టానికి వెళ్లి అందజేశారు. భవిష్యత్తులో పింఛన్ తీసుకునేందుకు ఇబ్బందులేకుండా పూరి, కోణార్క్, పెన్షన్ దారుల దగ్గరికి టిడిపి నాయకులు వెళ్లి బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, స్మార్ట్ రేషన్ కార్డు జిరాక్స్, పెన్షన్ బుక్ జిరాక్స్, వివరాలు సేకరించారు. ఆ వివరాలు ఆధారంగా వచ్చే నెల నుండి వారి అకౌంట్లో డబ్బులు పడేటట్లు ఎంపిటిసి పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు తోపాటు పలువురు అవగాహన కల్పించారు. మత్స్యకారులను కలిసిన వారిలో పూరి, కోణార్క్, గ్రామ పెద్దలు బొంది, అప్పారావు, ఎరిపల్లి గుర్రమ్మ, కోడ సూరిబాబు, బొంది రమణ, పిక్కి అప్పలరాజు, జగ్గ, అర్జిల్లి తాతాజీ, కొండమ్మ, మహిళలు తదితరులు ఉన్నారు.



## పేకాట శిబిరంపై దాడి: ఏడుగురు అరెస్ట్, నగదు స్వాధీనం.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పి పి.శ్రీనివాస రావు వారి ఆదేశాల మేరకు జిల్లాలో జూదానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా నక్కపల్లి సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్.ఐ మల్లేశ్వరరావు వారి సిబ్బంది చందనాడ గ్రామ శివార్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. చందనాడ గ్రామ శివార్లలో కొంతమంది రహస్యంగా పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పేకాట ఆడుతున్న ఏడుగురు (07) వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.30,200/ నగదు స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ మురళి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో చట్టవిరుద్ధమైన జూదం, పేకాట వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.

ong-6_ong-6.qxd 1/21/2026 12:05 AM Page 1






## చలి మంటల్లో పడి వృద్ధుడు తీవ్ర గాయాలు..

**కాకినాడ తరలింపు (తాటాకు పాక దగ్ధం)**

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**



చలిమంట లో పడి గిరిజనుడు తీవ్రగాయాలు కాగా, వారు నివసించే తాటాకుపాక పూర్తిగా కాలిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయితీ జి.శరభవరం గ్రామానికి చెందిన బోడోజు మంగారావు (65) అనే గిరిజన వృద్ధుడు సోమవారం రాత్రి చలికి తట్టుకోలేక మంట వేసుకుని కూర్చున్నారు. అనుకోకుండా భార్య బయటకు వెళ్లిన సమయంలో ఒక్కసారిగా మంగారావు మంటలో పడిపోయాడు. శరీరంపై ఉన్న పోలిస్టర్ చొక్కా వల్ల తీవ్ర గాయాలయ్యాయి. నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు కూడా పూర్తిగా కాలిపోయింది. భార్య ముసలమ్మ వచ్చే లోపు ఇలా జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే 108 వాహనంలో జడ్డంగి పి. హెచ్. సి కి మంగారావును తరలించారు. పైలట్ మరిణిరాజు,ఇ.యం. టి. చిట్టిబాబు లు పి. హెచ్. సి కి చేర్చేవరకూ సేవలను అందించారు. పి. హెచ్. సి డా. పావని, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మీ ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు డా. పావని వెల్లడించారు. ప్రమాద ప్రాంతాన్ని సర్పంచ్ తొంటా ఆదిరాజు పరిశీలించారు.

## రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి..

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు, రాయితీలు, భీమా పొందటానికి పట్టా ఉన్న ప్రతీ రైతు పార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జడ్డంగి రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు వి. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జడ్డంగి పంచాయితీ చిన్నయ్య పాలెం గ్రామంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించి రిజిస్ట్రేషన్ కాని రైతులు వివరాలను నమోదు చేశారు రిజిస్ట్రేషన్ అనంతరం 14 అంకె లుతో ఒక గుర్తింపు కార్డుని ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టా ఉన్న కొండపోడు రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని అన్నారు. అన్నదాత సుఖీభవ, పి. యం. కిసాన్, పంట దిగుబడి అయ్యాక ప్రభుత్వానికి అమ్మడానికి కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. యూరియా, ఇతర ఎరువులను ప్రభుత్వ రాయితీ ద్వారా పొందటా నికి కార్డు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

## నూతన మైక్ సెట్‌ను అందించిన మెగా ఉపాధ్యాయులు

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో మెగా డిఎస్సీ లో వచ్చిన నలుగురు ఉపాధ్యాయులు రాజవొమ్మంగి మండల విద్యా శాఖ కార్యాలయానికి రూ.. 10 వేలు విలువైన నూతన మైక్ సెట్ ను బహుకరించారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద నూతన మైక్ సెట్ ను మండల విద్యాధికారి కె. వి. వి సత్యనారాయణదొరకు ఉపాధ్యాయులు అందించారు. మండల స్థాయి సమావేశాలకు ఈ నూతన మైక్ సెట్ చాలా ఉపయోగకరమని యం. ఇ. ఓ. 2 సూరయ్యరెడ్డి అన్నారు. నూతన ఉపాధ్యాయులు టి. విజయభార్గవి ( శరభవరం), ఎన్ రాజేశ్వరి, బి. లీలాభవాని, కె. సుబ్బారావు ( కరుదేవపాలెం )ఔధర్యంను యం. ఇ. ఓ సత్యనారాయణదొర అభినందించారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి, యు టి. ఎఫ్ ప్రధాన కార్యదర్శి కానెం శ్రీనివాస్, ఉపాధ్యాయులు,నూతన ఉపాధ్యాయులు టి. విజయభార్గవి ( శరభవరం), ఎన్ రాజేశ్వరి, బి. లీలాభవాని, కె. సుబ్బారావు ( కరుదేవపాలెం ), సి. ఆర్పీ లు శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, విష్ణు వర్ధన్, మంగరాజు, సతీష్, సిబ్బంది ఉష, సుజాత, ఏసుబాబు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం మేట్స్ బహుకరణ

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**



శరభవరం యం. పి. యు. పి. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కోసం మంగళవారం కాతేరు తిరుమల స్కూల్ ఉపాధ్యాయులు ఎస్. రాధిక చాపలను బహుకరించారు. వీటిని ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుమల జయభార్గవికు అందించారు. ప్రక్క జిల్లా నుండి వచ్చి గిరిజన విద్యాభివృద్ధికి వస్తువులను అందించిన ఉపాధ్యాయులు రాధిక ను గ్రామస్తులు అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. ఎస్. తిరుమల జయభార్గవి, రాజేశ్వరి, 40 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి అమ్మవారి తీర్థ మహోత్సవాల్లో పోలీస్ శాఖ సహకారం

**పాడేరు,జనవరి20, ప్రభాతవార్త:**



ఈనెల 25తేది ఆదివారం జరగనున్న పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి సంక్రాంతి తీర్థ మహోత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ దీనబంధు కలసి వినతి పత్రం అందజేసినట్టు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు,ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, గూడెపు సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి వేగం కన్నా ప్రాణం మిన్న: ఎస్సై ఎల్. సురేష్

**డుంబ్రిగూడ: జనవరి: 20:( ప్రభాత వార్త):**



వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి వేగం కన్నా ప్రాణం మిన్న అని స్థానిక ఎస్సై ఎల్ సురేష్ చెప్పారు. మండలంలోని కిలోగూడ గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్ద్ ర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణపై గిరి యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వాహనదారులు వారి యొక్క గమ్యాన్ని చేరుకోవడానికి మిక్కిలి వేగంగా ప్రయాణం చేసే సమయంలో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన చెప్పారు. ద్విచక్ర వాహనాలు ఇతరవాహనాలు నడిపే డ్రైవర్లు అతివేగం కాకుండా సురక్షితంగా వాహనం నడిపి గమ్యాలకు చేరాలని ఆయన సూచించారు. అదేవిధంగా యువత గంజాయి జోలికి మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన చెప్పారు. అటువంటి చట్ట వ్యతిరేకాలకు తావిస్తే అటువంటి వ్యక్తులపై కఠినమైన ఎన్ డి పి ఎస్, యాక్ట్, పీ డి యాక్ట్, పి ఐ టి ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు అర్జీలను ఇవ్వండి

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్, వికాశ తరంగణి సంయుక్తంగా ఆదివాసీ ప్రాంతంలో 216 జంటలకు సామూహిక వివాహాలను జరిపించడం జరుగుతుందని దార్మిక సంస్థల సేవా ప్రతినిధి డి. వి. డి ప్రసాద్ తెలిపారు. ఈనెల 30 తేదీ లోపు వివాహ ధరకాస్తులను పూర్తి చేసి అందించాలన్నారు. వివాహం చేసుకోలేక ఇబ్బంది పడే వారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. సాంప్రదాయ బద్దంగా ప్రత్యక దైవ స్వరూపులుశ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో వారి చేతుల మీదుగా తాళి బొట్టు అందించి అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదిస్తారని అన్నారు. వివాహాలు అనంతరం విందు కూడా ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు..9492673017, 6281748119 సంప్రదించాలన్నారు.

# పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్స్, సర్వే సమస్యలను త్వరగా పూర్తిచేయాలి

- పిజిఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులు వెంటనే అర్జీదారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలి
- జిల్లాలో పెండింగ్ ఉన్న రెవెన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

**పాడేరు, జనవరి 20, (ప్రభాతవార్త):**



జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, సర్వే సమస్యలను మూడు రోజుల లోపు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీ పూజ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ గా రెవెన్యూ సంబంధిత సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, రీసర్వే, సంబంధిత సమస్యలు అధికారులను మండల తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జాయింట్ కలెక్టర్,ఆర్ డి వో లాగిన్ లో పెండింగ్ ఉన్న ఫైల్స్ పూర్తి చెయ్యాలి, రెవిన్యూ సంబంధిత సమస్యలపై ఆమండల తహసిల్దార్, ఇతర సిబ్బంది పర్యటించి రెవెన్యూ దస్త్రాలపై ప్రత్యక్ష పర్యవేక్షణ జరిపి సంబంధిత అర్జీ దారులతో మాట్లాడి సమస్యను నిర్లక్ష్యం చెయ్యకుండా పరిష్కరించాలి. నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలన్నారు. జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన జటిలమైన సమస్యలను సిసిఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్లడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి సచివాలయ సిబ్బంది, వీఆర్వో సర్వేయర్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చినటువంటి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, అలాపరిష్కారించకపోవడం వల్ల మన జిల్లాకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంలోను వెనుకబడి ఉన్నదని అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో రేషన్ పంపిణీ,స్మార్ట్ కార్డులు పంపిణీ శత శాతం పూర్తి చేయాలని, కొన్ని మండలాల్లో పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. మండలాల్లో పెండింగ్ ఉన్న చౌక దుకాణాల రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాలకు సంబంధించిన రెన్యూవల్ దస్త్రాలు ఇంకా పరిష్కరించాలని, వెంటనే సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు త్వరగా తీసుకోవాలని లేకుంటే మీయొక్క డీలర్ కు సంబంధించిన అనుమతి రద్దు అవుతుందని హెచ్చరించారు. గృహ నిర్మాణాలు నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు, ఆర్ ఓ ఎఫ్ పట్టలకు సంబంధించిన పట్టాదారు లకు వివరిస్తున్నారు. ఆలా వివరించకపోవడం వల్ల వివిధ కాల్స్ తగ్గుతుందని తెలిపారు. మండలాల్లో పెండింగ్ ఉన్న నాలా కలెక్షన్లు పూర్తి చేయాలని మండల్ తహసీల్దార్లకు ఆదేశించారు. ఈనెల 25న జాతీయ ఓటర్స్ దినోత్సవ కార్యక్రమం ఉన్నందున అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, ఓటర్స్ దినోత్సవం 25వ తారీకు సెలవు రోజు అనగా ఆదివారం కావున అందుకు సంబంధించి స్కూల్ యజమాన్యంతో మాట్లాడుకుని, ర్యాలీలో పాల్గొనే అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడుకుని సంసిద్ధం చేసుకుని ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయం ఉద్యోగులతో అత్యవసర సమావేశం

**పాడేరు,జనవరి20, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో అత్యవసర సమావేశం నిర్వహించినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. జిల్లా పరిధి ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ కనబరుస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుచున్న రోజువారి సేవల రిపోర్టులను వెబ్ పోర్టల్ లో పరిశీలించాలని, శత శాతం నమోదు జరుగని కేంద్రాలను గుర్తించి సంబందిత సిబ్బందితో మాట్లాడి పూర్తిచేయాలని ఆదేశించారు. పి.హెచ్.సి పరిధిలో అందిస్తున్న రోజువారి వైద్య సేవలను వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఈ విషయమై క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షలు నిర్వహించి సమయానికి పూర్తిచేయాలని డి ఎం అండ్ హెచ్ ఓఅన్నారు. అత్యవసర వైద్యం కొరకు పి.హెచ్.సి అంబులెన్స్ సేవల కొరకు హెల్త్ కాల్ సెంటర్ ఫోన్ నం. 6303921374 కు సంప్రదించాలని, 108 అంబులెన్స్, బైక్ అంబులెన్స్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన సదుపాయాన్ని అందుబాటులో ఉంచడం జరిగిందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా.నాయక్ కోరారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తో పాటు కార్యాలయం వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యూరు తాసిల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్ ఆకస్మిక మృతి!

**గుండెపోటుగా ప్రాథమిక నిర్ధారణ.. ఆర్డీవోతో సహా ఇతర అధికారుల సందర్శన**

**కొయ్యూరు జనవరి 20 ప్రభాతవార్త**



కొయ్యూరు మండల తహసిల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్ మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఆకస్మికంగా మృతి చెందారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ తాసిల్దార్ గా పని చేస్తున్న ఎస్ఎల్వీ ప్రసాద్ మంగళవారం ఉన్నతాధికారులతో జరగనున్న విసిలో పాల్గొనేందుకు హడావుడిగా కార్యాలయానికి వచ్చి, అకస్మాత్తుగా ఆయాసానికి గురవడంతో కార్యాలయ రెవిన్యూ ఉద్యోగులు తాసిల్దారును వెంటనే స్థానిక రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే గుండెపోటుకు గురై అపస్మారక స్థితిలోకి చేరుకున్న తాసిల్దారు ప్రసాద్‌ను బ్రతికించేందుకు వైద్యాధికారులు స్నేహలతారెడ్డి, జగదీష్ నాయక్, ఇతర వైద్య సిబ్బందితో కలిసి సిపిఆర్ చేస్తూ విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేక తాసిల్దార్ ప్రసాద్ మృతి చెందినట్లు



ధ్రువీకరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పాడేరు డిఆర్ఓ లోకేశ్వరరావు, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ, మాజీ ఎంపీపీ గొలిసింది సత్యనారాయణ, అన్ని శాఖల మండలాధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆసుపత్రికి చేరుకొని నివాళులర్పించారు.డిటి కుమారస్వామి, ఆర్ ఐ రాజన్నదొర, వీఆర్వోలు వీఆర్ఏలు పరిస్థితిని ఆద్యంతం సమీక్షించి మృతదేహాన్ని తాసిల్దార్ స్వగ్రామమైన ధవలేశ్వరం తరలించే ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా మృతుడు తాసిల్దార్ ప్రసాద్ కు భార్య, కుమారుడు కుమార్తె సంతానం ఉన్నట్టు తెలిసింది.

## రోడ్లు నిర్మాణాలకై జిల్లా కలెక్టర్‌కు బిజెపి నేతల వినతి

**కొయ్యూరు, జనవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని అంతాడ పంచాయితీలో కొన్ని గ్రామాలు రహదారులు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలు సింగధార, ఎద్దు మామిడి, గంపరాయి, దేకురాయి గ్రామాల ప్రజలు, స్థానిక నాయకులు అనేకసార్లు కలెక్టర్‌కి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇంతవరకు రహదారులు మంజూరు కాకపోవడంతో కోపరేట్ బ్యాంకు డైరెక్టర్ రీమల చంద్రరావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు మట్టం శాంత కుమారి, రాణి రవి నాయకులతో కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు. వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలని, ఫారెస్ట్ అధికారులతో కూడా మాట్లాడమని కలెక్టర్‌తో విన్నవించామన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా రహదారులు అభివృద్ధి ఇక మీదట ఆలస్యం కాకుండా అభివృద్ధి చేస్తామని కోపరేట్ సొసైటీ డైరెక్ట రీమల చంద్రరావు ప్రకటనలో తెలిపారు.

## వెలుగు కార్యాలయంలో " ఈనారీపై శిక్షణ"

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త**



ప్రతీ మహిళ పొందుతున్న రుణలబ్ధి, పొదుపు లక్ష్యలను చెప్పడమే ఈ నారీలు చేయాల్సిన ప్రధాన విధులను రాజవొమ్మంగి వెలుగు ఏ. పి. యం. రామాంజనేయులు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన ఈనారీలు, సిఆర్పీలు, వి. ఓ ఏ లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రతీ నెలలో 8 రోజులు పాటు గ్రామాల్లో మహిళా సంఘాలు వద్దకు వెళ్లి వారి పొదుపు, అప్పులు వివరాలను వ్రాసి ఈనారీలు, సి ఆర్పీలు కూడా వివరించాలని సీసీ రామకృష్ణ అన్నారు. ఈనారీలు చేయాల్సిన పనులను తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, మండల మహిళా కార్యదర్శి సాగిన దేవి, ఏ. పి. యం. రామాంజనేయులు, సీసీ లు రామకృష్ణ, లింగమ్మ, చిలకమ్మ, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, 90 మంది వి. ఓ ఏ లు, ఈనారీలు, సి ఆర్పీలు పాల్గొన్నారు.

## టోల్ గేట్ చార్జీలు తక్షణమే రద్దు చేయాలి

**హుకుంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



ఆర్టీసీ బస్సు ప్రయాణికుల నుండి వసూలు చేస్తున్న టోల్ గేట్ ఛార్జీలు తక్షణమే రద్దు చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారుఆయన సందర్భంగా మాట్లాడుతూ పాడేరు ఆర్టీసీ బస్సు ప్రయాణికుల నుండి రోజు 10 రూపాయలు అదనంగ టోల్ ఛార్జీలు వసూలు చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పాడేరు నుండి అరకువేలి సాధారణ బస్ చార్జి 50 రూపాయలు కాగా ఇటీవల పెదగరువులో హైవే 516 రోడ్డు టోల్ గేట్ ప్రారంభం అయిన తర్వాత పాడేరు ఆర్టీసీ బస్సు ప్రయాణికుల నుండి బస్ టిక్కెట్ లో టోల్ ఛార్జీ 10 రూపాయలుతో 60 రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసులు,విద్యార్థులు, రోజువారికూలికెళ్లే వారు రోజు ప్రభుత్వ ఆర్టీసీ బస్సులో ఆధారపడి ఎక్కువగ ప్రయాణం సాగిస్తారని అదనపు టోల్ ఛార్జీ వసూలతో గిరిజన ప్రజలకు రోజువారి అదనపు బారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల సిపిఎం పార్టీ నేతలు టీ. కృష్ణారావు,కె. సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు ఈనార్థీ వ్యవస్థ

**అడ్డతీగల, జనవరి 20 (ప్రభాతవార్త):**



పోలవరం జిల్లా అడ్డతీగలలోని వెలుగు కార్యాలయంలో గ్రామీణ మహిళల అభివృద్ధి లక్ష్యంగా ఈనారీ / సీఆర్ప్తి వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీవో బి. అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి పేద మహిళ అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలు సకాలంలో చేరవేయడమే ఈ వ్యవస్థ లక్ష్యమని అధికారులు తెలిపారు. స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, ఉన్నతి, వ్యవసాయేతర జీవనోపాధి పథకాల అమలుపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈనార్థీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, వీఓఏలు, ఈనారీ, సీఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 5వ షెడ్యూల్ ఏజెన్సీ ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి

*- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్*


**పాడేరు,జనవరి20, ప్రభాతవార్త:**



ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో పాడేరు ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారా యణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మపుడాల్ మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో 100 ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇవ్వడం జరిగిందని హామీ అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆదివాసి నిరుద్యోగులు గత మెగా డీఎస్సీలో సుమారు 5 వేల మందికి ఆదివాసీ అభ్యర్థులు తీవ్ర నష్టం జరిగిందని దీని ఫలితంగా ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి తీవ్ర నిరాశకు గురియ్యారన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఐటీడీఏ ల పరిధిలో ప్రాజెక్ట్ అధికారి పర్యవేక్షణలో ఆదివాసీ ప్రత్యక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసి ప్రాంతంలోఆదివాసి అభ్యర్థులకు ఉద్యోగ నియా మకాలు చేపట్టాలని ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం చాలా బాధాకరం ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలో 100ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి ప్రాంతంలో ప్రత్యక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థు లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు డిపి శంకర్, రాము, ప్రశాంత్, ఎస్ఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు బోండా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చురుగ్గా పశుఆరోగ్య శిబిరాలు..!

**కొయ్యూరు, జనవరి 20 ప్రభాతవార్త**



మండలంలోని నడింపాలెం గ్రామ పంచాయతీలో మంగళవారం డా.కె రాజేష్ కుమార్ మరియు డా. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. రానున్న 11 రోజులలో మండలంలోని అన్ని పంచాయతీలలో పశువులు మరియు జీవాలకు నట్టలు నివారణ మందులను ఉచితంగా అందిస్తామని తెలిపారు. మంగళవారం 68 పశువులకు చికిత్స, 120 పెద్ద పశువులకు 39 దూడలకు, 219 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు, మరియు 110 కోళ్లకు టీకాలు వేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడింపాలెం గ్రామ సర్పంచ్ రాంబాబు, పెస కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పశుసంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

### చింతపల్లి వైద్య ఆరోగ్యశాఖలో వెలుగు చూసిన

# రూ.6 కోట్ల 72 లక్షల నిధుల భారీ కుంభకోణం

- బాధ్యులైన 8 మంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిపై క్రిమినల్ కేసులు
- చింతపల్లి ఎస్పీ సమక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- వివరాలు వెల్లడించిన అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్

**జీ.కే వీధి/పాడేరు, జనవరి 20 (ప్రభాతవార్త):**



అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి ఉపఖజానా కార్యాలయం పరిధిలో వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.2011 నుంచి 2015 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన రూ.6 కోట్ల 72 లక్షల 27 వేల 422 రూపాయల ప్రభుత్వ నిధులు అక్రమంగా వినియోగించబడ్డాయని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.కృష్ణమూర్తి నాయక్ అధికారికంగా వెల్లడించారు. ఈ వ్యవహారంపై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (విజయవాడ) జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, అప్పట్లో చింతపల్లి ఉపఖజానా పరిధిలో విధులు నిర్వర్తించిన 8 మంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నిధుల దుర్వినియోగం వల్ల ప్రభుత్వానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.ఈ కుంభకోణంలో భాగంగా అప్పటి చింతపల్లి వైద్యాధికారిణి డాక్టర్ టి. అరుణ దేవి,సప్పర్ల, దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారి డి. మహేశ్వర రావు, పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి. ప్రవీణ్,చింతపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ బి.ధర్మేంద్ర, కోరుకొండ పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ షేక్ హుస్సేన్, హుకుంపేట పీహెచ్‌సీ ఎంపిహెచ్‌డబ్ల్యుజె వి. కొండలరావు,హుకుంపేట పీహెచ్‌సీ ఎంపిహెచ్‌డబ్ల్యు బొడ్డేటి జగ్గారావు, కోరుకొండ ఎంపిహెచ్‌డబ్ల్యూఎఫ్ జి. సంజీవి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నిధుల దుర్వినియోగ వ్యవహారంలో మొత్తం 65 మంది నిందితులు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు. వీరిలో కొంతమంది ఇప్పటికే మృతిచెందగా, మరికొంత మంది ఉద్యోగ విరమణ పొందినట్లు పేర్కొన్నారు. మిగిలిన నిందితులపై ఇప్పటికే కేసులు నమోదు చేసి న్యాయస్థానాల్లో విచారణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఏడుగురు నిందితులపై విజయవాడలో కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ప్రభుత్వ నిధుల భద్రతపై తీవ్ర ప్రశ్నలు రేకెత్తిస్తున్న ఈ కుంభకోణంపై పూర్తిస్థాయి దర్యాప్తు పూర్తయ్యాక మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు.

ong-8_ong-8.qxd 1/21/2026 12:06 AM Page 1



## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు భాగంగా నెల రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాన్ని అనుసరించి మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది .నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్ అన్సారి ,డీజీఎం సాయినాథ్ ల పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. రహదారి ప్రయాణికులతో పాటు వాహనదారులు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. దృష్టి దోషం ఉన్న వారిని గుర్తించారు. వారికి కంటి అద్దాలు అందజేస్తామని నేషనల్ హైవే అధికారులు చెప్పారు.

## అత్యంత వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి జాతర.. తరలి వచ్చిన భక్తులు

(నక్కపల్లి/ అడ్డు రోడ్డు/ ప్రభాతవార్త)



మండలం లోని ఉద్దండ పురం కాగిత గ్రామాల్లో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి జాతర అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం స్వామి వారికి విశేష పూజలు అనంతరం, స్వామివారి ఉత్సవ విగ్రహాలను కేరళ సాంప్రదాయ వాయిద్యాలతో స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం పలు భజన సంఘాలు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయంలో భజన కార్యక్రమాన్ని పోటాపోటీగా నిర్వహించారు. సాయంత్రం ప్రదర్శించిన కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రసన్నాంజనేయ స్వామి వారిని పాయకరావుపేట నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు వీటితోపాటు పలు రాజకీయ పార్టీలు చెందిన ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పంచాయతీలకు ట్రాక్టర్ల పంపిణీ.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పారిశుధ్య నిర్వహణలో భాగంగా గ్రామంలో ఉన్న చెత్తను బయటకు తొలగించేందుకు మండలంలోని పలు పంచాయతీలకు మంజూరైన ట్రాక్టర్లను మంగళవారం ఎంపీడీవో చైతన్య ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా మండలంలోని వేంపాడు సర్పంచ్ ఏడిద నూక రత్నం కు తాళాలు అందజేశారు. ఈ మేరకు రాజయ్యపేట ,పెద్ద తీనార్ల ,దేవవరం, గుడిచర్ల, ఉద్దండపురం, డియల్ పురం, పంచాయతీలకు ఈ ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,వెలగ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, అదనపు ఎంపీడీవో చలపతిరావు, ఎంపీటీసీ సభ్యులు గొర్ల దుర్గ ,మెరుగు నాగేశ్వరరావు ,సర్పంచ్ ప్రగడ వీరబాబు, సర్పంచ్ కాళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి జయప్రకాష్, పివిపి రాజశేఖర్ ,ఏడిద సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## భూములు రీ సర్వే రైతుల సమక్షంలో జరగాలి..

- మండల పరిషత్ సమావేశంలో సభ్యులు వినతి.! సమస్యలపై చర్చ..

(నక్కపల్లి, ప్రభాతవార్త)







భూములు రీ సర్వే ఆయా గ్రామాల్లో ముందుగా రైతులకు అవగాహన కల్పించడంతోపాటు రీ సర్వే చేసేటప్పుడు ఆ భూమికి సంబంధించిన రైతు సమక్షంలో సర్వే చేయలే తప్ప రైతు లేకుండా రీ సర్వే చేయడానికి వీలులేదని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మంగళవారం ఎంపీడీవో చైతన్య ఆధ్వర్యంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పిఎసిఎస్ అధ్యక్షులు విన్నవించుకున్నారు. ఎంపీడీవో చైతన్య శాఖల వారీగా సమావేశం లో చర్చిస్తుండగా పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగ శ్రీనివాసరావు, సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ,కొండ్రకాసులు తదితరులు మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహన కల్పించకుండా భూములు రీ సర్వే చేయడం వలన నష్టపోతున్నారని ,ఉపమాక గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలు, కాగిత గ్రామం లో ఈ సమస్యలు ఉన్నాయని అవగాహన కల్పించాలని కోరారు. ఆ విధంగా రీసర్వే వేగవంతం చేయాలని కోరారు. స్పందించిన తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి మాట్లాడుతూ తప్పనిసరిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించడం జరిగిందని ఏ ఒక్క సమస్య కూడా ఆలస్యం కాకుండా పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఉపమాక గ్రామానికి డంపింగ్ పార్కు స్థలం కేటాయించాలని సర్పంచ్ ప్రగడ వీరబాబు కోరగా తక్షణమే స్థలం కేటాయిస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ప్రశాంతమైన మండలంలో స్నేహపూర్వకంగా పనిచేయాల్సిన కొంతమంది అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని సభ్యులు ఆరోపించారు. ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు తో పాటు కుంచె మధు సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ సంస్థ పేరు చెప్పి ఆగడాలు పెరిగిపోతున్నాయని, సొంత భూముల్లో కూడా మట్టి తోలుకోలేని పరిస్థితి వచ్చిందని సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ విధంగా గ్రామాల్లో ఎవరైనా వ్యవహరిస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పెద్ద తీనార్ల గ్రామంలో సర్వేనెంబర్ 127/4లో సీలింగ్ భూమిని రికార్డులు మార్పు చేశారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆ పట్టాను రద్దుచేసి క్రైస్తవుల స్మశానానికి స్థలం కేటాయించాలని సర్పంచ్ మైలపల్లి శ్రీనివాస్ కోరారు. స్పందించిన తాసిల్దార్ తక్షణమే విచారణ జరిపి పట్టా రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని పంచాయతీ తీర్మానాలు లేకుండా మంజూరు చేసిన గోకులం షెడ్లను విషయంలో విచారణ జరిపించాలని ఎంపీటీసీ గోవిందరావు డిమాండ్ చేశారు. షెడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఏపీవో భాగ్యలక్ష్మి సభ దృష్టికి తీసుకువచ్చారు. భారీ వాహనాల కారణంగా అధ్వానమైన రహదారులను పాడవుతున్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. 30 టన్నులు సామర్థ్యం కలిగిన రహదారుల్లో 70 టన్నుల వరకు భారీ వాహనాలు వస్తున్నాయని దాని కారణంగా రహదారులు పాడుతున్నాయని ,తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వస్తున్న వాహనాలపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నక్కపల్లి పంచాయతీ పరిధిలో మురుగునీరు ఉపమాక వెంకటేశ్వర స్వామి పుష్కరణిగిరిలోకి వస్తుందని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బుజ్జి అధికారులకు సూచించారు. పీఎం స్కీం ద్వారా 1598 గృహ నిర్మాణాలకు లబ్ధిదారులు ఎంపిక చేయడం జరుగుతుందని ఏఈ జగన్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సభలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, మనకి ఆమె ఒక నిధి అని అన్నారు. ఆ దశలో ప్రజాప్రతినిధులు అధికారులు కలసికట్టుగా ముందుకు నడిచినప్పుడు మంచి ఫలితాలు సాధించగలుగుతామని అన్నారు. సభకు రాని అధికారులకు నోటీసులు జారీ చేస్తామని ఎంపీడీవో చైతన్య చెప్పారు. అనంతరం శాఖల వారిగా సమావేశంలో చర్చ జరిగింది వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి లాంటి అధికారి మండలంలో పనిచేయడం అందరి అదృష్టమని, అటువంటి అధికారి కొద్ది రోజుల్లో పదవీ విరమణ చేస్తున్నారని తెలియడం బాధాకరమని ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు, కాసులు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగ శ్రీనివాసరావు ,సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ మండలంలో జెడీవీల నెలకొన్న పరిస్థితులను పూర్తిస్థాయిలో పరిశీలించి స్నేహపూర్వకమైన వాతావరణం నెలకొల్పుటట్లు అందరూ కృషి చేద్దామని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ ,అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, మండల కో ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ళ శ్రీనివాస్ ,అయినంపూడి చిన్న పేర్రాజు, ఏడిద సూర్యనారాయణ, పిక్కి అప్పల నరస తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

అనకాపల్లి,జనవరి 20:(ప్రభాతవార్త)

2026 సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహించబడనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు జనవరి 24వ తేదీ నుంచి సంబంధిత కళాశాలలలో అందుబాటులో ఉంటాయి. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కోసం "మనమిత్ర" వాట్సాప్ సేవను ప్రవేశపెట్టింది. విద్యార్థులు 9552300009 నెంబర్‌కు "హాయ్" అని మెసేజ్ పంపడం ద్వారా హాల్ టికెట్‌ను పొందవచ్చు. ఈ సేవను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మజ్జి వినోద్ బాబు కోరారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలపై ఏవైనా సందేహాలు ఉంటే, విద్యార్థులు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 83099 18638 ను సంప్రదించాలని తెలిపారు.

## అల్లూరి జిల్లాలో కేంద్ర నోడల్ అధికారి పర్యటన: అభివృద్ధి పనుల సమీ

పాడేరు/అరకులోయ జనవరి20, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేంద్ర నోడల్ అధికారి మరియు పీఎం డీడీకేవై జాయింట్ సెక్రటరీ టూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ వారు అమిత్ సింగ్లా, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ తో కలసి పర్యటించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మరియు వ్యవసాయ అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అరకు వ్యాలీలోని ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను సందర్శించి విత్తన, ఎరువుల నమూనాల విశ్లేషణ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. తుడుము గ్రామంలో కూరగాయల సాగును పరిశీలించి, సాగునీటి సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన





ఆయన, ఇరిగేషన్ శాఖ ద్వారా తగినన్ని చెక్ డ్యామ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్నలబుడులో కాఫీ తోటలను, డొంబ్రిగూడ మండలం కొర్రాయి గ్రామంలో అవకాడో, అల్లం మరియు మిర్చి పంటలను ఆయన పరిశీలించారు. అలాగే గంజాయిగూడలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని సందర్శించి, ప్రకృతి వ్యవసాయ ప్రదర్శనను, బీజామృతం తయారీ విధానాన్ని ఆసక్తిగా గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరకు గంజాయిగూడ లో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని సందర్శించి, కుర్ర అమల దేశీయ కోళ్ల పెంపకం పై ఆమెతో ముచ్చటించారు. అరకు వ్యాలీలోని హరిత రిసార్ట్స్‌లో జిల్లా కలెక్టర్, వ్యవసాయతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పీఎం డీడీకేవై పథకల అమలు, మౌలిక సదుపాయాలు మరియు వ్యవసాయ రుణాల పరిష్కారం, పీఎం కిషన్ కె సి సి వంటి కన్వర్జెన్స్ పై సమీక్షించి, వాటి పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులపై అరకు కాఫీ, మిరియాలు, పసుపు, రాజ్మా చిక్కుడు వంటి ఉత్పత్తులపై వివరించారు. అరకు కాఫీ నాణ్యత పై కాఫీ రైతులకు ఇచ్చే ప్రోత్సాలపై ఆయన క్షుణ్ణంగా వివరించారు. పాడేరు మండలం, కుమ్మరి పుట్టు గ్రామ పాడి రైతు లతో మాట్లాడుతూ పాల దిగుబడి, ఉత్పత్తి మరియు పాడిపశులకు ఏర్పాటు చేసిన షెడ్స్ నిర్మాణాలపై పాడి రైతులను అడిగి తెలుసుకున్నారు. కరకపూర్ లో వాసన్ ఎన్జీవో ల సహకారంతో నిర్మించిన ఎలివేటెడ్ గోట్ షెడ్స్ ను పరిశీలించి మేకల ఉత్పత్తి, వాటిపై ఆదాయ దిగుబళ్ళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేడు లంబసింగిలో బస చేసి అమిత్ సింగ్లా ఈనెల21 వ తేదీ (బుధవారం తాజంగి, రాజపాకల ప్రాంతాల్లో పర్యటించనున్నారు. అక్కడ ఎఫ్‌పీవోలు మరియు కలెక్షన్ సెంటర్ల పనితీరును స్వయంగా పర్యవేక్షించనున్నారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశు వర్ధక శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లాకు సంబంధించిన వ్యవసాయ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## నూతన చర్చ్ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

గూడెం కొత్త వీధి జనవరి 20 (ప్రభాతవార్త)



జీకే వీధి మండలం జర్రెల పంచాయితీ పరిధిలో గల కొండకించంగి గ్రామంలో చర్చ్ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి. స్థానిక పాస్టర్ ఆహ్వానం మేరకు మండల అధ్యక్షులు గిరి ప్రసాద్, ఎంపీపీ కుమారి మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు ఈ సమాజానికి ప్రస్తుతం ఎంతో అవసరం అని, ప్రతీ ఒక్కరు జీవితం లో అధ్యాత్మిక జీవితం గడపాలని, యేసు క్రీస్తు ఈ ప్రపంచ మానవాళికి చూపించిన ప్రేమ, కరుణ, జాలి, క్షమా గుణం దయాగుణం, సమాధానం వంటి విషయాలు ప్రతీ ఒక్కరు పాటించాలి అని కోరడమైనది. ఈ కార్యక్రమం లో జీకే వీధి మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, జీకే వీధి వైస్ ఎంపీపీ లోత దేముడు, మండల కార్యదర్శి ముప్వల చిన్నబ్బాయి, జర్రెల పంచాయితీ వైసీపీ పార్టీ అధ్యక్షులు కరణం గోపాల్ కృష్ణ, పంచాయితీ ప్రధాన కార్యదర్శి జోభ స్వామి నాధం, సీనియర్ నాయకులు వంతల రాజారావు, గెమ్మెల సూరిబాబు,స్థానిక పాస్టర్ కొర్ర హనోక్,చింతపల్లి డివిజన్ క్రిస్టియన్ పెల్లోషిప్ అధ్యక్షులు పాతూను డేవిడ్ రాజు మరియు దైవ జనులు ,పేతురు, జాన్ విక్టర్, జాన్ బాబు,సైమన్, స్టిఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలు రైతులకు చాలా ఉపయోగం..

- ఏ.యం.సి చైర్మన్ ఎల్. లక్ష్మణరావు

రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త



ప్రభుత్వ పశు వైద్య శిభిరాలు వల్ల రైతులకు చాలా ఉపయోగకరమని ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. మంగళవారం శరభవరం పంచాయితీ వనకరాయి గ్రామంలో ప్రభుత్వ పశు వైద్య శిభిరాన్ని డా. తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశుసంక్షేమ పధకాల పోస్టర్లను అందరూ ఆవిష్కరించారు. పశువులు బీమా ఉపయోగాలను డా. తరుణ్ కుమార్ వివరించారు. 200 మేకలకు నులిపురుగులు వల వ్యాధికి గురవ్వకుండా ముందస్తుగా డీ వార్మింగ్ ను సచివాలయ సహాయకులు వేశారు. 20 పశువులకు వైద్యసేవలను అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మీ, ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, డా. తరుణ్ కుమార్, సచివాలయాల పశు వైద్య సహాయకులు కిరణ్, రాజు, వెంకటేష్, తరుణ్, పండు, వంశీ, రైతులు పాల్గొన్నారు. 21 తేదీ బుధవారం కిర్రాబు, గడుఒకుర్తి పంచాయితీ కేంద్రాల్లో పశువైద్య శిభిరాలను నిర్వహించడం జరుగుతుందని డా. తరుణ్ కుమార్ వెల్లడించారు.

## మండల స్థాయి స్పెల్ బి క్విజ్ పోటీలు

( ఎస్ రాయవరం జనవరి 20 ప్రభాతవార్త )



ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్పెల్ బి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పెన్నాడ అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల భాషా నైపుణ్యాల అభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తుందనన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోని అందరు విద్యార్థులు అర్హులుఅయినా వారు పోటీలో అంశాలు మౌఖికం మరియు లిఖితం. పదాల అర్థం.వినియోగం ఉచ్చారణ, ప్రవాహం, ఖచ్చితత్వం పై ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 6గురు విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.వీరిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శ్రీరాంమూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఎస్ ఎస్ ప్రశాంతి. ఏం.సత్యనారాయణ. ఉపాధ్యాయులు రవి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన నువ్వులు దిగుబడి

(రాంబిల్లి జనవరి 20 ప్రభాతవార్త)





నువ్వుల దిగుబడిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బిసిటి కెవికె శాస్త్రవేత్త శైలజ కుర్ర కోరారు, మండలంలో హరిపురం బీసీటీ కెవికెలో మంగళవారం రబీ నువ్వుల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ సీడ్స్ (ఎన్.ఎం.ఈ.ఓ ఆయిల్ సీడ్స్) పథకంలో భాగంగా నూనె గింజల పంటల సాగులో దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు, నూనె గింజల సాగులో సింగిల్ సూపర్ ఫా స్పేట్ రూపంలో భాస్వరాన్ని ఎకరాకు 50 కిలోలు ఆఖరి దుక్కులో వేసుకోవాలని భూసార శాస్త్రవేత్త బుర్ల. శ్రీహరి రావు చెప్పారు, ఇలా చేయడం వలన నూనె శాతాన్ని పెంచవచ్చని చెప్పారు, విత్తిన 48 గంటలలోపు ఎకరాకు లీటరు పిండి మిథాలిన్ కలుపు మందును పిచికారి చేయడం ద్వారా కలుపును నివారించవచ్చని సూచించారు, కనీసం రెండుసార్లు తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా దిగుబడిని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు, తెగుళ్ళ నియంత్రణకు ట్రైకోడెర్మా వా డే విధానాన్ని చీడపీడల నియంత్రణ గురించి సేద్య శాస్త్రవేత్త డా.వాన ప్రసాదరావు వివరించారు, ఈ శిక్షణలో వ్యవసాయ యాంత్రీకరణ శాస్త్రవేత్త శ్రీ కాంతా గౌడ మరియు కసింకోట, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల రైతులు 80 మంది పాల్గొన్నారు.

## మీతో మేము" కార్యక్రమంతో మండలంలో కూటమి యువ నాయకుల పర్యటన ప్రారంభం

ముంచంగిపుట్టు జనవరి 20 (ప్రభాతవార్త)



మీతో మేము" అనే నినాదంతో అరకు నియోజకవర్గ పరిధిలోని మండలాలు, గ్రామాలను కలుపుతూ కూటమి యువ నాయకులు నియోజకవర్గ పర్యటనలను ప్రారంభించారు. బీజేపీ యువ నాయకులు వంతల దేవదాసు మరియు అరకు అసెంబ్లీ జనసేన ఇంచార్జ్ శెట్టి చిరంజీవుల సారథ్యంలో పంచాయతీ స్థాయిలో ప్రజలతో నేరుగా మాట్లాడి, స్థానిక సమస్యలకు పరిష్కార మార్గం సుగమం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల బీజేపీ అధ్యక్షులు కొర్ర సుబ్బారావు, మండల జనసేన అధ్యక్షులు రెయ్యల శ్రావణ్ ల ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు మండలంలోని కించాయిపుట్టు పంచాయితిలో పెద్దపుట్టు, మాకవరం పంచాయతీ మేభ, బరడ, లక్ష్మీపురం పంచాయతీ కేంద్రాలలో, బుంగపుట్టు పంచాయతీ కొజ్జిరిగూడ, బుంగపుట్టు గ్రామాల్లో కూటమి నాయకులు పర్యటించారు. గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా ప్రజల వద్ద నుండి అడిగి తెలుసుకుని వారి నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. పార్టీలకు అతీతంగా గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతుండగా, ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.



ప్రజల నుంచి వినతుల రూపంలో వచ్చిన సమస్యలను తూచా తప్పకుండా పరిష్కరించాలనే సంకల్పంతో కూటమి నాయకులు ముందుకు సాగుతున్నారని పర్యటనలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ముఖ్యంగా త్రాగునీటి కొరత, సిమెంట్ రోడ్ల లేమి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, గృహ బిల్లుల జాప్యం వంటి సమస్యలను ప్రజలు ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సమస్యలను సాధ్యమైనంత వరకు స్థానికంగానే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ బీజేపీ యువ నాయకులు వంతల దేవదాసు, అరకు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ శెట్టి చిరంజీవి, ముంచంగిపుట్టు జనసేన క్రియాశీలక నాయకులు సమర్ధి రఘునాథ్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎం. సూర్యనారాయణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆర్. నాగభూషణం, జనసేన మండల ప్రధాన కార్యదర్శి జీ. సతీష్ కుమార్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి2 పి.మురళీ, బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కె. నాగేశ్వర రావులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ వద్దు.. చదువు, సత్ప్రవర్తన ముద్దు..!

- మారుమూల గ్రామాల గిరిజనులకు మంప ఎస్సై అవగాహన

కొయ్యూరు జనవరి 20 ప్రభాతవార్త



మండలంలోని పంప పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల కునుకూరు, గొర్రెల మెట్ట, చౌడుపల్లి, గరిమండ గ్రామాలలో మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ మంగళవవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సంఘవ్యతిరేక కార్యక్రమాలలోనూ, చట్ట వ్యతిరేక పనులలోను పాల్గొనవద్దని సూచించారు. గంజాయి సాగు, రవాణా కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా యువత సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ క్రైమ్స్ పట్ల, మహిళల రక్షణ చర్యలు, జరుగుతున్న అత్యాచారాల పట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తెలిపారు. బాల్యవివాహాలు మంచిది కాదని హితవు పలికారు. ముఖ్యంగా శక్తి యాప్ గురించి వివరించారు.

## ఏజెన్సీని వీడని చలి తీవ్రత

- సింగిల్ డిజిట్‌కు పడిపోతున్న ఉష్ణోగ్రత

పాడేరు, జనవరి 20, ప్రభాతవార్త:





అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగదాంతో ప్రజలు గజ గజ వణుకుతున్నారు. ఏజెన్సీలో ఉష్ణోగ్రత పడిపోవడంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీలో ఎముకలు కొరికే చలితో మన్యంలో ఉన్న ప్రజలు జర్కినీలు,స్వెట్టర్లు,శాలువాలు కప్పుకుంటూ దినసరి పనుల్లోకి వెళుతున్నారు. రోజు సాయంత్రం అయితే చాలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ప్రజలు చలికి భయపడుతున్నారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వస్తె తిథులు,కాళ్ళు చల్లగా అయిపోతూ ఉంటున్నాయి. ఏజెన్సీలో మధ్యాహ్నం నుంచే చలిగాలులు వీస్తూ చలి ప్రారంభం ప్రజల్లో వణుకు పుట్టిస్తుంది. మన్యంలో వారి స్తోమతకు మించి హీటర్,లేదా బొగ్గులు పొయ్యి పెట్టుకొని ఇళ్లలో ప్రజలు వెదికి ఉపశమనం పొందుతున్నారు.ఏజెన్సీలో రాత్రి అయితే ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకుంటూ ప్రజలు శరీరాలను వేడిచేసుకునే పరిస్థితులు ఉన్నాయి. చలికి చేతులు,కాళ్ళు చలికి తిమ్మిర్లు ఎక్కుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చలితో పాటు ఏజెన్సీలో రాత్రి పది గంటల నుంచి మంచు కురవడం ప్రారంభం అయి ఉదయం 10 గంటల వరకు పొగ మంచు కురుస్తూ ఉండటంతో వాహన చోదకులకు రోడ్డు క్లియరెన్స్ లేక ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తున్నారు. ఏ మాత్రం మంచులో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు గురికావలసి వస్తుంది.ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా ఉష్ణోగ్రత దారుణంగా పడిపోతూ వస్తుంది.ఏజెన్సీలో ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్ కు పడిపోతూ వస్తుండటంతో చలి తీవ్రత ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ నీ ప్రతి రోజు మంచు కమ్మేస్తూ ఉండటంతో ప్రజలకు అలవాటుగా ఉన్నా ఏజెన్సీ లో ఉన్న పర్యాటక ప్రదేశాలను సందర్శించేందుకు వచ్చిన పర్యాటకులకు మాత్రం చలి....కురుస్తున్న మంచు దృశ్యాలు ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. అల్లూరి జిల్లా ఏజెన్సీలో సోమవారం నమోదు అయిన ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏజెన్సీలో సింగిల్ డిజిట్ కు పడిపోయిన ఉష్ణోగ్రత నమోదు మండలాలు: అరకు వ్యాలీ లో 5.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట లో 9.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 5.9 ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబయలు 9.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ముంచంగిపుట్టు 7.7 ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి.దీంతో సింగిల్ డిజిట్ కు ఉష్ణోగ్రత పడిపోవడంతో మన్యం ప్రజలు చలికి గజ గజ వణుకుతున్నారు. చలికాలం సిజన్ పూర్తయ్యే లోగా ఉష్ణోగ్రత మరింత పడిపోయి జీరో ఉష్ణోగ్రత నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడు నితిన్ అబిన్ ఏకగ్రీవంగా ఎంపిక పట్ల ఏఎస్ఆర్ జిల్లాలో విజయోత్సవం

పాడేరు,జనవరి20, ప్రభాతవార్త:

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో బీజేపీ అతిపెద్ద పార్టీకి బీజేపీ నూతన అధ్యక్షుడిగా అతి పిన్న వయస్కులు అయినటువంటి నితిన్ నబీన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం అరకు జిల్లా నేతలు ఆధ్వర్యంలో పాడేరు ఆర్ టి సి బస్టాండ్ వద్ద బీజేపీ నేతలు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు లకే అబ్బాయి దొర ,బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు మినుముల గోపాల పాత్రుడు,బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కె వి రమణ,తంగుల సత్యవతి మహిళా మోర్చా అధ్యక్షురాలు కెజియా రాణి,స్వరూప రాణీ తదితరులు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు,ఈ సందర్భంగా జాతీయ నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్ చిత్ర పాఠం తో నినాదాలు బీజేపీ నూతన అధ్యక్షుడి నితిన్ నబీన్ నాయకత్వం వర్ధిల్లాలి బీజేపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు,జిల్లా అధ్యక్షులు శాంతకుమారి మాట్లాడుతూ యవ్వనదశ లో నితిన్ నబీన్ పార్టీ పగ్గాలను చేపట్టడం బీజేపీ మరింత బలోపేతం అవుతుంది అని నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్ కి అందరూ శుభాకాంక్షలు తెలిపారు.



## మూటకూడు గ్రామంలో పొలం పిలుస్తోంది..



పాచిపెంట, జనవరి 20,ప్రభాతవార్త

గిరిజన రైతులు చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని ప్రస్తుతం మార్కెట్లో చిరుధాన్యాలకు అధిక ధర పలుకుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో మూటకూడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ మార్కెట్లో బియ్యం ధర కేజీ 30 నుండి 40 రూపాయలు ఉంటే రాగులు 50 రూపాయలు పలుకుతుందని రైతులు చిరుధాన్యాల సాగును పెంచాలని ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 నుండి అధిక మద్దతు ధర కల్పిస్తూ చిరుధాన్యాల ను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని కాబట్టి అత్యధిక పోషకాలు ఉన్న చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని కోరారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్, క్లస్టర్ ఇన్చార్జి సురేష్ ఐసి ఆర్ పి రాజు మరియు రైతులకు పాల్గొన్నారు.

## త్రాగునీటికి కష్టాలు తీర్చలేరా.. నేటి ఎమ్మెల్యే గారు..

చీపురుపల్లి జనవరి 20 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలిపించిన మేమంతా చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలో త్రాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నాం మా కష్టాలను మీరు తీర్చలేరా అంటూ పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి ప్రారంభం నుండి చీపురుపల్లి ప్రధాన కేంద్రానికి త్రాగునీటి సరఫరా నిలిచి పోవడంతో పలు రకాల ఇబ్బందులు గురవుతున్నమంటూ స్థానికులు పాలకులు అధికారుల పనితీరుపైన విమర్శలు దుమ్మెత్తి పోస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం సంబంధించి త్రాగునీటి సరఫరా హస్తవ్యస్తంగా జరుగుతుండడంతో సంబంధిత అధికారులు కూడా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. సంకిలి ప్రాజెక్ట్ అధికారులు సైతం పైపులైన్ రిపోర్టర్లు పేరుతో చీపురుపల్లి పట్టణానికి త్రాగునీటి సరఫరాను నిలుపుదల చేయడం పట్ల రాజకీయ కుట్ర దాగి ఉందని పలు ఆరోపిస్తున్నారు.. పాలకులను దుమ్మెత్తి పోస్తున్న ప్రజలు.చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో రోజు తప్పించి రోజు నిత్యం సరఫరా జరుగుతున్న త్రాగునీటి సరఫరా కూటమి పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత హస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు పాలకుల పనితీరును దుయ్యబడుతున్నారు. ప్రత్యేకించి సుజల ప్రవంతి పథకం కొరకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో సుమారుగా 4055 వేల కొళాయి కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ప్రస్తుతం జరుగుతున్నది. పంచాయతీ పాలకవర్గం వైసీపీ పార్టీ నిర్వహించడం కారణంగా కూటమి పాలకులు నీటి సరఫరా అస్తవ్యస్తంగా జరుగుతున్న కనీసం పట్టించుకోవడం లేదంటూ పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. త్రాగునీటి ఇబ్బందుల పైన శాసనసభ్యులు దృష్టి సారించి సంకిలి ప్రాజెక్టు అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేసి చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో రోజు విడిచి రోజు యధావిధిగా నీటి సరఫరా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యకు సంబంధించి తోటపల్లి ప్రాజెక్ట్ డి బంగార్రాజుని వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. జి ఇ యుగంధర్ ను యుగంధర్ ను వివరణ కోరగా సంకిలి నుండి రాజాం వరకు ఏర్పాటు చేసిన పాత పైపులైనులు మరమ్మత్తులు కారణంగా నీటి సరఫరాకు ఆటంకం జరుగుతుందన్నారు. ప్రస్తుతానికి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

## దివ్యాంగుల విద్యకు అధిక ప్రాధాన్యం : సహితవిద్యా సమన్వయకర్త సూర్యారావు

రామభద్రపురం, జనవరి 20 ప్రభాతవార్త



రామభద్రపురం భవిత కేంద్రాన్ని జిల్లా సహితవిద్యా సమన్వయకర్త ఎస్ సూర్యారావు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా భవిత కేంద్రంలో జరుగుతున్న ఫిజియోథెరపీ చికిత్సను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సేవలు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో జరుగుతున్నాయని అవసరం ఉన్నవారు వినియోగించు కోవాలని, భవిత కేంద్రాలు,స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఉన్న ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు విద్యా సేవలతో పాటు సమగ్ర శిక్ష ద్వారా గర్ల్స్ స్టైఫండ్, రవాణా,ఎస్కార్ట్,హోంబేస్డ్,రీడర్ అలవెన్సులు300 ట్రాన్స్పోర్ట్, ఎస్కార్ట్లకు 600 చొప్పున 6 నెలలకు వారి తల్లిదండ్రుల ఖాతాకు జామచేయబడ్డాయి మిగతా బకాయిలు కూడా త్వరలో జమచేయబడతాయని అంతే కాకుండా దివ్యాంగులను స్పెషల్ ఒలింపిక్స్,పారా ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించారని అంతే కాకుండా దివ్యాంగుల్లో ఒకేషన్ స్కిల్స్,క్రియేటివ్ యాక్టివిటీస్ లో భాగస్వామ్యం చేయడం కోసంవృత్తి విద్యా ఉపాధ్యాయుల ద్వారా వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలుపుతూ రికార్డులు పరిశీలించి భవిత కేంద్రం ద్వారా అందుతున్న సేవలకు సంతృప్తి వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుమల ప్రసాద్,పెంటయ్య,ఐఈఆర్పీలు చింతల రాజేశ్వరి,తేజేశ్వని పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి..



చీపురుపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

చీపురుపల్లి మండల కేంద్రంలోని సచివాలయం - 2,5లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది హాజరును, హాజరు పట్టికలను పరిశీలించారు. విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారికి షోకాజ్ నోటీసులివ్వాలని అధికారులను ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును కలెక్టర్ పరిశీలించారు. గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి, వైద్యులు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. ఆసుపత్రిని, పరిసరాలను, మందులను పరిశీలించారు. రోగులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా మెరుగైన వైద్య సేవలను అందించాలని, ఐవిఆరచవతీచస్ సర్వేపై దృష్టి సారించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీఓ రవి, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు..

## వాసవి మాత ఆశీస్సులు అందరికీ కలగాలి..ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,జనవరి20,ప్రభాతవార్త



వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని అమ్మవారిని వేడుకుంటున్నానని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.మంగళవారం నియోజకవర్గంలోని జామి మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీవాసవి మాత కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్య వైశ్య సమాజ సభ్యులందరూ సేవా బావం,ఐక్యత మంచి జీవితాలు గడపాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.లక్ష్మీ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు వి.రమణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు జి.అప్పలనాయుడు, నాయకులు సీహెచ్ కిరణ్, చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసీ మోర్చా జిల్లా అధ్యక్షులకు ఘన సన్మానం



శృంగవరపుకోట,జనవరి20, ప్రభాతవార్త

ఓబిసీ మోర్చా జిల్లా పార్టీ అధ్యక్షులకు ఎస్.కోటలో ఆపార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఓబిసీ మోర్చా జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన డి.దేముడు మొదటి సారిగా ఎస్.కోట వచ్చిన సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వివేకానంద విద్యా సంస్థల అధినేత సీహెచ్ ఆర్కే ప్రసాద్,జిల్లా బిజేపి వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ అప్పారావు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కెవిఎల్.రామకోటి,జిల్లా జనరల్ సెక్రటరీ బి.సత్యనారాయణలు,ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మరియా శ్రీనులు మోర్చా అధ్యక్షుడు దేముడును సాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నితిన్ నబీన్కు ఈసందర్భంగా పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బిజేపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలానికి మూడు బిటి రహదారులు మంజూరు

కొమరాడ,జనవరి 20, ప్రభాతవార్త



కొమరాడ మండలంలో పలు గ్రామాల్లో బీటీ రహదారులుప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జగదీశ్వరీ సిఫార్సు మేరకు మంజూరైనట్లు మండల టీడీపీ కన్వీనర్ శేఖర్ పాత్రులు తెలిపారు. రూ.350 లక్షలతో తొడుము నుంచి కొట్టుకి, రూ.150 లక్షలతో రామభద్రపురం నుంచి ఉలిపిరి, అల్లువాడకి, రూ.150 లక్షలతో పరశు రామపురం నుంచి చిన్న మార్కొండపుట్టికి బీటీ రహదారులు మంజూరైనట్లు చెప్పారు.బిటి రహదారులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరికి కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్

### పశు వైద్య శిబిరంను ప్రారంభించిన సర్పంచ్ మహేష్ - పాల్గొన్న సత్యన్నారాయణ మాస్టారు, బోను శివ

గరుగుబిల్లి, జనవరి 20, ప్రభాతవార్త



పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని మండల పరిధి లోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథక సౌజన్యం తో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరమును మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ ప్రారంభించారు. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడ తాయని సర్పంచ్ మహేష్ పేర్కొన్నా రు. ఈమేరకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో రైతులు తమ పశువులకు చికిత్సలు నిర్వ హించాలని కోరారు. ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఆయా గ్రామాలలో నిర్వహించ డం జరుగుతుందన్నారు. పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బోను సత్యనారాయణ మాస్టారు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరికి మలేరియా వచ్చింది



కొమరాడ, జనవరి 20 ప్రభాత వార్త

కొమరాడ మండలం కెమిసిల గ్రామపంచాయతీ గాజుల గూడ గ్రామంలో తిమ్మక సుమన్(6) కి మలేరియా సోకింది. దీంతో 'మా ఊరికి మలేరియా సోకింది' అనే కార్యక్రమాన్ని కొమరాడ వీణా రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డి ఎల్ పి ఓ నాగభూషణం సూచించారు. ప్రతి ఇంటిలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన నాడే దోమలను అరికట్ట కలుగుతామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ, మదలంగి పీహెచ్సీ వైద్యులు , తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

### జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో వైద్య శిబిరాలు పశు వైద్యాధికారులు డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు



గరుగుబిల్లి, జనవరి 20 , ప్రభాతవార్త

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఈనెల 31వ తేదీ వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పశువులకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఉల్లిభద్ర పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎస్ సురేష్ కుమార్, నాగూరు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతిలు తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించు కోవాలని కోరారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో పశు వైద్య చికిత్సలతోపాటు గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశు వ్యాది నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజ మాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని డా.ఎస్ సురేష్ కుమార్, డా.అలజంగి స్రవంతిలు చెప్పారు.

## మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన కొత్త జిసిసి ఎండి శోభిక

సాలూరు జనవరి 20 ప్రభాతవార్త



జిసిసి ఎండీగా నూతనంగా నియమితులైన శోభిక ఐఏఎస్ మహిళా శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణీని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ మేరకు మంగళవారం ఉదయం మంత్రి నివాసం వద్దకు కొత్త జిసిసి ఎండి శోభిక చెరుకొని సంధ్యారాణి ని కలసి పూలమొక్కను అందజేసారు.ఈ సందర్భంగా సంధ్యారాణి జిసిసి ఎండి శోభికను అభినందంచారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. తరువాత రాష్ట్ర ప్రభుత్వం జిసిసి ఎండిగా నియమించినందుకు సంతోషంగా ఉందని శోభిక మంత్రి సంధ్యా రాణి కి థాంక్స్ చెప్పి కృతజ్ఞతలు తెలియజేసారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కౌముది స్కూల్ విద్యార్థి..

శృంగవరపుకోట,జనవరి20,ప్రభాతవార్త



సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్ పరీక్షలో ఎస్.కోట మొహంతీస్ కౌముది గ్లోబల్ స్కూల్?కు చెందిన విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు.ప్రథమ తరగతి చదువుతున్న బమ్మిడి దిలీప్ జోనల్ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డు పొందాడు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి పోటీలో ప్రతిభను చాటిన దిలీప్ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి ఘనంగా అభినందించారు. ఈవిజయం విద్యార్థి కృషికి,ఉపాధ్యాయుల మార్గదర్శ నానికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## పశు సంపదను పరిరక్షించుకోవాలి : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గేదెల గాయత్రి



నెల్లిమర్ల, జనవరి 20, ప్రభాతవార్త

పశు సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గేదెల గాయత్రి అన్నారు. మండలంలోని దన్నానపేట పంచాయతీ కోరాడపేట గ్రామంలో పశువైద్యుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పశు సంపదతోనే సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని ఈ విషయాన్ని పశువులు యజమానులు తెలుసుకోవాలని అన్నారు. పశు సంపదను పెంచుకునేందుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, టిడిపి నాయకుడు కోరాడ అప్పలనాయుడు, మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో మన కుటుంబం.. మన కార్యకర్త

గరివిడి జనవరి,20 ప్రభాత వార్త



వైకాపా ఆధ్వర్యంలో మన కుటుంబం.. మన కార్యకర్త అనే కార్యక్రమం మంగళవారం మండలం లోని చుక్కవలస, వెదుళ్ళవలస గ్రామాల్లో చేపట్టారు. ప్రజలతో మమేకం అవడంలో బాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీయులు తెలిపారు కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, వైకాపా నాయకులు గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, గుడివాడ తమ్మినాయుడు, డాక్టర్ బొత్స అనూష, లెంక శ్రీరాములు నాయుడు, వలిరెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.వైకాపా బలోపేతానికి కార్యకర్తలు నడుం బిగించాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



కురుపాం జనవరి 20 ప్రభాతవార్త

మండలంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శైలజ అన్నారు మంగళవారం మండలంలో గుమ్మ, ఏగులవడ,పెద్దగోతిలి పంచాయితీ గ్రామ ల పరిధిలో లో డా శైలజ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పశువులకు, మేకలకు గోరెలకు, నట్టల నివారణ మందు, టీకాలు వేశారు .అనారోగ్య పశువులకు ఉచిత వైద్యం నిర్వహించారు,పాడి రైతులకు అనారోగ్యం పశువుల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై సూచనలు, సలహాలు ఇచ్చారు.పశువులకు పశుభిమా చేయించుకోవాలనిన్నారు .ఈ కార్యక్రమం లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ అఖిలేష్, వెటర్నరీ అసిస్టెంట్ నరేంద్ర, పశు సంవర్ధక సహాయకులు పాడి రైతులు పాల్గున్నారు.

## చెక్కు బౌన్స్ కేసులో ఒకరికి జైలు శిక్ష

గజపతినగరం, జనవరి 20(ప్రభాతవార్త)

చెక్ బౌన్స్ కేసులో ఒక వ్యక్తికి ఏడాది జైలు, 2,20,000 రూపాయలు జరీమాన విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ తీర్పు చెప్పారు. మంగళవారం కోర్టు కార్యాలయ సిబ్బంది అందించిన వివరాలు ప్రకారం, మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కూర్మిన ఉమామహేశ్వర రెడ్డి, వైజాగ్ సీతమ్మదారకు చెందిన కోనాడ శ్రీనుకి లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చారు. ఇందుకుగాను, కోనాడ శ్రీను 2021లో ఉమామహేశ్వర్ రెడ్డి కి చెక్కు ఇవ్వగా, ఆ చెక్కు ప్రజెంట్ చేసిన నాటికి కోనాడ శ్రీను అకౌంటు క్లోజ్ అయింది. దీంతో ఉమామహేశ్వర రెడ్డి కోర్టును ఆశ్రయించగా, మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ ఏడాది జైలు శిక్ష, రెండు లక్షల రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు పేర్కొన్నారు.

## ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు పక్కాగా జరిగేలా చూడాలి : టిడిపి సీనియర్ నాయకుడు రవి శేఖర్

నెల్లిమర్ల, జనవరి 20, ప్రభాతవార్త



ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు పక్కాగా జరిగేందుకు రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ సూచించారు. మండలంలో అన్ని గ్రామాల్లో మంగళవారం జరిగిన ఓటర్ల జాబితా ధ్రువీకరణ కార్యక్రమం ను ఆయన కొత్తపేట నెల్లిమర్ల ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎలచవతీతీచ లతోను, స్థానిక కూటమి రాజకీయ పక్షాల ప్రతినిధులతోనూ మాట్లాడారు. ఆరోగ్యకరమైన, వాస్తవమైన ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని రవి శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, గురాన అసిరి నాయుడు, గురాన చక్రధర్, రెడ్డి కృష్ణ, జనసేన నాయకుడు రవ్వా నాని తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అమ్మిన వారిపై కఠిన చర్యలు : ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు



కురుపాం, జనవరి 20 ప్రభాతవార్త.

ప్రజలకు హాని కలిగించే మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన వారిపై కట్టిన చర్యలు తీసుకుంటామనిప్రొబిహిషన్ ,ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం జీలుగు కళ్ళు అమ్మకాలపై కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గుమ్మ లక్ష్మీపురం మండల పరిధిలో గల పి లేవిడి, మొండెంఖల్, లక్కగూడ, పులిగూడ గ్రామాలలో జీలుగు కళ్ళు అమ్ముతున్న వారికి జీలుగు కళ్ళు సేవించడం వలన కలిగే అనర్థాలను గూర్చి అవగాహన కల్పించి వారి వద్ద ఉన్న సుమారు 100 లీటర్ల జీలుగు కళ్ళు ధ్వంసం చేశారు. రసాయనిక పరీక్షల రిపోర్ట్ నందు జీలుగు కళ్ళు లో ఎటువంటి హానికర పదార్థాలు, మత్తు కలిగించే క్లోరల్ హైడ్రేట్ గాని, డైజోఫాం మరియు అల్ప్రజోలం లేవు అని రిపోర్ట్లో వెల్లడైంది అని తెలిపారు. ఈ దాడుల్లో, కురుపాం ఇన్స్పెక్టర్ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## వేడుకగా కే.ఏ.నాయుడు జన్మదిన వేడుకలు..



గజపతినగరం, జనవరి 20 (ప్రభాతవార్త)

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పల నాయుడు జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ వేడుకగా జరిగాయి. ముందుగా పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కేకును కే.ఏ.నాయుడు కట్ చేశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుద్ధరాజు నరసింహ వర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు, తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండబాబు రాజు, గొర్రెపాటి శ్రీనివాసరావు, గుసిడి జగన్నాథం, ఇల్లాపు కృష్ణ, మజ్జి రాము నాయుడు, వెన్ను రామునాయుడు, బెజవాడ బంగారునాయుడు, తూమురోతు కృష్ణ, ఎ వి.రమణ మూర్తి పాల్గొన్నారు.

## 25 నుండి సూర్య సదనం వార్షికోత్సవ వేడుకలు

గరివిడి జనవరి,20 ప్రభాత వార్త



స్థానిక సూర్య సదనం 30 వ వార్షికోత్సవ వేడుకలు, ఈ నెల 25 రథసప్తమి నుండి ఫిబ్రవరి 17 వరకు నిర్వహిస్తున్నట్లు సూర్య సదనం నిర్వాహక,వేద పండితులు వేమకోటి సూర్యనారాయణ శర్మ తెలిపారు. మాఘ మాస వైభవాలు,రథ సప్తమి వేడుకలు,శివరాత్రి వేడుకలు తోపాటు సత్యనారాయణ వ్రతాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రధాన రహదారి పనులు వేగవంతం చేయాలి: మంత్రి



మక్కువ జనవరి 20 ప్రభాతవార్త:

2 కోట్ల 65 లక్షల వ్యయంతో మంజూరైన మక్కువ ప్రధాన రహదారి విస్తరణ మక్కువ మజ్జి గౌరమ్మ గుడి వద్ద నుండి మక్కువ వంతెన వరకు ప్రజలకు దీర్ఘకాలంగా ఉపయోగపడే విధంగా, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులకు సూచించారు. మక్కువ తహసిల్దార్ భరత్ కుమార్, మండల సర్వేయర్ అప్పలరాజుతో చర్చించి రోడ్డు ఉన్న ఫీల్డ్ మెజర్మెంట్ ను రోడ్డు ఎఫచవతీతీచంబిను, మ్యాప్ ద్వారా మంత్రికి సిబ్బంది వివరించారు. రహదారి నిర్మాణంలో సరైన వెడల్పు, బలమైన బేస్, నీటి పారుదల సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. భవిష్యత్తు ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేయాలని, పనులు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.

## నేడు వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

విజయనగరం, జనవరి 20 (ప్రభాతవార్త )

సంస్థాగతంగా వైసీపీ బలోపేతమే లక్ష్యంగా జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ చైర్ పర్సన్, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాస రావు(చిన్న శ్రీను) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం పది గంటలకు పూల్ బాగ్ లోని జగన్నాథ ఫంక్షన్ హాల్ లో ప్రారంభమయ్యే ఈ విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, వైసీపీ రీజనల్ కో -ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ, మండల, జిల్లా స్థాయి నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని చిన్న శ్రీను పిలుపునిచ్చారు.

## నేడు పి జి ఆర్ ఎస్

మక్కువ జనవరి 20 ప్రభాతవార్త:

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం 9.30 గంటలకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరగను అని ఎంపీడీవో అన్ అర్జునరావు తెలిపారు . మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం10 గంటల నుంచి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు.

## రైతుల సంక్షేమానికి సొసైటీ నూతన పాలకవర్గం కృషి చేయాలి : మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



భోగాపురం, జనవరి 20, ప్రభాతవార్త

పోలిపల్లి రైతు సేవా సహకార సంఘం నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోత్ బంగార్రాజు అన్నారు. మండలంలోని పోలిపల్లి లో 'పోలిపల్లి రైతుసేవా సహకార సంఘం నూతన ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మార్క్?ఫెడ్ చైర్మన్ బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పోలిపల్లి రైతుసేవా సహకార సంఘానికి తాను గతంలో ఛైర్మన్గా వ్యవహరించిన కాలంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందించానని అన్నారు. రైతులకు న్యాయం, సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపిన తన అనుభవాన్ని వివరించారు. సొసైటీ నూతన ఛైర్మన్ కర్రోతు రామునాయుడు, డైరెక్టర్ లు బంటుపల్లి మురళీధర్ రావు , పతివాడ బంగార్రాజు రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా పనిచేయాలని సూచించారు. నెల్లిమర్ల నియోజకవర్గం శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి , విజయనగరం డి సి సి బి ఛైర్మన్ కిమిడి నాగార్జున, నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు , పూసపాటిరేగ,భోగాపురం టిడిపీ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు ,కర్రోతు సత్యనారాయణ,డెంకాడ మండల మాజీ జెడ్పీటీసీ కంది సూర్యనారాయణ ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జూన్లో నూతన పాఠశాల భవనంలోనే తరగతులు

### జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు

వేపాడ, జనవరి 20, ప్రభాతవార్త



మారిక విద్యార్థులకు వేసవి సెలవుల అనంతరం జూన్ నెలలో నూతన పాఠశాల భవనంలోనే తరగతు లు నిర్వహణకు కృషి చేస్తానని జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు హామీ ఇచ్చారు.మంగళవారం సిపిఎం నాయకుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో వేపాడ ఎం ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడించారు. గిరి శికర గ్రామమైన మారికలో పాఠశాలకు వెళుతున్న పిల్లలు 27 మంది, తల్లి తండ్రులు వేపాడ వచ్చి మారికలో పాఠశాల భవనం నిర్మించే వరకు మండల కేంద్రమైన వేపాడ లోనే పిల్లలకు పాటాలు చెప్పాలని ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించి వారి నిరసన తెలియజేశారు. ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి బాలభాస్కరరావు, గేమ్మెల అప్పలనాయుడు, వెంకటరావు, పాలి సోమేస్ , పాత పోయిన దేవుడు, గమ్మెల బుజ్జిబాబు, కిల్లో అర్జున్, కృష్ణ, గెమ్మెల శోభన్ బాబు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూసపాటిరేగలో జాబ్ మేళా ఈ నెల 23న: మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు వెల్లడి

నెల్లిమర్ల, జనవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం పూసపాటిరేగ ఎస్ వి ఎస్ ఆర్ జూనియర్, డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు వెల్లడించారు. మంగళవారం ఆయన నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల నిరుద్యోగ యువత ముందుగానే క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆరోజు ఉదయం 9 కళాశాల వద్దకు చేరుకోవాలని బంగారు రాజు సూచించారు. 17 కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సందడిగా రంగోత్సవ్ పోటీలు....

గజపతినగరం, జనవరి 20 (ప్రభాతవార్త)

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక ఎంఈఓ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం మండలస్థాయి రంగోత్సవ్ పోటీలు సందడిగా జరిగాయి. (సంక్రాంతి) రంగోత్సవ్ లో భాగంగా 6 నుంచి 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు ఎస్.విమలమ్మ,బి.సాయి చక్రధర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఫోక్ డాన్స్ లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జట్టు, హ్యాండ్ రైటింగ్ లో ముచ్చర్ల ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. మణికంఠ, డ్రాయింగ్ పోటీల్లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన జి .నిహారిక, రోల్ ప్లే , ముగ్గుల పోటీల్లో ముచ్చర్ల ఉన్నత పాఠశాలకు చెందిన జట్టు ప్రథమ స్థానంలో నిలిచాయి. ప్రథమ స్థానంలో నిలిచిన వారందరూ బుధవారం విజయనగరం డైట్ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓలు విమలమ్మ, సాయి చక్రధర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## కార్తీక్ పట్నాయక్‌కు సన్మానం చేసిన ఎమ్మెల్యే అశోక్

**కంచిలి, జనవరి 20 (ప్రభాతవార్త):**



కంచిలి మండలం ఎస్ఆర్‌సి పురం కాలనీకి చెందిన కార్పెంటర్ శివ పట్నాయక్ అబ్బాయి కార్తీక్ పట్నాయక్ డిజిటల్ ఆవిష్కరణ వ్యవసాయశాఖలో కెఎల్ విశ్వవిద్యాలయం విజయవాడలో జరిగిన పోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి సాధించినందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ బాబు సన్మానం చేశారు. ఎంపీటీసీ మురళి పట్నాయక్, తండ్రి శివ పట్నాయక్, కుల పెద్దలు పాల్గొన్నారు.

## బోరుభద్ర వైద్య శిబిరంలో 105 మందికి కంటి పరీక్షలు

**సంతబొమ్మాళి, జనవరి 20 (ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం ఆర్ కె దాస్, పుష్పగిరి కంటి ఆసుపత్రి నేత్ర వైద్య సహాయకులు పి.కోమలి 105 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. వీరిని శస్త్ర చికిత్సలు కొరకు విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. టి.చిరంజీవి నాయుడు మాట్లాడుతూ వయోవృద్ధులందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలని దాని వలన వారు శాశ్వత అంధత్వానికి గురికాకుండా మెరుగైన కంటి చూపుతో జీవించవచ్చు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడగల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ ప్రతినిధి చిన్నారావు, టిడిపి నాయకులు వజ్జ ప్రభాకరరావు, అప్పిన వెంకటేష్, వల్లభ వసంతరావు, క్యాంప్ కోఆర్డినేటర్ ఎం.సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి బి.రమేష్, ఆరోగ్య కార్యకర్త పి.రేవతి, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా కేసులో ముగ్గురు అరెస్ట్



**కంచిలి, జనవరి 20 (ప్రభాతవార్త):**

కంచిలి మండలం, పెద్ద శ్రీరాంపురం గ్రామంలో పత్రి హైమావతిని 15 లీటర్లు నాటు సారాతో అరెస్టు చేసినట్లు సోంపేట ఎక్సైజ్ సీఐ జీవీ రమణ తెలిపారు. ఆమెను నాటు సారాయిని సరఫరా చేసిన పులక కూర్మారావు పైన కేసు నమోదు చేశారు. కత్తివరం కాలనీలో మట్ట లక్ష్మిని 10 లీటర్ల నాటు సారాతో పట్టుకొని అరెస్ట్ చేశారు. ఆమెకు నాటుసారా సరఫరా చేసిన కొరికాన చంద్రయ్యను కూడా అరెస్టు చేయడమైనది. అరెస్ట్ అయిన ముగ్గురిని సోంపేట మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ముగ్గురికి 14 రోజులు రిమాండ్ విధించటం జరిగినది. ఈ దాడులలో ఎస్ఐ జగన్నాథం, సిబ్బంది మార్కారావు, ఉమాపతి, భాను, గుణకార్ మరియు తులసి పాల్గొన్నారు. నాటుసారా కలిగి ఉన్నా, అమ్మినా లేదా సరఫరా చేసినా పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఏదైనా సమాచారం ఉంటే 9440902358 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14405 గాని తెలియజేయాలని సీఐ కోరారు.

## కలెక్టర్ గణితం.. విద్యార్థుల సంతోషం!

### బలగ మున్సిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ .. గణితంలో మెళకువలు నేర్పిన జిల్లా అధిపతి.. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం.. ఐఏఎస్ ప్రస్థానంపై స్ఫూర్తి

**శ్రీకాకుళం, జనవరి 20 (ప్రభాతవార్త):**



జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఉదయం విద్యార్థిగా మారిపోయారు. బలగలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, పదో తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మమేకమైపోయారు. ముఖ్యంగా 'రైజింగ్ స్టార్స్', 'స్మైల్ స్టార్' గ్రూపులకు చెందిన విద్యార్థులతో సుమారు గంటకు పైగా ఇంటరాక్ట్ అయ్యారు.

**లెక్కల మాస్టారిగా కలెక్టర్ ..**

స్వతహాగా గణిత విద్యార్థి అయిన కలెక్టర్, కాసేపు ఉపాధ్యాయుడి అవతారమెత్తారు. కఠినమైన లెక్కలను సైతం సులువుగా ఎలా పరిష్కరించాలో విద్యార్థులకు బ్లాక్ బోర్డుపై చేసి చూపించారు. గణితంలో ఉన్న కిటుకులను వివరిస్తుంటే విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన ఓపికగా నివృత్తి చేశారు.

**లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమే:**

భవిష్యత్తులో మీరు ఏమవ్వాలనుకుంటున్నారు? అని కలెక్టర్ ప్రశ్నించగా, విద్యార్థుల నుంచి ఉత్సాహభరిత సమాధానాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్‌తో పాటు వృత్తి విద్యా కోర్సులపై ఆయన దిశానిర్దేశం చేశారు. మీరు కలెక్టర్ ఎలా అయ్యారు? అని ఓ విద్యార్థి అడగగా తన బాల్యం, ఐఐటీ బొంబాయిలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తొలుత ఐపీఎస్‌కు ఎంపికైనా, పట్టు వదలకుండా క్రమంలో ఐఏఎస్ సాధించారు. నాకు ఇష్టమైన గణితం, ఫిజిక్స్ సబ్జెక్టులే నా విజయానికి తోడ్పడ్డాయని వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

**రుచికరమైన భోజనం:**

మధ్యాహ్న సమయం కావడంతో కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చుని దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. భోజనం రుచిగా ఉందా? మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని విద్యార్థులను ఆరా తీశారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా, చదువుకోవడానికి అనువైన వాతావరణంతో ఉండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని అభినందించారు.

**ఆదర్శం... తన ప్లేటు తానే కడిగిన కలెక్టర్!**

మధ్యాహ్న భోజనం ముగిసిన తర్వాత కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అందరినీ ఆశ్చర్యపరిచారు. భోజనం చేసిన ప్లేటును అక్కడి సిబ్బందికి ఇవ్వకుండా, స్వయంగా తానే ట్యాప్ వద్దకు వెళ్లి శుభ్రం చేసుకున్నారు. 'మనం చేసే పనిలో ఏదీ తక్కువ కాదు క్రమశిక్షణ, సొంత పనులు చేసుకోవడం అనేవి విద్యార్థి దశ నుంచే అలవడాలి' అని ఆ చేత ద్వారా ఆయన నిరూపించారు. కలెక్టర్ నిరాడంబరతను చూసి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలతో ముంచెత్తారు.

## విద్యార్థులు అక్షరాలు గుర్తించే విధానంపై దృష్టి పెట్టండి

**సీతంపేట, జనవరి 20 (ప్రభాతవార్త) :**



ప్రాథమిక దశలోనే విద్యార్థులు అక్షరాలు గుర్తించే విధానంపై దృష్టి సారించాలని ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పెద్ద నారాయుడు స్పష్టం చేశారు. మంగళవారం దారి మల్లి జీపీఎస్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఒకటవ తరగతి పిల్లలకి అక్షరమాల చార్టు చూపించి వాటిని అక్షరాలు గుర్తించే విధానం పరిశీలించారు. కొంతమంది విద్యార్థులు వెనుకబడి ఉన్నారని వీరి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బోధన మెలకువలు నేర్పించాలని సంబంధిత ఉపాధ్యాయులకు ఆదేశించారు. 50 శాతం మంది విద్యార్థులు చార్టులో అంకెలు గుర్తిస్తున్నారని చిన్న చిన్న పదాలు రాయగలుగుతున్నారని తెలిపారు. పాఠశాలలో జీఎఫ్ఎల్ఎన్ అమలు ఖచ్చితంగా జరగాలని స్పష్టం చేశారు.

## ప్రత్యక్షను ఆశీర్వదించిన ఉదయ భాస్కర్

**వీరఘట్టం, జనవరి 20 (ప్రభాతవార్త) :**



మండలంలోని కొట్టుగుమడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గురాన సూర్యనారాయణ కుమారుడు ప్రసాద్, గంగ దంపతుల కుమార్తె ప్రత్యక్ష రజస్వల కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ హాజరై ఆశీర్వదించారు. బాగా చదువుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుతూ దీవించారు. ఈ కార్యక్రమంలో ఉదయాన దుర్గారావు, ఉదయాన మన్మధరావు, ఆవాల రాము, ఉదయాన రాంబాబు, కడగల గణపతిరావు, చిట్టి శ్రీనివాసరావు, బూరాడ సుందరావు తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు పదోన్నతిపై పార్వతీపురం బదిలీ



**రాజాం, జనవరి 20 ప్రభాతవార్త**

రాజాం మున్సిపాలిటీలో మేనేజర్ (గ్రేడ్ 3)గా పనిచేస్తూ, పార్వతీపురం మేనేజర్ (గ్రేడ్ 2)గా పదోన్నతిపై బదిలీ అయిన కే.శ్రీనివాసరావు రాజాం మునిసిపల్ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఏ.రామచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్స్ కే.గజపతిరావు, డి.రామారావు, టి. ఈశ్వరమ్మ, సీనియర్ అకౌంటెంట్ ఐ.సాయిరామ్, జూనియర్ అకౌంటెంట్ బి.దివ్య, జూనియర్ అసిస్టెంట్స్ జి.చిరంజీవులు, బి.శ్రీనివాసరావు, ఎఇ డి.సాయికిరణ్, టి.పి.ఓ. సిహెచ్ శాస్త్రి, సర్వేయర్ ఎం.ఇ. సత్యనారాయణ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**కంచిలికి చెందిన వంకల కామేశ్వరరావు ఢిల్లేశ్వరి దంపతులు శ్రీశ్రీశ్రీ కంచమ్మ తల్లి సంబరం చేసిన సందర్భంగా 5.45 గ్రాముల బంగారు శతమానంను కానుకగా అందజేశారు.**

**ప్రభాతవార్త-కంచిలి**



## డాక్టర్ శశిధర్ హాస్పిటల్ సేవలు అద్భుతం

### జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు

**ఆముదాలవలస, జనవరి 20 (ప్రభాతవార్త):**

పట్టణంలోని కాంప్లెక్స్ దగ్గర ఉన్న మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ సత్య సూర్యాస్ డాక్టర్ శశిధర్ హాస్పిటల్ ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు రథసప్తమి వేడుకలు జరగబోతున్నాయి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా హాస్పిటల్ తరఫునుంచి కొన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా జరపబడుతున్నాయని ఈ నెల నుంచి థైరాయిడ్ టెస్ట్ ఉచితంగా చేయబడుతుందని, 21వ తేదీన ఎముకల సాంద్రత పరీక్ష, బిఎం డి స్కాన్ ఉచితంగా చేయబడుతుందని, 23వ తేదీన ఈసీజీ మరియు షుగర్ టెస్టు ఉచితంగా చేయబడతాయిని, ముందుగానే హాస్పిటల్‌కి ఫోన్ చేసి పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేయవల సిందిగా కోరారు. డాక్టర్ అన్నెపు శశిధర్ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పట్టణ ప్రజలు, భక్తులు, జిల్లా అధికారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యారావు కోరారు.

## ఉచిత మెగావైద్య శిబిరం

**ఆమదాలవలస, జనవరి 20 (ప్రభాతవార్త)**



ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి రూరల్ మండలం ఆరో వార్డు సప్తపురాల్లో ఒకటైన నాదనాపురం గ్రామంలో మెడి కవర్ ఆస్పత్రి సౌజన్యంతో టిడిపి ఇంచార్జ్ పాతిన వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. పరిసర ప్రాంత గ్రామాల్లో దాదాపు 100కు పైగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కమిటీ మెంబర్ ఎస్.ఈశ్వరరావు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చుదిద్దాలి

**కోటబొమ్మాళి, జనవరి 20 (ప్రభాతవార్త):**

మండలంలోని అన్ని పంచాయతీలలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ కోరారు. మంగళవారం స్థానిక మండల పరషత్ కార్యాలయ సమావేశ మందిరంలో క్షేత్ర సహాయకులు, వెలుగు వీఓలు, వెల్‌ఫేర్ అసిస్టెంట్‌లతో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. మార్చి 4 నాటికి 3300 మందికి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే లక్ష్యంగా కాగా 1020 మందికి వేతనదారులు అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని, అలాగే 2080 మందికి డ్వాక్రా మహిళలు అక్షరాస్యులు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలసత్వం వహించకుండా లక్ష్యాల ప్రకారం అక్షరాస్యులు చేయాలని ఆయన అన్నారు. అయితే ఈ కార్యక్రమానికి గ్రామ వీవోలు, క్షేత్రసహాయకులు, వెల్ఫర్ అసిస్టెంట్‌లు ఎప్పటికప్పుడు వారి పని తనాన్ని పరిశీలిస్తు అనుకున్న సమయానికి అక్షరాస్యులుగా చేసే బాధ్యత వీరిపైనే ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో జి.హరిప్రసాద్, ఏపీఎం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఒకరు పని చేస్తే... మరొకరికి పేమెంట్ ఎలా చేశారు ..

### ఉపాధి హామీ సిబ్బందిని నిలదీసిన బాధితుడు చిన్నారెడ్డి ..కలెక్టర్‌కు ఫిర్యాదుతో దిగివచ్చిన ఉపాధిహామీ సిబ్బంది



**సంతబొమ్మాళి, జనవరి 20 ప్రభాతవార్త**

ఒకరు చేసిన పని చేస్తే మరొకరి అకౌంట్లో పేమెంట్ ఎలా వేశారని డుమా ఏపీడి పి.శైలజ ఎదుట ఉపాధి హామీ సిబ్బందిని బాధితుడు సుగ్గు చిన్నారెడ్డి మంగళవారం నిలదీశారు. మండలం ఆకాశలక్కవరం గ్రామంలో 2017-18 సంవత్సరంలో వర్క్ ఐడి 70064 సంబంధించి వేసిన గ్రావెల్ రోడ్డు పెండింగ్ బిల్లు తనకు చెల్లించకుండా వెండర్ ద్వారా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరపటి అప్పలరాజు అకౌంట్‌కు గత ఏడాది ఆగస్టు నెలలో జమ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పేమెంట్ విషయమై గత నాలుగు నెలలుగా మండల ఉపాధి హామీ ఎపిఓ పంగ నరసింహమూర్తిని అడుగుగా పట్టించుకోకుండా కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు. నా పెండింగ్ పేమెంట్ ఇతరులకు ఆకౌంటుకు జమ చేసిన ఏపీఓ నరసింహమూర్తి, ఇతర సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఈ నెల 12వ తేదీన స్పందనలో ఫిర్యాదు చేసినట్లు బాధితులు చిన్నారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో డుమా అధికారులు స్పందించారు. మంగళవారం టెక్కలి డుమా ఏపీడి పి.శైలజ గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. నేను చేసిన గ్రావెల్ రోడ్డు పనికి సంబంధించి పెండింగ్ బిల్లులు వేరొక ఆకౌంటుకు గత ఏడాది ఆగస్టు నెలలో జమ చేసిన ఇంతవరకు డబ్బులు ఎందుకు చెల్లించలేదని ఏపిడిని బాధ్యతలు చెన్నారెడ్డి ప్రశ్నించారు. ఈ పనికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారని, సోషల్ ఆడిట్ కూడా అయిందని ఏపీడి దృష్టికి ఫోటోలు ఆధారాలతో బాధితుడు చిన్నారెడ్డి చూపించారు. అక్కడే ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు కలుగజేసుకొని ఇక్కడ రోడ్డుపనే జరగలేదని అందుకే నా అకౌంట్‌కు వేసిన డబ్బులు ఇవ్వలేదని ఏపీడి శైలజకు సమాధానం ఇచ్చారు. అన్ని ఆధారాలు ఉంటే నీవు ఇక్కడ పని జరగలేదని ఎలా చెప్తున్నావ్ అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజుపై ఏపీడి శైలజ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ బ్యాంక్ అకౌంట్‌కు పడిన డబ్బులు మొత్తం బాధితుడు సుగ్గు చిన్నారెడ్డికు చెల్లించాలని ఏపీడి ఆదేశించారు. వెంటనే ఫోన్ పే ద్వారా చిన్నారెడ్డికి పెండింగ్ అమౌంట్‌ను వెండర్ అయినా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు చెల్లించారు. గత ఏడాది ఆగస్టు నెలలోనే వెండర్ అకౌంట్లకు పెండింగ్ బిల్లులు మొత్తాన్ని జమ చేశారని ఏపీడి శైలజ అన్నారు. మండలంలో ఉన్న అందరికీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని మరోసారి ఇలాంటి సమస్య వస్తే చర్యలు తప్పవని ఏపీవో నరసింహమూర్తిని అన్నారు. ఈమెతో పాటు ఈసీ గట్టి రాము, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ ఉన్నారు.




## స్వర్ణభారతిలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త:**

స్థానిక స్వర్ణ భారతి డిగ్రీ కాలేజ్‌లో శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అనే సదస్సును ఇచ్ఛాపురం ఎం వి ఐ ఆర్ గోవిందరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురక్షితమైన రహదారులకై కొన్ని నిబంధనలను పాటించి జీవిత రక్షణ పొందగలమని వివరించారు. ముఖ్యంగా టీనేజర్స్ రోడ్డు భద్రత విషయంలో జాగ్రత్త వహించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు భద్రత విషయంలో జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చాట్ల మహేశ్వరి మరియు ప్రిన్సిపాల్స్ సందీప్, జయప్రకాష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## పశువుల అక్రమ రవాణా అడ్డుకున్న భజరంగ్ దళ్

**ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార**

బొలెరో వాహనం నందు 18 ఆవులతో ఒడిస్సా నుండి ఇచ్ఛాపురం టౌన్‌లోకి వస్తుండగా ఒడిశా సరిహద్దు వద్ద ఒడిస్సా రాష్ట్ర పితాతోలికి చెందిన భజరంగ్ దళ్ కార్యకర్తలు ఆ వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. వాహన డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పారిపోయాడు. అనంతరం ఇచ్ఛాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చి వాటిని ఇచ్ఛాపురం రూరల్ స్టేషన్‌కి తరలించారు. వాహనం నుండి పశువులను దించి, ఆ ఆవులు బాగా కిక్కిరిసి ఉండి, వాటి ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవటంతో వెంటనే పశువుల డాక్టర్‌ను పిలిపించి చికిత్స అందించారు. అందులో ఒక ఆవు మృతి చెందింది. పోలీస్ స్టేషన్ వద్దకు స్థానికులు వచ్చి న్యాయం చేయాలని కోరారు.

## శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి రూ.20 వేలు విరాళం



**పాతపట్నం, జనవరి 20 ప్రభాతవార్త:**

ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనులకు పార్వతీపురంకు చెందిన భక్తులు గాదె అప్పన్న, శంభరి దంపతులు రూ.20 వేలు విరాళంను ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసిరావుకు మంగళవారం అందజేశారు. విరాళం అందజేసిన అప్పన్న దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. దాతలు ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కోడి సుదర్శనరావు, అడ్వకేట్ కూర్మాపు రామారావు, యజ్జల నరసింహ, బుద్దల దినేష్, తదితరులు ఉన్నారు.



## మున్సిపాలిటీలో మూడు రోజులుగా తాగునీరు సరఫరా బంద్

**ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజులుగా కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంతపేట పంప్ హౌస్ వద్ద కరెంట్ స్తంభాలు పైప్ లైన్‌పై వేయడంతో పైప్ లైన్ బద్దలైంది. దీంతో నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తాయి. ప్రస్తుతం మరమ్మతులు చేస్తుండడంతో బుధవారం నాటికి సరఫరా అవుతోందని భావిస్తున్నారు.

## బీజేపీ రథసారథి నితిన్ నబిన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్

**రణస్థలం, జనవరి 20 ప్రభాతవార్త :**

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా పేరు గాంచిన భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన 45 ఏళ్ల యువ సారథి నితిన్ నబిన్‌కు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. 45 ఏళ్ల వయస్సులో జాతీయ స్థాయిలో బీజేపీ పగ్గాలు చేపట్టడం భారత రాజకీయ చరిత్రలోనే సంచలనమని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ పేర్కొన్నారు. నితిన్ నబిన్ నాయకత్వ సారథ్యంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





## శ్రీ త్యాగరాజు స్వామి 179వ ఆరాధన మహోత్సవం

**కవిటి, జనవరి 20 ప్రభాతవార్త**

కీర్తి శేషులు రామచంద్ర రౌలో 13వ వర్ధంతి సందర్భంగా జల్లుపుట్టుగ గ్రామం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వేదికగా సద్గురు శ్రీ త్యాగరాజు స్వామి 179వ ఆరాధన మహోత్సవం శ్రీ వాణి గాన కళా సమితి కవిటి మండలం కళాకారుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు పండి దేవేంద్ర మూర్తి, అధ్యక్షులు గొనప లక్ష్మణమూర్తి, పండి తిరుపతిరావు, ఎన్ని దేవరాజు, ఆరంగి వెంకటరావు, పొందల శ్రీనివాస్, సిహెచ్ రవికుమార్, రాంబాబు, టెంక హేమారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, రామచంద్ర రౌలో శిష్య ప్రశిష్యులు, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల కళాకారులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నిత్య అన్నదాన ట్రస్టుకు రూ. 25వేలు విరాళం



**కోటబొమ్మాళి, జనవరి 20 (ప్రభాతవార్త):**

కొత్తమ్మతల్లి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ట్రస్టుకు కోటబొమ్మాళికి చెందిన తామాడ సూరిబాబు తన తల్లిదండ్రులు సర్గీయ ఆదినారాయణ, మాణిక్యల పేర్లు అన్నదానం చేయుటకు రూ.25వేలు చెక్కును ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి అద్యక్షుడు కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు పాల్గొన్నారు.

**ఆమదాలవలస పురపాలక సంఘం**

ఆర్.ఓ.సి.నెం.966/2025/ఎ2 తే 21-01-2026 ది

**బహిరంగ వేలం ప్రకటన**

ఆమదాలవలస పురపాలక సంఘమునకు చెందిన కూరగాయల మార్కెట్లో గల మిగిలిన షాపులు గుత్తకు ఇచ్చుటకు గాను **తే 27-01-2026 ది అనగా మంగళవారం ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమీషనరు వారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం వేయబడును.** కావున ఆసక్తి కలిగిన వారు సదరు వేలం పాల్గొనవలెను మిగిలిన వివరములకు కార్యాలయ పని వేళలలో సంబందిత అధికారులకు సంప్రదించవలెను.

సం/- కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత:** శ్రీ వాకాడ రాంబాబు, తండ్రి: వాకాడ హరిచంద్ర రావు, ఇంటి నెం.5-137, సంభాన వీధి, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532201, **సహ-ఋణగ్రహీత:** శ్రీ వాకా హరిచంద్ర రావు, తండ్రి: లేటు వాకాడ మల్లేశు, ఇంటి నెం.5-137, సంభాన వీధి, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532201.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్ మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - బరోడా హోమ్ లోన్ ప్రకారం టెర్మ్‌లోన్ - 59350600007652 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.24-12-2025**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.08-12-2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.13.12.2025** నాటికి **రూ.4,57,239/-** పై (అక్షరాల నాలుగు లక్షల యాభై ఏడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **వర్తించని వడ్డీ రూ.2,854.49** పై (అక్షరాల రెండు వేల ఎనిమిది వందల యాభై నాలుగు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) + **అన్‌సర్వీస్‌డ్ వడ్డీ రూ.10,379.06** పై (అక్షరాల పది వేల మూడు వందల డెబ్బై తొమ్మిది రూపాయల ఆరు పైసలు మాత్రమే) + **కాంపౌండింగ్ వడ్డీ రూ.114/-** (అక్షరాల నూట పద్నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.14-12-2025 నుండి వర్తించని వడ్డీ** మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, రఘునాథపురం గ్రామం మరియు పంచాయితీ, సంభాన వీధి, సర్వే నెం.397లోని 43.54 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఒక అంతస్తు నివాస భవనంలో డోర్ నెం.5-137, హెచ్ఎస్‌సి నెం.5160 మరియు అసెస్‌మెంట్ నెం.5215తో గల ఒక అంతస్తు 305 చ॥అ॥లు కొలతలతో నిర్మితమైన యావత్తు ఆస్తి. **కొలతలు : తూర్పు నుండి పడమర :** 10 అ॥లు & 7 అంగుళాలు లేదా 4.019 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 28 అ॥లు & 5 అంగుళాలు లేదా 8.069 మీ॥లు.

పైన తెలిపిన కొలతలలోని స్థల విస్తీర్ణం : **43.54 చ॥గ॥లు.,**

**ఆస్తికి హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం :** వాకాడ మహాలక్ష్మి గారికి చెందిన ఇల్లు, **పడమర:** వాకాడ అప్పలస్వామిగారికి చెందిన ఇల్లు, **ఉత్తరం :** వాకాడ సాంబమూర్తి గారికి చెందిన ఇల్లు.

**గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.982/2021, తేది.22.04.2021** ప్రకారం **వాకాడ రాంబాబు, తండ్రి: హరిచంద్రరావు గారి పేరున కలదు.**

తేది : 24-12-2025
ప్రదేశం : టెక్కలి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత:** శ్రీ పుచ్చకాయల రమేష్ కుమార్, తండ్రి: కమ్మయ్య, హెచ్.నెం.1-96, పెద్ద వీధి, కణితివూరు, నందిగం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532218 **సహ-ఋణగ్రహీత:** శ్రీమతి పుచ్చకాయల జయశ్రీ రెడ్డి, భర్త: పుచ్చకాయల రమేష్, పెద్ద వీధి, కణితివూరు, నందిగం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532218.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్ మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - బరోడా హోమ్ లోన్ ప్రకారం టెర్మ్‌లోన్ - 59350600002275 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.24-12-2025**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.27-11-2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.07.12.2025** నాటికి **రూ.17,51,463.24** పై (అక్షరాల పదిహేడు లక్షల యాభై ఒక వేల నాలుగు వందల అరవై మూడు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + **వర్తించని వడ్డీ రూ.18,030.42** పై (అక్షరాల పద్దెనిమిది వేల ముప్పై రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) + **అన్‌సర్వీస్‌డ్ వడ్డీ రూ.41,110.98** పై (అక్షరాల నలభై ఒక వేల నూట పది రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + **కాంపౌండింగ్ వడ్డీ రూ.721/-** (అక్షరాల ఏడు వందల ఇరవై ఒక రూపాయలు మాత్రమే) + **తేది.08-12-2025 నుండి వర్తించని వడ్డీ** మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్-రిజిస్ట్రార్ పరిధిలో, శ్రీకాకుళం జిల్లా, నందిగం మండలం, కణితివూరు గ్రామం మరియు పంచాయితీ, పెద్ద వీధి దక్షిణం వైపు, సర్వే నెం.50-1లోని 266.66 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ క్రింది మరియు మొదటి అంతస్తులతో గల నివాస భవనం యావత్తు ఆస్తి. **కొలతలు : తూర్పు నుండి పడమర :** 24 అ॥లు లేదా 7.320 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 100 అ॥లు లేదా 30.500 మీ॥లు. **మొత్తం విస్తీర్ణం 266.66 చ॥గ॥లు. హద్దులు: తూర్పు:** పుచ్చకాయల రామారావు గారికి చెందిన స్లాబ్డ్ ఇల్లు, **దక్షిణం :** గిన్ని భాస్కరరావు గారికి చెందిన ఖాళీ స్థలం, **పడమర:** నీలపు గౌరమ్మ గారికి చెందిన స్లాబ్డ్ ఇల్లు, **ఉత్తరం :** రోడ్డు.

**గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.3147/2018, తేది.16.11.2018** ప్రకారం **శ్రీమతి పుచ్చకాయల జయశ్రీరెడ్డి, భర్త: రమేష్ రెడ్డి గారి పేరున కలదు.**

తేది : 24-12-2025
ప్రదేశం : టెక్కలి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

21-12 pg 9 22.qxd:21-12 pg 9 22.qxd 1/1/02 6:44 AM Page 1



# వినూత్న ప్రతిభకు 'బాల పురస్కార్'



చుట్టూ ఎన్నో సమస్యలున్నా వాటిని చూసి చూడనట్లుగా వదిలేస్తుంటారు చాలామంది. కానీ, పూజా పాల్ అలా వదిలే యాలనుకోలేదు. దానికి పరిష్కారం ఆలోచించింది. తనలోని సృజనాత్మకతకు పదును పెట్టి ఓ సరికొత్త ఆవిష్కరణను రూపొందించింది. ఈ వినూత్న ప్రతిభే తాజాగా ఆమెకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' అవార్డు దక్కేలా చేసింది. పూజది ఉత్తరప్రదేశ్ బారాబంకి ఏర్పాటు ఓ మారుమూల గ్రామం. ఆమెది నిరుపేద కుటుంబం. తండ్రి కూలీ, కాగా తల్లి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో వంట మనిషి పేదింట్లో పుట్టిన చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా ఉండేదామె. స్కూల్లో ఆమె ప్రతిభను గుర్తించిన టీచర్లు ఆమెను ఎంతో ప్రోత్సహించేవారు.

**అప్పుడొచ్చింది ఆలోచన!..** ప్రస్తుతం సఫర్ జంగ్‌లోని ఓ కాలేజీలో 12వ తరగతి చదువుతోంది పూజ అయితే పదో తరగతి వరకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన ఆమెకు ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడు. ఓ సంఘటన ఎదురైంది. మా స్కూల్‌కి దగ్గరలోనే ఓ పంట పొలం ఉండేది. అందులో పండించిన ధాన్యాన్ని నూర్పిడి (మెషినరీ సహాయంతో ధాన్యాన్ని వేరు చేసి వాటిపై పొట్టు తొలగించే ప్రక్రియ) చేసే సమయంలో ఆ పరిసరాలన్నీ సన్నటి పొట్టు, దుమ్ముధూళితో నిండిపోయేవి. అలా ఓ రోజు మా తరగతి గదిలోకి ఆ పొట్టు రేణువులు వ్యాపించాయి. దాంతో కాసేపు ఊపిరాడనట్లుగా అనిపించింది. తోటి విద్యార్థులు, టీచర్లూ ఇబ్బంది పడడం గమనించారు. అయితే ఎప్పుడో ఒకసారి ఇలాంటి కాలుష్యంతో ఇబ్బంది పడే మా పరిస్థితే ఇలా ఉంటే. నిరంతరం ఈ పనిలోనే నిమగ్నమయ్యే రైతులు ఇంకెంత ఇబ్బంది పడాలి? అన్న ఆలోచన వచ్చింది. అందుకే ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోవాలనుకున్నా ఇదే పరిశీలన మా సైన్స్ టీచర్తో చర్చిస్తే నన్ను ప్రోత్సహించారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లోనూ మా అమ్మానాన్న నాకు ఆర్థికంగా సహకరించి నా వెన్నుతట్టారు.." అని చెబుతోంది పూజ. ◘

## చక్కటి జుట్టు కోసం ఉల్లి నూనె

పని ఒత్తిడి, వాతావరణ కాలుష్యం కారణంగా చాలామందికి చిన్న వయసులోనే వివిధ రకాల జుట్టు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని దూరం చేసుకునేందుకు దొరికే వివిధ రకాల హెయిర్ ఉత్పత్తులను, నూనెను ఆశ్రయిస్తున్నారు. కానీ, ఇలాంటి కొన్ని ఉత్పత్తులను ఇంట్లోనే సహజసిద్ధంగా చేసుకోవచ్చంటు న్నారు నిపుణులు. ఈ ఉల్లి నూనె అలాంటిదే! కావాల్సినవి .. కొబ్బరినూనె అరకప్పు కరివేపాకు 15 నుంచి 20 రెబ్బలు సహాయం మెంతులు టేబుల్ స్పూన్ .. ఉల్లిపాయ (సన్నగా తరుక్కోవాలి) తయారీ పైన చెప్పిన పదార్థాలన్నీ ఓ మందపాటి పాత్రలో తీసుకుని మీడియం మంట పై అరగంట పాటు మరగనివ్వాలి. ఆ తర్వాత మిశ్రమాన్ని చల్లార నిచ్చి వడకట్టాలి. ఈ నూనెను బాటిల్లో నింపి.. కావాల్సినప్పుడు ఉపయోగించాలని నిపుణులు చెబుతున్నారు.



**ప్రయోజనాలివే!** .. కరివేపాకులో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు కావాల్సిన తేమను అందిస్తాయి సహజమైన మాయిశ్చరైజర్ పనిచేస్తాయి. ఇందులోని ప్రొటీన్లు జుట్టుకు పటుత్వాన్ని అందిస్తాయంటున్నారు నిపుణులు. .. కొబ్బరి నూనె కురులకు రక్షణ కలిగిస్తుంది. కుదుళ్లకు బలాన్ని అందించి జుట్టు చివర్లు చిట్లిపోకుండా కాపాడుతుందట. మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్ చుండ్రు సమస్యను తగ్గించడంలో సహాయం చేస్తాయంటున్నారు నిపుణులు .. ఇక ఉల్లిపాయ జుట్టు రాలడాన్ని అరికట్టి ఒత్తుగా పెరిగేలా సహకరిస్తుందని చెబుతున్నారు. ◘

## పిల్లల్ని కంటే వృద్ధాప్యమా?



గర్భం దాల్చడం, పిల్లలకి పాలుపట్టడం, వాళ్ల అలనాపాలనా చూడటం... ఇవన్నీ స్త్రీలలో ముందుగానే వృద్ధాప్య లక్షణాలను కలిగి ఉంటాయి. తీసుకొస్తాయన్న భావన ఇప్పటికీ చాలా సమాజాల్లో ఉంది. అలాగే, ఇందువల్ల వాళ్ల ఆయుష్షు తగ్గుతుందన్న భయం కూడా కొనసాగుతూనే ఉంది. అవన్నీ ఒట్టి అపోహలేనని కొట్టిపారేస్తున్నారు నెదర్లాండ్స్‌లోని గ్రానింగన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. కొత్త విభిన్నమైన పరిశోధన చేశారు. గత 250 ఏళ్ల కాలంలో నెదర్లాండ్స్‌లో వివిధ ఆసుపత్రుల్లో నమోదైన వేలాది మహిళల ఆరోగ్యం గురించి ఏఐ సాయంతో గుర్తించారు. అప్పుడే ఆ దేశంలో 18661868 మధ్య ఏర్పడ్డ కరవు పరిస్థితులూ వాళ్ల దృష్టికి వచ్చాయి. ఆ కరువులో పిల్లల్ని కన్నతల్లుల ఆరోగ్యం మిగిలినకాలాలకి చెందినవాళ్లకన్నా... బాగా దెబ్బతిన్నదనీ, నలభై ఏళ్ల వయసులోనే వాళ్లలో వృద్ధాప్య ఛాయలు వచ్చాయనీ, అరవైయేళ్లకే తీవ్ర అనారోగ్యాలకిరనీ తేల్చారు. అంతకుముందూ. ఆ తర్వాతా కాలాల్లోని తల్లులకి ఈ లక్షణాలు లేవట. కరవు పరిస్థితుల్లో పోషకాహారలేమి, పేదరికం, సామాజిక అభద్రత... ఇవే వాళ్ల ఆరోగ్య సమస్యలకి ప్రధాన కారణాలని గుర్తించారు. ఆ పరిస్థితులు ఎక్కడున్నా సరే... అవి పిల్లల పోషణని పెనుభారంగా మార్చి వృద్ధాప్య లక్షణాలను ముందుగానే తెస్తున్నాయనీ, అంతేతప్ప పిల్లల్ని కనడానికి కారణం కాదట చెబుతున్నారు. ◘

## రుష్యశృంగ మహర్షి



కశ్యప ప్రజాపతి కుమారుడైన విభాండక మహర్షి సంధ్యా వందనం చేస్తున్న సమయంలో, ఆకాశమార్గాన వెళ్తున్న ఊర్వశి కనిపించింది. ఆమెని చూస్తున్న మహర్షి వీర్యం సరోవరంలో పడింది. దాన్ని సేవించిన జింక గర్భం దాల్చి కొమ్ము గల బాలునికి జన్మనిచ్చింది. ఆ జింక గతజన్మలో ఇంద్రుని కొలువులో నాట్యంచేసే చిత్రరేఖ. తన నాట్యం చూడవచ్చిన లేళ్లను చూస్తూ, ఏకాగ్రత లోపించిన చిత్రరేఖను ఇంద్రుడు లేడిగా జన్మించమని శపించాడు. మనిషి రూపంలో బాలుడు జన్మించినపుడు, శాప విమోచన అవుతుందన్నాడు. ఆ బాలుడే రుష్యశృంగుడు. బాహ్య ప్రపంచం, స్త్రీ పురుష భేదం తెలియకుండా పెరిగిన రుష్యశృంగుడు జ్వలిస్తున్న అగ్నిగుండంలా ఉండేవాడు. అంగదేశరాజు రోమపాదునికి సంతానం కలగలేదు. అతడు దశరథుని కుమార్తె శాంతను పెంచుకుంటానని అడిగాడు. దశరథుడు మొదట అంగీకరించలేదు. కులగురువైన వశిష్టుడు చెప్పగా.. ఏడాదిలో అదునెలలు రోమపాదుని దగ్గర శాంతను ఉంచేందుకు అంగీకరించాడు. ఈలోగా రోమపాదుని వద్ద గోదానం అందుకుంటున్న బ్రాహ్మణుడు తన పుత్రుడికి కూడా గోవును దానం చేయమన్నాడు. అందుకు రోమపాదుడు అవమానించగా ఆగ్రహించిన బ్రాహ్మణుడు నీ రాజ్యంలో వర్షాలు పడవని శపించాడు. రాజ్యం కరవుకాటకాలతో అల్లాడుతుండగా.. రుష్యశృంగుని రప్పిస్తే.. వర్షాలు పడి సుభిక్షం అవడంతో పురోహితులు. విభాండకుడు తన పుత్రుణ్ణి ఎక్కడికీ పంపడని తెలిసిన రోమపాదుడు విభాండకుడు లేని సమయంలో వేశ్యలను పంపాడు. వారు స్త్రీ పురుష భేదం తెలియని రుష్యశృంగుని కౌగలించుకొని ఆకర్షించి, వెంట తీసుకెళ్లారు. వెంటనే అంగరాజ్యంలో వర్షం కురిసింది. విభాండకుడు ఆగ్రహించకుండా రుష్యశృంగునికి శాంతతో వివాహం చేశాడు రోమపాదుడు. తర్వాత రుష్యశృంగుని ఆధ్వర్యంలో దశరథుడు పుత్రకామే యాగం చేయగా శ్రీరాముడు జన్మించాడు. అలా రాముడి జన్మకి రుష్యశృంగమహర్షి కారణమయ్యాడు. ◘

## పిల్లలకోసం మినీ నెబ్యులైజర్ !



చలి కాలం లో కొందరు పిల్లలు జలుబు, ఉబ్బసంతో ఊపిరి ఆడక ఇబ్బంది ఉన్నప్పుడు నెబ్యులైజర్‌లో మందు వేసి ఆవిరి పట్టిస్తే చాలు... వాళ్లకు ఎంతో ఉపశమనం గా అనిపిస్తుంది. అలాగని పిల్లల్ని తీసుకెళ్లిన ప్రతిచోటకూ పెద్ద పెట్టె రూపంలో ఉంటే ఆ నెబ్యులైజర్ను తీసుకెళ్లడం కష్టం. పైగా, దానికోసం స్విచ్బోర్డునూ వెతుక్కోవాలి. ఆ ఇబ్బంది లేకుండా, ఎక్కడున్నా చిన్నారులు ఉపయోగించుకునేందుకు వీలుగా వచ్చిందే ఫోర్టబుల్ నెబ్యులైజర్. హ్యాండ్ బ్యాగులో పట్టేంత చిన్నగా ఉంటే ఈ నెబ్యులైజర్‌లో మందు వేసి, బటన్‌ను ఉంచితే చాలు... మందు ఆవిరిరూపంలో వస్తుంది. పనైపోయాక ఆఫ్బటన్ ను అవసరమైతే సరిపోతుంది. రీఛార్జబుల్ బ్యాటరీలతో వచ్చే ఈ నెబ్యులైజర్‌లోని మెడిసన్ కప్పు అప్పుడప్పుడూ శుభ్రం చేసుకుంటే కావాల్సినప్పుడు వాడుకోవచ్చు.



ప్రొటీన్ షేక్, ప్రొటీన్ బార్, స్మూతీ, ఎనర్జీ బైట్, పాన్ కేక్, మఫిన్... ఇలా ఎన్నిటిలోనో బనానా పౌడర్ వాడండి. ఇందులో పొటాషియం, క్యాల్షియం, ఐరన్, భాస్వరం.. ఇలా

## బనానా పౌడర్ ఇంట్లోనే ..

ఎన్నో పోషకాలుంటాయి. ఈ పౌడర్ను కొంటే రసాయనాలు ఉంటాయి కనుక ఇంట్లోనే చేసుకుందామా... బనానా పౌడర్ కోసం.. పచ్చి అరటికాయలు అర డజను తీసుకోవాలి. వాటిని కడిగి, తుడిచి పీల్ చేయాలి. తర్వాత సన్నగా సైసులు చేయాలి. వీటిని పళ్లెల్లో పరిచినట్లుగా అమర్చి నాలుగు రోజులు ఎండబెట్టాలి. బాగా ఎండి.. పెళుసుగా అయ్యాక.. మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ పొడిని తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే చాన్నాళ్లు నిలవుతుంది. ఇతర కాలాల్లో ఎండ వేడిమి ఎక్కువ ఉండదు కనుక దీన్ని వేసవిలో చేయడం మంచిది.

## మనతో మనం..



మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగే, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం. ◘

# తెర

## 'శుభకృత్ నామ సంవత్సరం' గ్లింప్స్ లాంచ్



నవరసరాయ డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'శుభకృత్ నామ సంవత్సరం'. ఎస్ఎస్ సజ్జన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్వి పిక్చర్స్, అవిష్క డ్రీ ప్రొడక్షన్ బ్యానర్స్ పై డిఆర్ విశ్వనాథ్ నాయక్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. గ్లిమ్స్ లాంచ్ ఈవెంట్లో నవరసరాయ డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ.. ఈ వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా కుటుంబంలో సగమైన ఫ్యాన్స్‌కి పేరుపేరునా కృతజ్ఞతలు. మా కుటుంబంలో ఏదైనా సరే మాతో వచ్చి నిలబడే ఫ్యాన్స్‌ని కృష్ణ గారు మాకు ఇచ్చి వెళ్లారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. నరేష్ గారు చేస్తున్న ప్రతి రోల్ చూస్తుంటే చాలా అద్భుతం అనిపిస్తుంది. ప్రతి సినిమాకి ఒక వేరియేషన్ ఇస్తున్నారు. కొత్త డైరెక్టర్స్ ని ప్రోత్సహిస్తున్నారు. నరేష్ గారు సినిమాలో ఉంటే చాలు అనే ఒక ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. పవిత్ర లోకేష్ మాట్లాడుతూ.. నరేష్ గారు లాంటి గొప్ప వ్యక్తితో జీవించడం దేవుడి ఆశీస్సులుగా భావిస్తున్నాను. నరేష్ గారు ప్రతి క్యారెక్టర్ కి ఎంతో ప్రిపేర్ అవుతారు. చిన్న పెద్దా అని ఉండదు. అన్నీ ఒకేలా చూస్తారు. ఆయన చాలా బిజీగా ఉన్నారు. ఆయనకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. డైరెక్టర్ రామ్ అబ్బరాజు మాట్లాడుతూ... అందరికీ గుడ్ ఈవెనింగ్. నరేష్ గారికి హ్యాపీ బర్త్డే, కంగ్రాజులేషన్స్. ఆయన యాభై నాలుగు ఏళ్ల అద్భుతమైన ప్రయాణంలో మేము కూడా భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉంది.

## #VT 15 టైటిల్ కొరియన్ కనకరాజు రిలీజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ #VT 15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, గేజు క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది. హర్రర్, కామెడీని క్రాస్‌కల్చరల్ ట్విస్ట్‌తో బ్లెండ్ చేస్తూ #VT 15 ఇండియన్, కొరియన్ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఇంతకు ముందు చేయని డిఫరెంట్ క్యారెక్టర్ లో కనిపించ బోతున్నారు. వరుణ్ తేజకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను థ్రిల్ అందించే గ్లింప్స్ ద్వారా రిలీజ్ చేశారు. టీజర్ కొరియన్ పోలీసులు సత్యను క్రూరంగా కొట్టి ఇంటరాగేషన్ చేయడంతో టీజర్ ప్రారంభమవుతుంది. తను అనంత పురంలోని పెనుకొండకు చెందిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ అని చెబుతాడు. వరుణ్ తేజ్ ఈ సినిమా కోసం కంప్లీట్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. ఆయన లుక్ ప్రజెన్స్ అదిరిపోయింది. పాత్రలో పూర్తిగా ఒదిగిపోయారు. రితికా నాయిక్ హీరోయిన్‌గా ఆకట్టుకుంటే, సత్య తనదైన టైమింగ్‌తో మరోసారి నవ్వులు పండించారు. దర్శకుడు మేర్లపాక గాంధీ మరోసారి తన ప్రత్యేకమైన నెరేటివ్ స్టైల్ తో అదరగొట్టారు. వినోదం, యాక్షన్, హారర్‌ని అద్భుతంగా మేళవిస్తూ ఒక ఫస్ట్-ఆఫ్- ఇట్స్-కైండ్ గ్లింప్స్ అని అందించారు. మొత్తానికి, ఈ గ్లింప్స్ ఒక వైల్డ్, డిఫరెంట్ సినిమాకు స్ట్రాంగ్ ఫౌండేషన్ వేసింది. అంచ నాలు లెవెల్‌కు వెళ్ళాయి. ఇది వరుణ్ తేజ్ కి పర్ఫెక్ట్ బర్త్ డే ట్రీట్ గా నిలిచింది. గ్లింప్స్ ద్వారా మేకర్స్ 2026 వేసవిలో థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు.

## 'డియర్ ఆస్ట్రోనాట్' ఫస్ట్ లుక్



వరుణ్ సందేశ్ వితిక షేరు కలయికలో వస్తున్న 'డియర్ ఆస్ట్రోనాట్' ఫస్ట్ లుక్ విడుదలమనస్విని భాగ్యరాజా సమర్పణలో యువన్ కృష్ణ ఎంటర్టైన్మెంట్స్ పతాకం పై నిజ జీవితం లో భార్య భర్తల అయిన వరుణ్ సందేశ్ మరియు వితికా షేరు హీరో హీరోయిన్‌గా కార్తీక్ భాగ్యరాజా స్వయ దర్శకత్వంలో నిర్మించబడుతున్న చిత్రం 'డియర్ ఆస్ట్రోనాట్'. ఈ చిత్రం యొక్క మొదటి పోస్టర్ ను ఇటీవలే విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ ఖిఖిచిన్నప్పటి నుంచి అంతరిక్షంలోకి వెళ్లాలని, నక్షత్రాల మధ్య విహరించాలని కలలు కనే ఒక మహిళ కథే ఖిఖిడియర్ ఆస్ట్రోనాట్ఖిఖి చిత్రం. ఆకాశమే హద్దుగా తాను ఆస్ట్రోనాట్ అవ్వాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆమె ఎదుర్కొన్న సవాళ్లు, చేసిన పోరాటమే ఈ చిత్ర కథాంశం. ఇది ఒక ఇన్స్పిరింగ్ కథ, చాలా కొత్తగా ఉంటుంది. వరుణ్ సందేశ్ మరియు వితికా షేరు అద్భుతంగా నటిస్తున్నారు. కార్తీక్ కొడకండ్ల సంగీతం అందిస్తున్నారు. మంచి నిర్మాణ విలువలతో సరికొత్త కథ కథనంతో ఖిఖిడియర్ ఆస్ట్రోనాట్ఖిఖి సినిమా ని చిత్రీకరిస్తున్నాముఖిఖి అని తెలిపారు.

## రూ.100.2 కోట్ల గ్రాస్ సాధించిన 'అనగనగా ఒక రాజు'



మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక'అనగనగా ఒక రాజు' తో మరో స్థాయికి చేరుకున్నారు. ఈ చిత్రం నవీన్ పొలిశెట్టి కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100.2 కోట్ల గ్రాస్‌ను సాధించి, బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తోంది. థియేటర్లలో ప్రేక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ, ఈ సంక్రాంతి పండుగను మరింత వైభవంగా మార్చింది. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన థియేటర్లలో అడుగుపెట్టిన 'అనగనగా ఒక రాజు'చిత్రం, మొదటి షో నుంచే విశేష స్పందనను సొంతం చేసుకుంది. ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమా మరో మైలురాయిని నమోదు చేసింది. యూఎస్‌లో నవీన్ పొలిశెట్టి వరుసగా మూడు సినిమాలతో 1 మిలియన్‌కు పైగా వసూళ్లను సాధించిన ఘనతను అందుకున్నారు. ఇది కొద్దిమందికే దక్కిన అరుదైన విజయంగా నిలిచింది. అంతేకాదు, రోజువారీ కలెక్షన్లు బలంగా కొనసాగుతుండటంతో ఖిఅనగనగా ఒక రాజుఖి ఇప్పుడు ప్రతిష్టాత్మక 2 మిలియన్ మార్క్ వైపు వేగంగా దూసుకెళ్తోంది. పండుగ సమయంలో తీవ్ర పోటీ ఉన్నప్పటికీ.. అద్భుతమైన స్క్రీన్ హోల్డింగ్, వ్యూహాత్మక ప్లేస్‌మెంట్‌తో ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ మోక్ష మూవీస్ ఈ చిత్ర భారీ విజయంలో కీలక పాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోనూ అసాధారణమైన బలం చూపిస్తూ సంచలన వసూళ్లతో దూసుకు పోతోంది 'అనగనగా ఒక రాజు' భారీ సంక్రాంతి పోటీ ఉన్నా, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌కి చెందిన డిస్ట్రిబ్యూటర్లు అందరూ కూడా సినిమాకు అండగా నిలిచి, ఉత్తమ విడుదల అందించారు.

## 'చీన్ టపాక్ డుం డుం' ఘనంగా ప్రారంభం



శుభం ఫేమ్ గవిరెడ్డి శ్రీను హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'చీన్ టపాక్ డుం డుం'. అధికారికంగా పూజా కార్యక్రమంతో ప్రారంబమైంది. అమెజాన్ ప్రైమ్ హిట్ సిరీస్‌లు కుమారి శ్రీమతి, శుభం ద్వారా నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రచయితనటుడు గవిరెడ్డి శ్రీను కెరీర్‌లో కొత్త అధ్యాయా నికి ఈ మూవీ శ్రీకారం చుట్టింది. ఆద్యంతం వినోదాత్మక చిత్రంగా 'చీన్ టపాక్ డుం డుం' తెరకెక్కనుందని టైటిల్ విన్న ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తు న్నారు. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్క నున్న ఈ చిత్ర ప్రారంభోత్సవం సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్టార్ హీరోయిన్ సమంత, దర్శకులు మల్లిడి వశిష్ఠ, గోపీచంద్ మలినేని, నందిని రెడ్డి, బివిఎస్ రవి, గౌతమి తదితరులు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు సన్నివేశానికి సమంత క్లాప్ కొట్టారు. గోపిచంద్ మలినేని తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. మల్లిడి వశిష్ఠ కెమెరా ఆన్ చేశారు. నందిని రెడ్డి, బివిఎస్ రవి, గౌతమి కలిసి స్క్రిప్ట్‌ను అందజేసి చిత్రానికి శుభారంభం పలికారు. ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి నిర్మిస్తు న్నారు. ఆయన సంస్థ విలేజ్ టాకీస్‌లో తెరకెక్కి స్తున్న ప్రథమ చిత్రం ఇదే కావడం విశేషం. 'చీన్ టపాక్ డుం డుం' చిత్రానికి వై.ఎన్. లోహిత్ దర్శకత్వం వహిస్తు న్నారు. హీరోయిన్‌గా బ్రిగిడా సాగా నటిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను దివ్య తేజస్వి, విక్రమ్ కుమార్ కె,నాగ్ ట్రైల్‌బ్లేజర్, ఏకలవ్య కలిసి అందిస్తున్నారు.

## 'కాన్ సిటీ' టైటిల్ ఫస్ట్‌లుక్



ఫ్యామిలీ ఎంటర్‌టైనర్'కాన్ సిటీ' టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు లోకేష్ కనకరాజ్ లాంచ్ చేశారు. ఈ చిత్రంలో అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో కనిపించగా, మలయాళ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అన్నా బెన్, కామెడీ కింగ్ యోగి బాబు, వెటరన్ నటి వడివుకరసి తో పాటు చైల్డ్ ఆర్టిస్ట్ అకిలన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవర్ హౌస్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది, హరీష్ దురైరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లోకేష్ కనగరాజ్ లాంచ్ చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్ మధ్యతరగతి కుటుంబం మనసుని తాకేలా ప్రజెంట్ చేస్తోంది. అర్జున్ దాస్ ఆఫీస్ బ్యాక్‌ప్యాక్‌తో అన్నా బెన్ హ్యాండ్‌బ్యాగ్‌తో యోగి బాబు, వడివుక్కరసి ట్రావెల్ బ్యాగ్స్‌తో చిన్నారి అకిలన్ విజయాన్ని సూచించే ట్రోఫీని తీసుకెళ్లడం క్యూరియాసిటీ పెంచింది. తాజా టైటిల్, పోస్టర్ అద్భుతమైన స్పందనను పొందాయి. ఈ సినిమా మంగళూరు, చెన్నై , ముంబైలలో షూటింగ్ 80 పూర్తయింది. ఈ చిత్రం తమిళం, తెలుగులో ఒకేసారి విడుదలవుతోంది.


21-01pg10.qxd:21-01pg10.qxd 1/1/02 6:32 AM Page 1





# టాటా స్టీల్ చెస్‌లో గుకేష్‌తో అర్జున్ డ్రా

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ లో తన దేశస్థుడు దొమ్మరాజు గుకేష్ తో జరిగిన రౌండ్ 3లో గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ టోర్నమెంట్‌లో తన రెండవ డ్రా ఆడాడు. అయినా అర్జున్ మరో 4 మంది ఆటగాళ్లతో కలిసి సంయుక్తంగా ఆధిక్యంలో ఉన్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు గ్రాండ్ మాస్టర్ నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్, అమెరికా గ్రాండ్ మాస్టర్ హాన్స్ నీమాన్, జర్మనీకి గ్రాండ్ మాస్టర్ మాథియాస్ బ్లూబామ్ మరియు నెదర్లాండ్ గ్రాండ్ మాస్టర్ జోర్డాన్ వాన్ ఫారెస్ట్ ఒక్కొక్కరు 2 పాయింట్లతో ఉన్నారు. అయితే డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద రౌండ్3లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన థాయ్ దై వాన్ న్గుయెన్‌తో జరిగిన డ్రా తో బోర్డులో తన మొదటి పాయింట్లను సంపాదించాడు. అంతకు ముందు, అర్జున్ చేతిలో తొలి రౌండ్‌లో ఓటమి పాలైన ప్రాగ్, రౌండ్ 2లో ఉజ్బెక్ గ్రాండ్ మాస్టర్ నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ చేతిలో బ్లాక్ పావులతో ఓడిపోయాడు. అలాగే అరవింద్ చితంబరం నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్‌తో వరుసగా మూడో డ్రా ఆడి అజేయంగా నిలిచి 5 మంది లీడర్ల కంటే అర పాయింట్ వెనుకబడి ఉన్నాడు. విజ్క్ ఆన్ జీ ఈ సంవత్సరం మొట్టమొదటి సూపర్ బిలీ క్లాసికల్ టోర్నమెంట్, మాస్టర్స్ విభాగంలో 14 మంది పాల్గొంటుండగా, ఒకే రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు.



# ప్రో రెజ్లింగ్ లీగ్‌లో యుపి చేతిలో ఢిల్లీ చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్ 2026 యొక్క 7వ మ్యాచ్‌లో యుపి డామినేటర్స్ 5-4 తేడాతో ఢిల్లీ దంగల్ వారియర్స్‌ను ఓడించి, 4-1 తేడాతో కీలక విజయాన్ని సాధించింది. అనస్తాసియా అల్పీవా, కెప్టెన్ సుజీత్ కల్కల్ లతో ఢిల్లీ టై యొక్క ప్రారంభంలో ఆధిపత్యం చెలాయించిన తర్వాత, యుపి తప్స్య గహ్లావత్, కెప్టెన్ నిషా దహియా నేతృత్వంలో చివరి దశలో పుంజుకుంది. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత ఆంటిమ్ పంఘల్ నుండి నిర్ణయాత్మక ఫైనల్ ప్రదర్శనను ప్రదర్శించింది. 86 కిలోల పురుషుల బౌట్‌లో ఢిల్లీ మైఖైలోవ్ వాసిల్‌ను 7-4 తేడాతో ఓడించింది. తర్వాత అల్పీవా 76 కిలోల మహిళల విభాగంలో ఆధిక్యాన్ని రెట్టింపుచేసింది. వరుస టేక్‌డౌన్‌అండ్‌టర్న్ కాంబినేషన్‌లతో ఓజో దమోలా హన్నాను 11-2 తేడాతో ఓడించింది. 74 కిలోల పురుషుల పోటీలో ఢిల్లీ జోరు కొనసాగింది. అజర్‌బైజాన్‌కు చెందిన తురాన్ బేరామోవ్ అభిమన్యు మండ్‌వాల్‌ను 3-0 తేడాతో ఓడించి ఢిల్లీని 30 ఆధిక్యంలోకి నెట్టాడు. 57 కిలోల మహిళల బౌట్‌లో అండర్ 20 ప్రపంచ ఛాంపియన్ తప్స్య గహ్లావత్ ద్వారా యుపి ఖాతా తెరిచింది. ఆమె 8-2తో విజయం సాధించి యుపిని తిరిగి టైలోకి తీసుకువచ్చింది. అయితే, 65 కిలోల పురుషుల విభాగంలో సుజీత్ కల్కల్ కమాండింగ్ ప్రదర్శన ఇవ్వడంతో ఢిల్లీ వెంటనే స్పందించింది. విశాల్ కాళీ రామన్‌ను ఓడించి ఢిల్లీ ఆధిక్యాన్ని 4-1కి పెంచింది. పురుషుల 57 కిలోల బౌట్‌లో రాహుల్ దేస్వాల్ శుభమ్ కౌశిక్‌పై 8-5 తేడాతో విజయం సాధించడంతో టై మారిపోయింది. అక్కడ జస్పూరన్ సింగ్ రోనక్‌ను 3-1 తేడాతో ఓడించి అంతరాన్ని మరింత తగ్గించాడు. 62 కిలోల మహిళల బౌట్‌లో కెప్టెన్ నిషా దహియా బౌలింగ్ వేసి అంజ్లీని 9-5తో ఓడించి టైను 4-4తో సమం చేసింది.








# న్యూజిలాండ్‌తో ఓటమి ఫలితం

## టీమిండియా వన్డే నుండి ముగ్గురు ఔట్.. బిసిసిఐ సెలక్టర్ల కఠిన నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** భారత్, న్యూజిలాండ్ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను ఆడాయి. న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుంది. కివీస్ భారత్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకోవడం ఇదే తొలిసారి. రెండు జట్ల మధ్య ఏడుసార్లు ద్వైపాక్షి క సిరీస్‌లు జరిగినా కానీ టీమిండియాపై భారత్‌లో ఒక్కసారి కూడా కివీస్ గెలిచింది లేదు. నాలుగు ఐసీసీ టోర్నమెంట్లు సహా భారత్ కు 16 సార్లు వచ్చిన న్యూజిలాండ్ ఒక్కసారి కూడా విజేతగా నిలవలేకపోయింది. అంతేకాదు కేవలం మూడుసార్లు మాత్రమే సిరీస్ ఫలితం చివరి మ్యాచ్ లో తేలింది. కానీ, ఈసారి మాత్రం న్యూజిలాండ్ పట్టు వదల్లేదు. మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ ను 2-1తో గెలుచుకుని చరిత్ర నెలకొల్పి టీమిండియాకు మరో పరాభవం మిగిల్చింది. ఏడు సిరీస్ ల తర్వాత సొంతగడ్డపై భారత్ కు వన్డేల్లో పరాజయం ఎదురైంది. ఈ ఓటమి తర్వాత, టీం ఇండియా తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, భారత్ తన జట్టులో మార్పులు చేయడం అనివార్యమైన నేపథ్యంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్ల కమిటీ కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వన్డే జట్టు ఓటమికి ముగ్గురు ఆటగాళ్లపై వేటు పడే అవకాశం ఉంది. నితీష్ కుమార్‌రెడ్డి ఇప్పటివరకు టీ20ల్లో బాగా రాణించాడు. అయితే, వన్డేల్లో అతను ప్రభావం చూపలేకపోయాడు. నితీష్ నాలుగు వన్డేల్లో కేవలం 100 పరుగులు మాత్రమే చేశాడు. అంతేకాకుండా ఒక్క వికెట్ కూడా తీయలేదు. వన్డేల్లో తనను తాను నిరూపించుకోలేకపోయాడు. అలాగే భారత అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ప్రదర్శన కూడా క్షీ ణించింది. న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో జడేజా బ్యాటింగ్‌తోనూ, బంతితోనూ విఫలమయ్యాడు. 2025లో 10 వన్డేల్లో జడేజా కేవలం 106 పరుగులు చేసి 12 వికెట్లు పడగొట్టాడు. అతని స్థానంలో అక్షర్ పటేల్‌ను పరిగణించవచ్చు. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ కృష్ణ కూడా వన్డేల్లో స్థిరమైన అవకాశాలను పొందుతున్నాడు. అయితే, అతను ఆశించిన స్థాయిలో ప్రదర్శన ఇవ్వడం లేదు. న్యూజిలాండ్‌లో కృష్ణ వన్డే సిరీస్‌లో ఘోరంగా ఆడాడు. కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అతను అవసరమైన ప్రభావాన్ని చూపలేకపోయాడు. అతని స్థానంలో ప్లేయింగ్ ఎలెవన్‌లో అర్ష్‌దీప్ సింగ్ మంచి ఎంపిక. మూడవ వన్డేలో, ప్రసిద్ స్థానంలో అర్ష్‌దీప్‌కు అవకాశం ఇవ్వబడింది మరియు అతను బాగా బౌలింగ్ చేశాడు. ఈ నేపథ్యంలో వీరిని వరల్డ్ కప్ జట్లు నుండి తొలగించేందుకు సెలక్టర్ల కమిటీ దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# వెస్టిండీస్ ఘోర ఓటమి

## 38 రన్స్‌తో అఫ్ఘానిస్థాన్ ఘన విజయం





**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన తొలి టీ20లో ఆఫ్ఘనిస్తాన్ 38 పరుగుల తేడాతో వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. జద్రాన్ (87) అజేయంగా, రసూలి (84) రాణించి స్కోరును 181-3కి పెంచారు. వెస్టిండీస్ టాప్‌ఆర్డర్ స్పిన్ ద్వయం రషీద్ ఖాన్ (2-19), ముజీబ్ ఉర్ రెహమాన్ (2-29) లతో పోరాడటానికి ఇబ్బంది పడింది. క్వెంటిన్ సాంప్సన్ (30), గుడకేష్ మోటీ (28) ప్రదర్శనతో 143-9 స్కోరుకు చేరుకుంది. తొలి బంతికే రహ్మనుల్లా గుర్బాజ్ రనౌట్ కావడంతో వెస్టిండీస్ కెప్టెన్ బ్రాండన్ సెదికుల్లా అటల్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకున్నాడు. ఆ సమయంలో ఆఫ్ఘనిస్తాన్ మూడో ఓవర్‌లో 219తో పడిపోయింది. కానీ జాద్రాన్, రసూలి వెస్టిండీస్ బౌలింగ్‌లో 113 బంతుల్లో మూడవ వికెట్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వెస్టిండీస్ అవుట్ ఫీల్డ్‌లో కూడా పేలవంగా ఆడి డెత్ ఓవర్లలో కనీసం 3 క్యాచ్‌లను వదులుకుంది. జద్రాన్, రసూలి చివరి 6 ఓవర్లలో 70 పరుగులు చేశారు. ఫాస్ట్ బౌలర్లు మాథ్యూ ఫోర్డ్, షమర్ జోసెఫ్ 91 పరుగులు, ఖారీ పియరీ (0-42) చేశాడు. పవర్ ప్లేలో వెస్టిండీస్ 3-42తో తడబడింది. తొలి ఓవర్లోనే ముజీబ్ కింగ్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. రసూలి అవుట్‌ఫీల్డ్‌లో ఎవిన్ లూయిస్ టాప్‌ఎడ్జ్‌ను పట్టుకోగా, జాన్సన్ చార్లెస్ ఎల్‌బిడబ్ల్యుగా అవుట్ అయ్యాడు. రషీద్ తన వరుస ఓవర్లలో రెండు వికెట్లు పడగొట్టగా, అందులో షిమ్రాన్ హెట్మైర్ (7) కీలక వికెట్ కూడా ఉంది, తొమ్మిదవ ఓవర్లో వెస్టిండీస్ 550కి మరింత దిగజారింది. సాంప్సన్, ఫోర్డ్ (25) కలిసి వెస్టిండీస్ అత్యుత్తమ భాగస్వామ్యంలో 45 పరుగులు చేశారు. ఆ తర్వాత ఫాస్ట్ బౌలర్ జియావుర్ రెహమాన్ తన మొదటి 4 బంతుల్లో 16 పరుగులు ఇచ్చి, తన రిటర్న్ స్పెల్‌లో 2 వికెట్లు పడగొట్టి 336తో ముగించాడు.





# ఇండోనేసియా మాస్టర్స్‌లో.. మెయిన్ డ్రాకు అన్మోల్, ఆకర్షి

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా మాస్టర్స్-2026 ప్రచారానికి భారత షట్లర్లు అన్మోల్ ఖర్బ్, ఆకర్షి కశ్యప్ ప్రధాన డ్రాకు దూసుకెళ్లి శుభారంభం చేశారు. ఇస్టోరా సెనాయన్‌లో మంగళవారం గంటసేపు జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో అన్మోల్ కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌ను 21-18, 20-22, 21-19 తేడాతో ఓడించగా, ఆకర్షి 21-13, 21-17 తేడాతో ఇషారాణి బారువాను చిత్తు చేసింది. మరోవైపు, మహిళల సింగిల్స్ క్వాలిఫైయింగ్ రౌండ్‌లో డెన్మార్క్‌కు చెందిన అమాలియా షుల్జ్ చేతిలో 12-21, 16-21 తేడాతో ఓడిపోయి తస్నిమ్ మీర్ నిష్క్రమించింది. అలాగే భారత జంట రష్మి గణేష్-సానియా సిక్కందర్ క్వాలిఫైయింగ్ రౌండ్‌లో ఓడిపోవడంతో మహిళల డబుల్స్ మెయిన్ డ్రాలో భారత్‌కు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 34 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఈ భారత్ జంట చైనా జంట కెంగ్ షు లియాంగ్-లి హువా జౌ చేతిలో 21-23, 10-21 తేడాతో ఓడిపోయింది. దీంతో ఇండోనేషియా మాస్టర్స్ 2026 మెయిన్ డ్రాలో అర్హత సాధించిన భారత్ షట్లర్ల పేర్లు ఖరారాయ్యారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, శెట్టి ఆయుష్, కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జ్, మహిళల సింగిల్స్‌లో పివి సింధు, మాళవిక బన్సోద్, తన్వి శర్మ, అన్మోల్ ఖర్బ్, ఆకర్షి కశ్యప్, పురుషుల డబుల్స్‌లో హరిహరన్ అంశకరుణన్-ఎంఆర్ అర్జున్, మిక్స్‌డ్ డబుల్స్‌లో కపిల ధృవ్-తనీషా క్రాస్టో, రోహన్ కపూర్-గద్దె రుత్విక ఉన్నారు.

# 'కల'గా మారుతున్న బంగారం, వెండి కొనుగోళ్లు

## ఒక్కరోజులోనే రూ.12వేలు పెరిగిన వెండి

## పసిడిధరలు కూడా రూ.1040 పెరుగుదల



**ముంబయి, జనవరి 20:** బంగారం కొనుగోళ్లు అనేది ఇపుడు సామాన్యమధ్యతరగతికి కలగా మారితే ఇప్పుడు వెండి కూడా అదే బాటలో పట్టింది. వెండి ధరలు ఊహించని స్థాయిలో పెరిగి ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌తో పాటు, సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు ఇవిలు, 5జి టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వెండి వినియోగం భారీగా పెరగడం దీనికి ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. గత నాలుగు రోజుల్లోనే కిలో వెండి ధర ఏకంగా రూ.24 వేల వరకు పెరగడం గమనార్హం. ఇందులో ఒక్క రోజులోనే రూ.12 వేల పెరుగుదల నమోదైంది. దీంతో హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.3.30లక్షలకు చేరింది. ఇంతవరకు వెండిని తక్కువ ధరకే కొనుగోలు చేసే అవకాశం ఉండగా, ఇప్పుడు అది కూడా అందని స్థాయికి చేరింది. ఇక బంగారం ధరలు కూడా అదే దిశగా పరుగులు తీస్తున్నాయి. మంగళవారం ఒక్కరోజే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,040 పెరిగి రూ.1,47,280కు చేరింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.950 పెరిగి రూ.1,35లక్షలుగా నమోదైంది. 24 క్యారెట్ల బంగారం ధర త్వరలోనే రూ.1,50లక్షల మార్క్‌ను తాకుతుందన్న అంచనాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ధరలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. వచ్చే నెల నుంచి శుక్ర మోఢ్యమి ముగిసి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండటంతో బంగారం, వెండి ఆభరణాలపై డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో రాబోయే రోజుల్లో ధరలు ఇంకా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు.

# ఫోన్‌పే ఐపిఒకు సెబీ సిగ్నల్




**న్యూఢిల్లీ,జనవరి 20:** ఆర్థికసేవల చెల్లింపుల సంస్థ ఫోన్‌పే ఐపిఒకు సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సుదీర్ఘ పరిశీలన అనంతరం కొన్ని మార్పులు సూచించింది. ఆ తర్వాత అప్‌డేట్‌చేసిన డిహెచ్ ఆర్‌పిని ఫోన్‌పే త్వరలో అందచేయనున్నది. ఫోన్‌పే ఐపిఒ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరుగుతుంది. ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను పబ్లిక్ ఇష్యూద్వారా విక్రయిస్తారు. ఫ్రెష్ ఇష్యూ ఉండదని సంకేతాలున్నాయి. కంపెనీకి పబ్లిక్ ఇష్యూద్వారా ఎలాంటి నిధులు రావు. ప్రస్తుతం డిజిటల్‌పేమెంట్ మార్కెట్‌లో ఫోన్‌పేదే జోరు. మొత్తం యుపిఐ లావాదేవీల్లో 45శాతం ఈ యాప్‌లోనే జరుగుతాయి. గత ఏడాది డిసెంబరులో 9.8 బిలియన్ లావాదేవీలు జరిగాయని ఎన్పీసిఐ డేటా చెపుతోంది. 2024-25 ఆర్థికసంవత్సరానికిగాను రూ.7115 కోట్ల ఆదాయం పొందింది. ఐపిఒ సైజు, ధరల శ్రేణి వంటి వివరాలు త్వరలో వెల్లడి అవుతాయి. ఐపిఒ సుమారు రూ.12వేల కోట్లవరకూ ఉంటుందని అంచనా.

# రూ.9 లక్షల కోట్ల సంపద ఆవిరి!




## ఈక్విటీ సూచీల్లో అన్నింటా అమ్మకాల జోరు

## నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో మునిగిపోయాయి. అమెరికా, ఐరోపా మధ్య టారిఫ్ అనిశ్చితి, భౌగోళిక, రాజకీయ పరమైన ఉద్రిక్తతలు, ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడితో సూచీలు మంగళవారం భారీగా నష్టపోయాయి. ఐటీ స్టాక్స్ ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజీ సూచీ నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. ఆ తర్వాత సూచీలు కాస్త కోలుకొని రెండు నెలల కనిష్టానికి చేరాయి. ఒక్కరోజులోనే రూ.9లక్షల కోట్లకుపైగా సంపద ఆవిరి అయింది. గత సెషన్‌లో 324 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ మంగళవారం ఏకంగా 1,066 పాయింట్లు తగ్గింది. ఉదయం 83వేల 207 పాయింట్ల వద్ద సూచీ ప్రారంభమైంది. మొదట్లో 83వేల 254 పాయింట్ల గరిష్ఠస్థాయి నమోదు చేసింది. తర్వాత అన్ని రంగాల సూచీలు విపరీతమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా సెన్సెక్స్ ఒక దశలో 82వేల 11 పాయింట్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు 82వేల 180 పాయింట్ల వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ సూచీనిఫ్టీ 353 పాయింట్లు తగ్గి 25 వేల 232పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఒక దశలో 400 పాయింట్లు తగ్గి 25,200 దిగువకు చేరింది. ఫలితంగా మంగళవారం మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్ల పైనే ఆవిరైంది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షీణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ, చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది.

ఇక సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. ఐటీ షేర్లలో అమ్మకాలు మన సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.1 శాతం మేర పతనం కాగా, విప్రో 3 శాతం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ షేర్లు 7 శాతం మేర క్షీణించాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా ఆయా కంపెనీలు బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. ఫలితంగా ఐటీ కంపెనీల లాభాలపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ ఐటీ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తనకు సహకరించకుంటే టారిఫ్‌లు విధిస్తానని యూరోపియన్ యూనియన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల క్రమంలో మళ్లీ టారిఫ్ వార్ భయాలు మార్కెట్లలో మొదలయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. గ్లోబల్ టారిఫ్ విధానంపై అమెరికా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తం కావడంతో ఆ ప్రభావం ఆప్రభావం మార్కెట్లపై పడింది. విదేశీ ఇన్వెస్టర్ల వరుస అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఎఫ్ఐఐలు సోమవారం కూడా రూ.3263 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు. ఫలితంగా దేశీయ మార్కెట్లు భారీగా నష్టపోయాయి.

# ఐటిసి నికరలాభం రూ.235.13కోట్లు

**ముంబయి, జనవరి 20:** ఐటిసి హోటల్స్ మూడవ త్రైమాసికంలో నికరలాభాలు 9.4శాతం పెంచుకోగలిగింది. డిసెంబరు చివరినాటికి మూడు నెలల కాలానికిగాను 235.13 కోట్ల నికరలాభం ఆర్జించింది. గత ఏడాది ఇదేకాలంలో 214.9శాతం మాత్రమే ఆర్జించినసంస్థ ఈసారి పెంచుకోగలిగింది. త్రైమాసికం వారీగాచూస్తే నికరలాభం 77 శాతం పెరిగింది. 132.77 కోట్లే అంతకుముందు త్రైమాసికంలో వచ్చింది. కంపెనీ ఆర్థికఫలితాలు కొత్త లేబర్‌కోడ్‌ల ప్రభావం కూడా చవిచూసాయని, ఒక్కసారి వ్యయంగా 52.53 కోట్లు అదనంగా భారం పడిందని వెల్లడించింది. తొమ్మిదినెలల కాలానికిగాను ఏకకాలానికి లేబర్‌కోడ్‌ల కారణంగా ఈ మొత్తం భరించినట్లు కంపెనీ వివరించింది. ఆతిథ్యరంగంలో దిగ్గజంగా ఉన్న ఈ కంపెనీ రాబడులు కూడా 21.9శాతంపెరిగి 1004.51 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 832.04 కోట్లు ఆర్జించిన కంపెనీకి భారీ స్థాయిలో రాబడులుకూడా వచ్చాయి. ఇక ఈ త్రైమాసికంలో వ్యయాలుకూడా 870.22కోట్లుగా ఉన్నాయి. 17.5శాతం పెరిగాయి. క్రమానుగతంగా చూస్తే త్రైమాసికం వారీగా 24.3శాతంగా ఉన్నాయి. ఐటిసి హోటళ్ల షేర్లు 2.4శాతం క్షీణించి 180.8 రూపాయలుగా బిఎస్ఇలో కొనసాగింది. కంపెనీ ప్రతి వాటాకు రాబడులు రూ.1.13గా ఉన్నట్లు తెల్పింది.

# రెండేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

## ఎస్బీఐ రీసెర్చి నివేదిక వెల్లడి




**న్యూఢిల్లీ,జనవరి 20:** భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా దూసుకెళ్తోంది. 2028 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని భారతీయ స్టేట్ బ్యాంకు రీసెర్చ్ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. అంతేకాకుండా, 2030 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ దేశంగా మారుతుందని అంచనావేసింది. ప్రస్తుతం దిగువ మధ్య ఆదాయ దేశాల జాబితాలో ఉన్న భారత్, 2030 నాటికి ఎగువ మధ్యఆదాయ దేశాల కేటగిరీలోకి చేరుతుందని నివేదిక పేర్కొంది. ఆసమయానికి తలసరి ఆదాయం 4000 డాలర్ల (సుమారు రూ.3.30 లక్షలు) మార్కును అందుకోవచ్చని తెలిపింది. ఈ మార్పుతో చైనా, ఇండోనేషియా వంటి దేశాల సరసన భారత్ నిలుస్తుందని ఎస్‌బిఐ విశ్లేషించింది. “భారత్ మరో నాలుగేళ్లలో, అంటే 2030 నాటికి తలసరి ఆదాయంలో 4000 డాలర్లకు చేరి ఎగువ మధ్య ఆదాయ దేశంగా మారనుందిచి” అని నివేదికలో పేర్కొంది. ఆర్థిక వృద్ధిలో కీలక మైలురాళ్లను కూడా ఈ నివేదిక ప్రస్తావించింది. సుమారు రెండేళ్లలో, అంటే 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి భారత జిడిపి ఐదులక్షలకోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. అలాగే, 2035-36 నాటికి 10 లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని పేర్కొంది. ప్రపంచ బ్యాంకు వర్గీకరణ ప్రకారం, ఎగువ మధ్య ఆదాయ దేశంగా మారాలంటే తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిడిపి) సుమారు 4,500 డాలర్లు ఉండాలి.

# 'ర్యాన్‌ఎయిర్' కొనుగోలుకు మస్క్ ఒపీనియన్ పోల్!




**వాషింగ్టన్, జనవరి 20:** టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తన సోషల్ మీడియా పోస్ట్‌తో సంచలనం సృష్టించారు. యూరప్‌కు చెందిన అతిపెద్ద బడ్జెట్ ఎయిర్‌లైన్ ర్యాన్‌ఎయిర్‌ను కొనుగోలు చేయవచ్చా అంటూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోల్ ప్రారంభించారు. ర్యాన్‌ఎయిర్ సిఇఒ మైఖేల్ ఒలియరీతో జరిగిన తీవ్ర వాగ్వాదం తర్వాత ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ర్యాన్‌ఎయిర్ విమానాల్లో స్టార్‌లింక్ సేవలను ఇన్‌ఫ్లైట్ వైఫైగా ఉపయోగించడంపై మొదలైన వ్యాపార విభేదం వ్యక్తిగత దూషణల వరకు వెళ్లింది. తమ వ్యాపారానికి స్టార్‌లింక్ ఖర్చులు సరిపడవని ర్యాన్‌ఎయిర్ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ర్యాన్‌ఎయిర్ సిఇఒ ఒలియరీ మస్క్‌ను “ఒక ఇడియట్” అని, అతడిని ఎవరూ పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. దీనిపై మస్క్ ఘాటుగా స్పందిస్తూ ఒలియరీ “అట్టర్ ఇడియట్” అని, “అతడిని ఉద్యోగంలో నుంచి తీసేయండి” అని పోస్ట్ చేశారు. ఈక్రమంలోనే ర్యాన్‌ఎయిర్‌ను కొనుగోలు చేయాలా వద్దా అని పోల్ నిర్వహించారు. కొద్ది గంటల్లోనే ఈ పోల్‌కు 7.50 లక్షలకు పైగా ఓట్లు రాగా, 76.8 శాతం మంది కొనుగోలుకు మద్దతు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.